www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
ఆదివారం 10 నవంబర్ 2024
సంపుటి :06 సంచిక : 161 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH
5 YEARS ANNIVERSARY CELEBRATION వెలుతురు తెలుగు దినపత్రిక 2019-2024

## రాష్ట్ర గవర్నర్ కుటుంబ వివరాలను నమోదు చేసిన అధికారులు

◆ వివరాల సేకరణలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 9:** సామాజిక సాధికారత కోసం ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా కుటుంబాల వివరాలను నమోదు చేసే ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగా శని వారం నాడు రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్? జిష్ణు దేవ్ వర్మ కుటుంబం వివరాల సేకరణతో అధికారులు ఇంటింటి సర్వేకు శ్రీకారం చుట్టారు. ఈ కార్య క్రమంలో ప్రణాళికా విభాగం ముఖ్య కార్యదర్శి సందీప్ ?కుమార్ సుల్తానియా,గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం గౌడ్,జిల్లా కలెక్టర్? అనుదీప్ లతో పాటు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్ని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కుటుంబం వివరాలను నమోదు చేశారు. మొదటగా రాష్ట్ర ప్రథమ పౌరుడు గవర్నర్ వివరాలను సేకరించిన అధికారులు అనంతరం రాష్ట్ర వ్యాప్త కుల గణన ఇంటింటి సర్వే ను ప్రారంభించారు.

## 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ

◆ దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్

◆ ఎటిఎంలుగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు

◆ మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

**ముంబై,నవంబర్9 వెలుతురు:** ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అనీ ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఎటిఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన

2 లో..



## ప్రధాని మోడీ అబద్దాల ప్రచారం ఆపాలి

ఆపే వరకు నిజాలు చెబుతూనే ఉంటాం

మహారాష్ట్ర ప్రచారంలో సిఎం రేవంత్



**ముంబై,నవంబర్9 వెలుతురు:** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఆయన అబద్దాలు మాననంత వరకు నిజాలు చెబుతూనే ఉంటామని అన్నారు. తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలు నేరవేరుస్తున్నా మని.. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోడీ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. విభజన రాజకీయాలతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు

2 లో..

## మైటా ఉత్సవాలల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ లు



**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 9:** మలేషియా లో జరుగుతున్న మలేషియా తెలంగాణ అసోసియేషన్ (MYTA) దశాబ్ది ఉత్సవాలలో (10వ వార్షికోత్సవం) లో పాల్గొనేందుకు మైటా అహ్వానం మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పిసిసి అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ లు తరలి వెళ్లారు. వీరికి మలేషియా ఎయిర్ పోర్ట్ లో మైటా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అలాగే ఎయిర్ పోర్ట్ కు భారీ సంఖ్యలో ప్రవాస భారతీయులు తరలివచ్చారు.

# మహారాష్ట్రలో రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే

◆ 6 గ్యారంటీల అమలుపై తెలంగాణలో పాదయాత్ర చేసే దమ్ముందా?

◆ నక్సలైట్ల భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పిస్తారా?

◆ కాంగ్రెసోళ్లను కూడా నక్సలైట్లు దారుణంగా చంపిన విషయం మర్చిపోయారా?

◆ సభ్యసమాజానికి ఏ సంకేతాలు పంపుతున్నట్లు?

◆ తక్షణమే విద్యా కమిషన్ ను రద్దు చేయాలి

◆ ప్రజాస్వామ్యవాదులారా. కమిషన్ రద్దు కోసం రోడ్డెక్కండి

◆ తెలంగాణ ప్రజలు కేసీఆర్ ను ఎప్పుడో మర్చిపోయారు?

◆ జనం కష్టాల్లో ఉన్నా ఫాంహౌజ్ కే పరిమితమైనోడిని లీడర్ గా గుర్తిస్తారా?

◆ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్

కరీంనగర్ లో కార్యకర్తలతో కలిసి 'జితేందర్ రెడ్డి' సినిమాను వీక్షించిన కేంద్ర మంత్రి

సినిమా యూనిట్ ను అభినందించిన బండి సంజయ్



**కరీంనగర్ వెలుతురు నవంబర్ 09 :** తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు పోయి పచ్చి అబద్దాలు వల్లిస్తున్నారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ప్రజలకిచ్చిన హామీల అమలు, రుణమాఫీ, 6 గ్యారంటీలపై తెలంగాణలో ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు. నక్సలైట్ల భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పించి సభ్య సమాజానికి ఏ సంకేతాలు పంపుతున్నారని నిలదీశారు. ఆనాడు నక్సలైట్లను కాంగ్రెస్ నాయకులను కూడా దారుణంగా చంపిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు.

శనివారం రోజున కరీంనగర్ లోని మమత థియేటర్ లో బీజేపీ కార్యకర్తలు, ఏబీవీపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ 'జితేందర్ రెడ్డి' సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా తనను కలిసిన సినిమా హీరో రాకేశ్ వర్రె, దర్శక, నిర్మాతలు, సినిమా యూనిట్ సభ్యులను అభినందించారు. అనంతరం వారితో కలిసి బండి సంజయ్

2 లో..

## సమగ్ర కుటుంబ సర్వేపై అధికారులతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్

**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 9:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శని వారం

2 లో..



## పాలన అంటే ఆషామాషీ కాదు

◆ వాన్ని లోపలేద్దాం.. వీన్ని లోపలేద్దాం అంటే కుదరదు

◆ మళ్లీ వందశాతం అధికారంలోకి రావడం ఖాయం

◆ 11 నెలల కాంగ్రెస్ పాలనతో ఏం కోల్పోయామో ప్రజలు గుర్తించారు

◆ పాలకుర్తి నియోజకవర్గ నేతలతో సిఎం కెసిఆర్ మాటామంతీ



**గజ్వేల్,నవంబర్9 వెలుతురు:** ఈ పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చిందని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని, రావాలని కూడా ప్రజలు చెబుతున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ భారాస నేతలతో కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారాస నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్ని నిలబెట్టి,

2 లో..

## నెహ్రూ జయంతి నుంచి సోనియా బర్త్‌డే వరకు

◆ ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణ

◆ భట్టి అధ్యక్షతన కమిటీ భేటీ

**హైదరాబాద్,నవంబర్9 వెలుతురు:** కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఏడాదిగా చేసిన పనులను ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. ప్రజా విజయోత్స వాలు ఏవిధంగా జరపాలి, ఏ అంశాలపై ప్రచారం

2 లో..

## నేడు పాలమూరులో సిఎం రేవంత్ పర్యటన

**హైదరాబాద్,నవంబర్9 వెలుతురు:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఉదయం మహబూబ్‌నగర్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి

2 లో..

## దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ పోరాటం ఆపను




◆ నన్ను చంపినా పర్వాలేదు కానీ దళిత బంధు విడుదల చేయండి

◆ అంబేద్కర్ విగ్రహం వద్ద కౌశిక్‌రెడ్డి నిరసన

◆ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 9 వెలుతురు:** నా చేయి విరగొట్టినా పర్వాలేదు.. నన్ను చంపినా హుజురాబాద్ నియోజకవర్గంలోని నా దళితబిడ్డలకు రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతూనే ఉంటాను అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు రెండో విడుత నిధుల కోసం దళిత సోదరులతో కలిసి పాడి కౌశిక్ రెడ్డి నిరసనకు దిగారు. శాంతియు తంగా నిరసన చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి దాడికి పాల్పడ్డారు. దీంతో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చేరిన కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ నా చేయి విరగ్గొట్టినా పర్వా లేదు.. నన్ను చంపినా పర్వాలేదు.. కానీ నా దళిత బిడ్డలకు మాత్రం దళితబంధు ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణలోని దళిత బిడ్డలకు కేసీఆర్ దళితబంధు ఇస్తే.. ఈ రేవంత్ రెడ్డి రూ. 12 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడు. నీవు ఇచ్చిన హామీని అమలు చేయమని

2 లో..



*దళితులకు దళితబంధు ఆర్థిక సాయం అడిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేస్తారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..? అని ప్రశ్నించారు.*



*హుజురాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సహాయం చెల్లించాలని కోరడమే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.*

## ఇక భవిష్యత్ అంతా పర్యాటకానిదే

◆ ప్రముఖ పాత్ర పోషించనున్న సీ ప్లేన్ పర్యాటకం

◆ విజయవాడలో సీప్లేన్ పర్యాటకం ప్రారంభం

◆ సీ ప్లేన్‌లో మంత్రులతో కలసి శ్రీశైలం చేరిక

◆ టిటిడి తరహాలో శ్రీశైలం అభివృద్ధికి ప్రకటన

◆ ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి






**విజయవాడ/ శ్రీశైలం, నవంబర్9 వెలుతురు:** భవిష్యత్ అంతా పర్యాటకానిదేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భవిష్యత్‌లో ఏ ఇజం ఉండదు.. టూరిజం ఒక్కటే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో తొలిసారి పర్యాటకంగా 'సీ ప్లేన్' వినియోగం ఏపీ నుంచి ఆరంభం కానుంది. సీప్లేన్ పర్యాటకాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. విజయవాడలోని పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం వరకు సీఎం చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు కేంద్ర,

2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## ప్రధాని మోడీ అబద్దాల ప్రచారం ఆపాలి

చేసిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల మీటింగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోడీ అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. రైతులపై ప్రధాని మోడీ వేసిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాక ఆయన పోస్ట్ డిలీట్ చేశారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.. సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. హామీల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయని మహాయతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అంటే శివాజీ మహారాజ్ గుర్తకు వస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమిని గెలిపించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్దాలు చెబుతున్నారు. ఆయన అబద్దాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడించాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేపై అధికారులతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్

నుండి ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు, ప్రజల సందేహాలను తక్షణమే పరిష్కరించేందుకు వీలుగా అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు, అలాగే తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న ఈ ప్రగతిశీల కార్యక్రమం దేశం మొత్తం ప్రేరణ పొందేందుకు వీలుగా ఈ కార్యక్రమం సాగుతుందన్నారు, ఈ సమావేశంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి మరియు ఇతర ముఖ్య ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నెహ్రూ జయంతి నుంచి సోనియా బర్త్‌డే వరకు

చేయాలనే దానిపై విధివిధానాలు రూపొందించేందుకు భట్టి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ సమావేశమైంది. ఈ మేరకు ఉత్సవాల నిర్వహణపై శనివారం జరిగిన సబ్‌కమిటీ భేటీలో పలు నిర్ణయాలు తీసుకోవడంతోపాటు రోడ్‌మ్యాప్ సిద్ధం చేశారు. దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రజా విజయోత్సవాలు ప్రారంభించి.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు వరకు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించింది. విజయోత్సవాల్లో భాగంగా భారీగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ 25 రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపైనా ప్రజలకు ఈ కార్యక్రమాల ద్వారా వివరించనున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మొదలుపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు ఈ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భేటీ అనంతరం భట్టి మాట్లాడుతూ.. 'ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఉస్మానియా ఆస్పత్రి, స్పోర్ట్స్ వర్సిటీకి శంకుస్థాపన చేస్తాం. 28న పారామెడికల్, 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభిస్తాం. ఉత్సవాల్లో భాగంగా పలు కంపెనీలో ఒప్పందాలు చేసుకుంటాం. గ్రూప్-4కు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తాం. డిసెంబర్ 9న హైదరాబాద్‌లో భారీగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తాం' అని తెలిపారు.

## నేడు పాలమూరులో సిఎం రేవంత్ పర్యటన

పనులకు శంకుస్థాపన ఆయన చేయనున్నారు. అమ్మాపురం కురుమూర్తి స్వామి ఆలయంలో సిఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేయనున్నారు. రూ.110 కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ప్రస్తుతం సిఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో ఉండగా శనివారం రాత్రి హైదరాబాద్‌కు సిఎం తిరిగివచ్చారు.

## వైద్యవృత్తిని చాలెంజ్‌గా తీసుకోవాలి : కేంద్రమంత్రి పెమ్మసాని

**మంగళగిరి,నవంబర్9( వెలుతురు):**
అత్యున్నత స్థాయికి చేరిన వారిలో ఎక్కువ మంది డాక్టర్లుగా కెరియర్ ప్రారంభించిన వారున్నారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మంగళగిరి ఎన్నారై మెడికల్ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని శనివారం పాల్గొని మాట్లాడారు. నేడు ఎన్నో ప్రమాదకర రోగాలు ప్రజలను పీడిస్తున్నాయని, వాటిని అధిగమించడాన్ని ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని సూచించారు. జీవితంలో ఫెయిల్యూర్ అనేది మనల్ని బలోపేతం చేసేలా ఉండాలని, దాన్ని పాజిటివ్ గా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు టైమ్ మేనేజ్మెంట్ చాలా ముఖ్యమని, టైమ్ ని మనం మేనేజ్ చేయగలిగితే విజయం వరిస్తుందని, లేదంటే టైమే మనల్ని మేనేజ్ చేస్తుందని పేర్కొన్నారు. తాను తొలిసారి మెడికల్ కాలేజీలో అడుగుపెట్టినప్పుడు అది ఒక ఛాలెంజ్ గా భావించానని పెమ్మసాని గుర్తు చేసుకున్నారు. న్యూ బేసిక్ ఆఫ్ స్టడిబుల్ అవసరమని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ అధికారులతో పాటు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే

(మొదటి పేజీ తరువాయి..)
మీడియాతో మాట్లాడారు. ఎవరేమన్నారంటే..
టైగర్ జితేందర్ రెడ్డి మూవీని చూసే అవకాశం కలిగింది. నేను చిన్నప్పుడు చదువుకునే సమయంలో దేశం కోసం బలిదానాలు చేసిన ఏబీవీపీ విద్యార్థుల చరిత్రను తెలుసుకున్న. వాళ్ల త్యాగాలు వృధా కాకుండా దేశం కోసం పనిచేయాలని నేను కూడా ఏబీవీపీలో పనిచేసి రాజకీయాల్లోకి వచ్చిన. ఆనాడు ఒక్క కార్యకర్త బలిదానమైతే. వందల మంది కార్యకర్తలు పుట్టుకొచ్చారు. జితేందర్ రెడ్డి బలిదానంతో వేలాది మంది పుట్టుకొచ్చారు. నక్సలైట్లు చంపుతారని తెలిసినా ఏనాడూ ఏ కార్యకర్త భయపడలేదు. నమ్మిన సిద్ధాంతం, ధర్మం కోసం పోరాడిన చరిత్ర ఏబీవీపీదే.
దేశంలో ఏ నాయకులు జాతీయ జెండా కోసం బలిదానం కాలేదు. జాతీయ జెండా కోసం బలిదానమైన వ్యక్తులు మిలటరీ సైనికులు. ఏబీవీపీ కార్యకర్తలు మాత్రమే. జితేందర్ రెడ్డి బాడీలో బుల్లెట్లు దిగిన తరువాత 'భారత్ మాతాకీ జై' నినాదం. అంత గొప్ప వ్యక్తి చరిత్రను సినిమాగా నిర్మించడం గొప్ప విషయం. జితేందర్ రెడ్డి డెడ్ బాడీని పోస్ట్ మార్టం చేస్తే రక్తం కంటే బుల్లెట్లే ఎక్కువ బయటపడ్డాయని ఆనాడు డాక్టర్లు చెప్పారంటే అర్థం చేసుకోండి. ఆనాడు జితేందర్ రెడ్డి, సామ జగన్ మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, జయానంద్ మాదిరిగా వేలాది మంది కార్యకర్తలు ప్రాణత్యాగం చేశారు. రవీందర్ రెడ్డి చొరవ, మంచి ఆలోచనవల్ల ఇయాళ జితేందర్ రెడ్డి చరిత్రను కళ్లకు కట్టినట్లు చూపడం అదృష్టంగా భావిస్తున్నాం. అనేక కార్యకర్తలకు, ప్రజలకు స్పూర్తినిచ్చే సినిమా. ప్రతి ఒక్కరూ జితేందర్ రెడ్డి మాదిరిగా దేశం కోసం, ధర్మం కోసం పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారు. జితేందర్ రెడ్డి స్పూర్తితోనే మాలాంటి ఎందరో కార్యకర్తలుగా మారి పోరాటాలు చేస్తున్నారు.
మంచి ఆలోచనలున్న ప్రతి ఒక్కరూ, దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న వాళ్లంతా జితేందర్ రెడ్డి సినిమాను చూడాలని కోరుతున్నా. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరికీ, టెక్నీషియన్లకు జాతీయ వాదులందరి తరపున క్రుతజతలు తెలియజేస్తున్నా.
దురదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం ఇయాళ మావోయిస్టు భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పించడం సిగ్గు చేటు. నక్సలైట్ భావజాలమున్న వారివల్లే ఎంతో మంది జితేందర్ రెడ్డి లాంటోళ్లు చనిపోయారు. మరి రేవంత్ రెడ్డి సర్కార్ ఏ సంకేతాలు పంపుతోంది? నక్సలైట్ల చేతిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా బలైపోయారు. విద్యా కమిషన్ లో నక్సలైట్ భావజాలమున్న వాళ్లను విద్యా కమిషన్ లో చోటు కల్పించడం ద్వారా వారి త్యాగాలను కూడా వృధా చేశారు. ఇది ఏ మాత్రం మంచి పద్దతి కాదు...
జాతీయ వాదులు, ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వాళ్లంతా నూతన విద్యా కమిషన్ ను రద్దు చేయాలని కోరుతున్నా. రేవంత్ సర్కార్ కూడా తక్షణమే కమిషన్ ను రద్దు చేసి కొత్త వారికి ఛైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరుతున్నా.
అబద్దాలంటేనే కాంగ్రెస్ పార్టీ. మోసాలు, అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి. మహారాష్ట్రకు పోయి అబద్దాలు చెప్పడం కాదా? తెలంగాణలో తిరిగి ఆ విషయాలు చెప్పే దమ్ముందా? కాంగ్రెస్ పార్టీ నిజంగా 6 గ్యారంటీలను అమలు చేసి ఉంటే.. కోట్లు ఖర్చు పెట్టి మహారాష్ట్రలో ఇచ్చిన యాడ్స్ లో ఆ విషయం ఎందుకు ప్రస్తావించలేదు? ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అమలు చేశామని చెప్పిన రేవంత్ రెడ్డి... ఇంకా 20 లక్షల మంది రైతులకు నయాపైసా రుణమాఫీ కాలేదని చెప్పే దమ్ముందా? మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500లు, నిరుద్యోగులకు రూ.2 లక్షల మాఫీ, విద్యార్థులకు రూ5 లక్షల భరోసా కార్డు, వృద్ధులకు నెలనెలా రూ.4 వేల ఫించన్, పేదలందరికీ ఇండ్లు ఇచ్చారా? ఇవేమీ అమలు చేయకుండా మహారాష్ట్రకు పోయి పచ్చి అబద్దాలు చెప్పడం సిగ్గు చేటు మేం కూడా మహారాష్ట్రలో తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ బండారాన్ని బయటపెడతాం.
6 గ్యారంటీలు, రుణమాఫీపై నిర్వహించిన సర్వేలో కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల విపరీతమైన వ్యతిరేకత వచ్చింది. అందుకే నివేదికను బయటపెట్టేందుకు కూడా రేవంత్ సర్కార్ వెనుకాడుతోంది. ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, తెలంగాణలో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీకి హర్యానాలో కర్రు కాల్చి వాతపెట్టారు. ఈసారి మహారాష్ట్రలో కూడా అదే జరగబోతోంది.
బీజేపీపై యుద్ధం చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటు దేనికోసం యుద్ధం చేస్తారు? ఈ దేశంలో 80 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నందుకా? 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చినందుకా? ట్రైబల్ వర్సిటీ ఇచ్చినందుకా? ట్రిబుల్ ఆర్ రోడ్డుకు నిధులు ఇస్తున్నందుకా? స్మార్ట్ సిటీ నిధులు ఇస్తున్నందుకా? గ్రామాలకు నిధులు ఇస్తున్నందుకా? జాతీయ రహదారుల కోసం రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నందుకా?
కేసీఆర్ సర్కార్ తెలంగాణలోని ఒక్కో కుటుంబంపై లక్ష రూపాయలకు పైగా అప్పు చేసి దోచుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అంతకు మించి అప్పులు చేస్తూ ప్రజలను బిచ్చగాళ్లను చేస్తోంది. తెలంగాణలో ప్రజలు కేసీఆర్ ను ప్రజలెప్పుడో మర్చిపోయారు. అందుకే ఫాంహౌజ్ కే పరిమితమైండు. ఎన్నికలప్పుడే బయటకొచ్చే కేసీఆర్ లాంటి నాయకుడిని తెలంగాణ సమాజం లీడర్ గా భావించదు. వరదలొస్తే బయటకు రాలే. రైతులు అరిగోస పడుతుంటే రాలే. నిరుద్యోగులు రోడ్డున పడితే రాలే.. 6 గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేస్తే రాలే.. కానీ కేటీఆర్ బామ్మర్ధి రేవ్ పార్టీలో దొరికితే మాత్రం డీజీపీకి ఫోన్ చేస్తడు... తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని ఇక ఎన్నడూ నమ్మరు. కేసీఆర్ పాలనను తలుచుకుంటేనే ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నయ్. కాంగ్రెస్ కూడా అంతకుమించి దారుణమైన పాలన చేస్తోంది. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యి మీద పడ్డట్లయింది. ఈసారి అందుకే రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా బీజేపీకి ఓటేసి గెలిపించేందుకు సిద్ధమయ్యారు. రాష్ట్రంలో ఉన్న మాజీ సర్పంచులను, ఆటో డ్రైవర్లను, రైతుల వద్దకు వెళ్లి కాంగ్రెస్ గురించి అడిగితే ఆ పార్టీ చేసిన మోసాలను చెబుతారు. ముఖ్యంగా మాజీ సర్పంచులారా... మీ గుండెపై చేయి వేసుకుని ఆలోచించండి. ఏ పార్టీకి ఓట్లేస్తే గ్రామాలకు నిధులొస్తాయి? ఏ పార్టీకి ఓట్లేస్తే మీకు న్యాయం జరుగుతుందో ఆలోచించండి. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరుతున్నా...

## పాలన అంటే ఆషామాషీ కాదు

(మొదటి పేజీ తరువాయి..)
నిర్మాణం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. కూలగొడతామని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోందని మండిపడ్డారు. ప్రజలు బాధ్యత ఇస్తే.. అంతే బరువుతో సేవ చేయాలన్నారు. గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకంటే 90 శాతం ఎక్కువే చేశామని కేసీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే అని తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు వెంట పలువురు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు. చాలా గ్యాప్ తరువాత పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన గులాబీ దళపతి కేసీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తనదైన శైలిలో కామెంట్స్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు పూర్తయ్యిందని.. ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని గులాబీ బాస్ కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు హైరానా కావాల్సిన అవసరం లేదన్నారు. పార్టీపై ప్రజలు చాలా విశ్వాసంతో ఉన్నారన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. పాలన అంటే ఒట్టి మాటలతో నడిచేది కాదన్నారు. అధికారంలోకి రాగానే వాణ్ణి లోపల వేయాలి.. వీన్ని లోపల వేయాలని బీఆర్ఎస్ చూడదన్నారు. 'ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి. సమసమాజ నిర్మాణం చేయాలి. పది మందికి లాభం చేయాలి. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో.. ఏం చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. అది చేస్తాం.. ఇది చేస్తామని పిచ్చి మాటలు తమకు రావా? అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికా? లేక మాటలతో కాలయాపన చేయడానికా? అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తూర్పార బట్టారు. తాము తమ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువే అమలు చేశామని కేసీఆర్ గుర్తు చేశారు. అడగడని పథకాలు కూడా అమలు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వందశాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన భయపడాల్సిన పని లేదని పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. అరెస్టులకు, కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. లీగల్‌గా పోరాడుదామని పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అందరూ కష్టపడి పని చేయాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. నిజానికి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత కేసీఆర్ పూర్తిగా సైలెంట్ అయిపోయారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు పరిమితం అయ్యారు. ఆస్పత్రిలో ఆపరేషన్, విశ్రాంతి కారణంగా కొన్ని నెలలు ఆయన ప్రజలకు దూరంగా ఉన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ తరఫున ప్రచారం నిర్వహించారు. ఆ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాకపోవడంతో తీవ్ర నైరాశ్యానికి గురయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒక రోజు సమావేశానికి హాజరైన కేసీఆర్.. ఆ తరువాత మళ్లీ జాడ లేకుండా పోయారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ప్రజా క్షేత్రంలోకి వచ్చింది లేదు. వచ్చి మాట్లాడింది లేదు. కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్రంలోనే ఉంటూ.. పార్టీ ముఖ్యనేతలు వచ్చినప్పుడు కలుస్తూ.. వారికి కీలక సూచనలు చేస్తున్నారు. దాదాపు 5 నెలల తరువాత కేసీఆర్ మళ్లీ తన నోరు విప్పి.. పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ విధానాలను తప్పుపడుతూ.. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనంటూ తన పార్టీ క్యాడర్‌లో జోష్ నింపే ప్రయత్నం చేశారు.

## 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ

(మొదటి పేజీ తరువాయి..)
ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుం దన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ(ఓ÷ఎం) అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యాంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారం లోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఏటీఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఏటీఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహి పరివార్‌కు ఏటీఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఏటీఎంలుగా మారాయని మోదీ ఆరోపించారు. మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు. మధ్య ప్రదేశ్‌లోని మ్హౌలోని అంబేద్కర్ జన్మస్థలం, యుకెలో ఆయన చదువుకున్నప్పుడు లండన్‌లో ఆయన బస చేసిన ప్రదేశం, నాగ్‌పూర్‌లో ఆయన బౌద్ధమతం స్వీకరించిన దీక్ష భూమి, ఢిల్లీలోని ఆయన 'మహాపరినిర్వాణ్ స్థల్', ముంబయిలోని 'చైత్య భూమి'ని ఉద్దేశించి మోడీ 'పంచ్‌తీర్థ్' పదం ప్రస్తావించారు. 'బాబాసాహెబ్ దళితుడు కనుక, రాజ్యాంగం రూపకల్పన ఘనత ఆయనకు దక్కినందున ఆయనను వారు ద్వేషిస్తారు. బాబాసాహెబ్ నాకు, బిజెపి, నా ప్రభుత్వానికి ఒక స్ఫూర్తిదాత. ఆయన వారసత్వ సంపదకు సంబంధించిన ప్రదేశాలను మా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మా యుపిఐకి భీమ్ యుపిఐ అని నామకరణం చేశాను' అని మోడీ తెలియజేశారు. కులాలు, మతాలను పరస్పరం వైరి వర్గాలుగా మార్చడం, దళితులు, వెనుకబడిన వర్గాలు సమైక్యం కాకుండా నిరోధించడం కాంగ్రెస్ గేమ్ ఎ÷-లాన్ అని, అయితే, 'ఏక్ హై తో సేఫ్ హై' అనే మంత్రాన్ని అనుసరించి హర్యానా ప్రజలు ఆ కుట్రను భగ్నం చేశారని మోడీ అన్నారు. దేశం దుర్బలంగా ఉంటేనే తాను పటిష్ఠం కాగలనని కాంగ్రెస్‌కు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. గడచిన రెండు విడతలలో తన ప్రభుత్వం నాలుగు కోట్ల మందిపేద ప్రజలకు ఇళ్లు సమకూర్చగలిగిందని, మరి మూడు కోట్ల ఇళ్లు నిర్మించనున్నదని మోడీ తెలిపారు, తన మూడవ విడతలో మహారాష్ట్రలోని వాధవాన్ రేవుతో సహా అనేక లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని, అది పూర్తి అయితే దేశంలోనే అతి పెద్దది అవుతుందని ప్రధాని మోడీ చెప్పారు.

## దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ పోరాటం ఆపను

(మొదటి పేజీ తరువాయి..)
అడిగితే ఈ విధంగా దాడులు చేయిస్తావా..? లాఠీఛార్జ్ చేయిస్తావా..? అని రేవంత్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. నన్ను హత్య చేసేందుకు కుట్ర చేశారు. పోలీసుల కుట్రలను నా దళిత సోదరులు అడ్డుకున్నారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాత నన్ను హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దళిత సోదరులే ఇవాళ నా ప్రాణాలను కాపాడారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

### ఆర్థిక సాయం అడిగితే దాడి చేస్తారా? : కేటీఆర్

దళితులకు దళితబంధు ఆర్థిక సాయం అడిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేస్తారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు పని చేస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పకుండా పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నారు. అరికెపూడి గాంధీతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ప్రజల కోసం పోరాడుతున్న కౌశిక్ రెడ్డిపై సీఎం దాడి చేయించారు. దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ సైనికులు ఎవరూ భయపడరు. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### కౌశిక్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం : హరీశ్‌రావు

హుజురాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సహాయం చెల్లించాలని కోరడమే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? ఇది ప్రజా పాలన కాదు.. రేవంత్ మార్కు రాక్షస పాలన.. కాంగ్రెస్ మార్కు నిరంకుశ పాలన.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ నాటి నిర్బంధ పాలన అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా ఎమ్మెల్యే ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఇక భవిష్యత్ అంతా పర్యాటకానిదే

(మొదటి పేజీ తరువాయి..)
రాష్ట్రప్రభుత్వ అధికారులు ఇందులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. సాంకేతికత చాలా వేగంగా పెరుగుతోందని. దానిని పూర్తిగా వినియోగించుకోవాలి. ఐటీ అంటే ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ చూసినా మనవాళ్లే ఉన్నారు. అనునిత్యం కొత్త ఆలోచనలు చేయాలి. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీప్లేన్ ద్వారా రవాణా సౌకర్యం లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసమైన వ్యవస్థను బాగుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. ఎంత త్వరగా అనుకున్న ప్రగతిని సాధించాలనేదే ఆలోచిస్తున్నాం. గాడితప్పిన పరిపాలనను సరిచేయడమే నా లక్ష్యం. సీప్లేన్ ప్రయాణం.. వినూత్న అవకాశమిది. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలి. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని గుర్తు చేశారు. ఏపీలోని రోడ్లను చూసి అవహేళన చేశారు. పోగొట్టిన బ్రాండ్‌ను తిరిగి తీసుకొచ్చే బాధ్యత తీసుకున్నాం. ప్రజలు గెలవాలి.. ఎన్డీయేకు ఓటేయాలని నేను, పవన్, నరేంద్ర మోదీ కోరాం. ఏపీ ప్రజలు గెలిచారు.. మన రాష్ట్రాన్ని నిలబెట్టారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రజలు ఆక్సిజన్ ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు.తక్కువ సమయంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి రామ్మోహన్ నాయుడు అని కేంద్ర మంత్రివర్గంలో అత్యంత యువకుడాయన అని కొనియాడారు. తరవాతముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం చేరుకున్నారు. సీ ప్లెయిన్‌లో విజయవాడ నుంచి బయలు దేరిన ఆయన 45 నిమిషాల్లో శ్రీశైలం చేరుకున్నారు. పాతాళగంగ నుంచి రోప్‌వే ద్వారా ముఖ్యమంత్రి కొండపైకి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎంకు అధికారులు, నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం చేరుకున్న సీఎంకు అర్చకులు, దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకున్నారు. సీఎం వెంట కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి ఉన్నారు. ఉదయం విజయవాడలో సీ ప్లెయిన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. డెమో ప్రారంభం అనంతరం చంద్రబాబు, రామ్మోహన్ నాయుడు, కందుల దుర్గేష్, బీసీ జనార్దన్ రెడ్డి విజయవాడ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. సీ ప్లెయిన్ ప్రారంభోత్సవ సందర్భంగా వివిధ రంగులతో బాణాసంచా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. శ్రీశైల ఆలయం, ఆలయ పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నల్లమల అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మంత్రులు ఆనం రామనారాయణ, కందుల దుర్గేష్, జనార్దన్‌లతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చెప్పారు. ఎంపీలు, ఎమ్మెల్యేల సలహాలు, సూచనలు తీసుకొని ఒక నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అటవీ, దేవాదాయ శాఖ, జిల్లా కలెక్టర్లు చర్చించి ఒక మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తారని చెప్పారు. నివేదిక ప్రకారం తిరుమల తరహాలో శ్రీశైలం అలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. సున్నిపెంట ప్రాంతాన్ని కూడా నివాస యోగ్యంగా ఉండేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ‘ అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీకి రెండు కళ్లు. అభివృద్ధి చేస్తే సంపద పెరుగుతుంది. అలా చేస్తే ఆదాయం పెరుగుతుంది. తద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వ విధనాల కారణంగా రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. రాష్ట్ర ప్రజలు ఇచ్చిన భరోసా, మాపై పెట్టకున్న నమ్మకంతో ఇప్పుడిప్పుడే వెంటిలేటర్ పైనుంచి బయపడ్డాం. ఈ రోజు కేంద్రంలో మనం అధికారంలో లేకపోయిఉంటే.. పరిస్థితి దారుణంగా ఉండేదన్నారు.

## చిత్ర పరిశ్రమలోని యువ ప్రతిభవంతులతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 9:**
హైదరాబాద్ చిత్ర పరిశ్రమలోని యువ ప్రతిభావంతులతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శని వారం కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా యువత లోని ప్రతిభను గుర్తించిన ఆయన సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులను సైతం మార్పించే విధంగా అద్భుతంగా సంభాషించారన్నారు. అలాగే వారి దార్శనికత, తాజా ఆలోచనలు మరియు వినూత్న విధానం ప్రకాశవంతమైన రేపటి కోసం పరిశ్రమకు అవసరమైతాపాన్ని కిషన్ రెడ్డి పేర్కొంటూ వారి అభిరుచితో తెలుగు చిత్ర పరిశ్రమ భారతీయ చలనచిత్ర రంగంలోనే కాకుండా ప్రపంచ చలనచిత్ర రంగంలో కూడా కొత్త శిఖరాలను చేరుకుంటుందని భావిస్తున్నాననీ కిషన్ రెడ్డి తెలిపారు,

## నైరుతి బంగాళాఖాతంలో ఆవర్తనం

**అమరావతి,నవంబర్9( వెలుతురు):**
నైరుతి బంగాళాఖాతంలో ఆవర్తనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో రానున్న 36 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 2 రోజుల్లో పశ్చిమ దిశగా తమిళనాడు, శ్రీలంక తీరాల మీదుగా ఈ ఆవర్తనం కొనసాతుందని పేర్కొంది. ఈ ప్రభావంతో ఈ నెల 12, 13, 14 తేదీల్లో ఏపీలోని రాయలసీమ, దక్షిణకోస్తా జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు వర్షాలు, మిగతా ప్రాంతాల్లో తేలిక పాటి జల్లులు కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

## కుల జన గణన కార్యక్రమానికి వస్తున్న ఎన్యుమరేటర్లకు సమాచారం, వివరాలు ఇచ్చి సహకరించండి

ప్రజలకున్న అనుమానాలను, అపోహాలను ఎన్యుమ రేటర్లు నివృత్తి చేయాలి.

కుల జన గణన జరుగుతున్నప్పుడు బీహార్ రాష్ట్రం మాదిరిగా ప్రభుత్వం రివ్యూ మీటింగ్ లు పెట్టాలి

ఓబీసీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్.



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:**
తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి 17 లక్షల 44 వేల ఇండ్లు సర్వే చేయడానికి వస్తున్న 88వేల ఎన్యుమరేటర్లను నియమించడం జరిగిందని, సమగ్ర కుల జన గణనకు వస్తున్న ఎన్యుమరేటర్లకు సమాచారం ఇచ్చి సహకరించాలని ఓబీసీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్ అన్నారు. ఎన్యుమరేటర్లు కూడా ప్రజలకున్న అనుమానాలను, అపోహాలను నివృత్తి చేసి, ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర కుల జన గణన విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ప్రభుత్వం కూడా బీహార్ రాష్ట్రం మాదిరిగా కుల జన గణన జరుగుతున్నప్పుడు రివ్యూ మీటింగ్ లు పెట్టాలి,ఈ సర్వే ప్రజల సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య ఉద్యోగ,కులాల సర్వే, ప్రజల స్థితిగతులను ఆధారం చేసుకుని 175 ముఖ్యమైన విషయాలతో కూడిన సర్వే చేస్తున్నారని , ఒక్కో ఎన్యుమరేటర్ 150 ఇండ్ల వరకు సర్వే చేయవలసి ఉంటుందని, ఈసర్వే భవిష్యత్తులో ప్రభుత్వాల సంక్షేమ పథకాల రూపకల్పనకు, కులాల జనాభా దామాషా నిష్పత్తికి, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ప్రభుత్వ దగ్గర శాస్త్రీయమైన డాటా ఉంటుందన్నారు. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ లోని 29,58,277 ఇండ్ల సర్వేకు 20,920 మంది ఎన్యుమరేటర్లను,1728 మంది సూపర్వైజర్ లను నియమించారని, రాష్ట్ర ప్రజలందరూ వివరాలు కుల జనగణన చేస్తున్న ఎన్యుమరేటర్లకు వివరాలు ఇచ్చి సహకరించాలని కోరారు. కుల జన గణన సమాచారం వల్ల భవిష్యత్తు భారతదేశ రాజకీయ ముఖచిత్రం మారుతుందని అన్నారు. ఇప్పుడు నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరం అన్ని రకాలుగా నష్టపోతారన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష నేతలు, కాబోయే ప్రజాప్రతినిధులు వివిధ అపార్ట్మెంట్ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు,స్వచ్ఛంద సంస్థలు, ప్రజాసంఘాల నాయకులు,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఉద్యమకారులు, మేధావులు, ఇండ్ల పక్కన వాళ్లు ఎన్యుమరేటర్లకు సరియైన కులాల పేర్లు చెప్పి పూర్తి వివరాలు ఇవ్వాల్సిన సామాజిక గురుతర బాధ్యత అందరిపై ఉన్నదని గుర్తు చేశారు.ఈ సర్వే ప్రజల స్థితిగతులను, ఉన్నత స్థాయికి తీసుక పోవడానికి దోహదపడుతుందని డాక్టర్ వేణు కుమార్ అన్నారు.



## యు -14 టోర్నమెంట్ విజేతగా మీర్ అలీ క్రికెట్ అకాడమీ

**హైదరాబాద్ వెలుతురు 09 నవంబర్ , 2024:**
హైదరాబాద్ లో నిర్వహించిన యు -14 ఫైనల్ మ్యాచ్‌లో వి. జే క్రికెట్ అకాడమీని ఓడించి టోర్నమెంట్ విజేత గా మీర్ అలీ క్రికెట్ అకాడమీ నిలిచింది. మీర్ అలీ క్రికెట్ అకాడమీ జట్టు కు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు లభించింది. బెస్ట్ బ్యాట్స్‌మెన్ అవార్డు - రుహాన్ అలీ.బెస్ట్ ఆల్ రౌండర్ అవార్డు -రోషన్.ఉత్తమ బౌలర్ అవార్డు - నవతేజ్. ఉత్తమ వికెట్ కీపర్ అవార్డు -ర్యాన్ అయాన్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు - ఎండీ ర్యాన్. మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ అవార్డు - అక్షత్ లాల్ కు లభించింది. అకాడమీ డైరెక్టర్ -మీర్ ముస్తఫా అలీ ప్రధాన కోచ్ -మీర్ వాసిమ్ అలీ అసిస్టెంట్ కోచ్ -మీర్ హైదర్ అలీ,మీర్ జబ్బర్ అలీ,మీర్ హైదర్ అలీ,మీర్ సయ్యద్ అలీ ఈ కార్యక్రమం లో పాల్గొని జట్టు సభ్యులను అభినందించారు.

## సచివాలయం లో ధరణి సమస్యలు- కొత్త రెవెన్యూ చట్టంపై సమావేశం నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

పాల్గొన్న రైతు కమీషన్ చైర్మన్ కోదండ రెడ్డి. భూమి సునీల్ మరియు ఏమ్మెల్యే ఠాగూర్

( రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 9:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శని వారం నాడు ధరణి సమస్యలు, కొత్త రెవెన్యూ రికవరీ చట్టం, భూసంస్కరణ చట్టం, అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టం, ధరణిలోని పార్ట్-ఏ,పార్ట్-బి లాంటి పలు అంశాల పైన ముఖ్య సమావేశం ను నిర్వహించారు,ఈ సమావేశంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ,భూమి సునీల్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ సింగ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు. కాగా త్వరితగతిన ధరణి సమస్యలు. కొత్త రెవెన్యూ చట్టం తదితర ముఖ్య అంశాలను పరిశీలించి రెవెన్యూ శాఖలో మార్పులు చేర్పులు చేస్తూ ప్రభుత్వం అన్ని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కసరత్తు చేస్తున్నదనీ భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ శాఖలో అవినీతి లేకుండా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి విక్రమార్క తెలిపారు.

## జోగులాంబ గద్వాల్ జిల్లా బిజెపి సంస్థాగత ఎన్నికల వర్క్‌షాప్

సభ్యత్వ కార్యశాల వర్క్ షాప్

సభ్యత్వ నమోదు లో గద్వాల్ అగ్రస్థానంలో నిలవాలి.

గద్వాల్ బీజేపీ ఎన్నికల సంస్థాగత వర్క్ షాప్ లో బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి పిలుపు.



**గద్వాల్ వెలుతురు నవంబర్ 09:**
భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు లో గద్వాల్ జిల్లా అగ్రస్థానం లో నిలబెట్టేలా కార్యకర్తలు కృషి చేయాలి అని,బీజేపీ నాయకుడు, జోగులాంబ గద్వాల్ బీజేపీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ బొక్క బాల్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ ప్రోత్సా హం, జోగులాంబ గద్వాల్ జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ డీకే స్నిగ్ధ గారి కృషి ఫలితంగా జిల్లా లో బీజేపీ సభ్యత్వ నమోదు జోరుగా జరగడం చాలా సంతోషం అని అన్నారు. 200 మంది సభ్యులని క్రియాశీలంగా బిజెపి లో నమోదు చేయిస్తే, మండల, జిల్లా స్థాయి లో నాయకులుగా తయారు అయ్యే అవకాశం ఉంటుంది అని అన్నారు. త్వరలో బీజేపీ సంస్థాగత ఎన్నికలు వస్తు న్న తరుణంలో జిల్లా కార్యకర్తలు, నాయకులు, మరింత ఉత్సాహంతో పని చేసి, ఎక్కువ మంది ప్రజలకి బీజేపీ పథకాలని,మోడీ గారి నాయకత్వాన్ని చేరువ చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్ర రెడ్డి,జిల్లా మోర్చా అధ్యక్షులు, సోషల్ మీడియా అధ్యక్షులు, విద్యాసాగర్ రెడ్డి బిజెపి ఎలక్షన్ ఇంచార్జ్ రామాంజనేయులు శివారెడ్డి రామచందర్ రెడ్డి దేవదాస్ కేకే రెడ్డి రాజశేఖర్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన బీసీ కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు



**హైదరాబాద్ న్యూస్ వెలుతురు నవంబర్ 09:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బీసీ జనగణన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారిని కలిసి ఘనంగా సన్మానించిన బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కాటం నరసింహ యాదవ్ ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ బీసీ కుల సంఘాల ఐక్యవేదిక పోరాట ఫలితము,గౌరవ ముఖ్యమంత్రి గారి ఎన్నికల హామీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జనగణన చేపట్టిందని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమానికి ప్రతి బీసీ సోదరులు సహకరించాలని బీసీల న్యాయమైన సమస్యలు గుర్తించుటకు సమయం ఆసన్నమైందని అందుకు బీసీ సంఘాలు తమ వంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలని ప్రభుత్వం తరఫున ఏమైనా లోపాలు ఉంటే వాటిని గుర్తించి బీసీ సంక్షేమ శాఖ లేక బీసీ కమిషన్ దృష్టికి తేవాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కాటం నరసింహ యాదవ్ మాట్లాడుతూ బీసీ సంఘాల పోరాటం వలన ప్రధానమైన బీసీల సమస్య బీసీ కుల గణన కార్యక్రమాన్ని చేపడుతున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి,బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులకు కృతజ్ఞతలు, బీసీల ఆరాధ్య దైవము మహాత్మ జ్యోతిరావు పూలే, సరస్వతీ బాయ్ పూలే విగ్రహాలను సెక్రటేరియట్ మరియు ప్రతి జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేయాలని గౌరవ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులను కోరడం జరిగిందని అందుకు వారు రాష్ట్ర ప్రభుత్వానికి విషయాన్ని తెలియజేసి జ్యోతిరావు పూలే విగ్రహాల ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీ ఎన్ చారి,బాల ప్రకాష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దావ శ్రీనివాసులు,వేణుమాధవ్,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, రాష్ట్ర కమిటీ నాయకులు టి. శ్రీరాములు, సుమన్ పోసాలా, బలిజ రమేష్, రేణుక, యమున, సువర్ణ, శ్రీనివాస్ చారి, కుబేరుడు మరియు రాష్ట్ర, సిటీ వివిధ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది




## సంపాదకీయం..

# గత్తర రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్, వైకాపా!

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు పార్లమెంట్‌లోనూ ప్రాతినిధ్యం లేదు. అలాగే అసెంబ్లీలో విపక్షంగా తగినంత బలంగా ఉన్నా..నిమర్శనాత్మక వైఖరి మాత్రం అవలంబించడం లేదు. ఎపిలో అసెంబ్లీకి ఎన్నికైన వైకాపా నేతలు జగన్ సహా, ఆయన ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు రాబోమని భీష్మించారు. ఎపిలో 11నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగనుండగా, విపక్ష హోదా లేదు కనుక అసెంబ్లీకి రానని జగన్ ప్రకటించారు. ఇంతకన్న దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఆయనది వితండవాదం తప్ప మరోటి కాదు. అధికారం లేకపోతే ప్రజాసమస్యలపై పోరాటం చేయలేమని వారు చెప్పకనే చెప్పారు. తెలంగాణలో కూడా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. వీరికి అధికారం, అక్రమ సంపాదనలే ముఖ్యమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇకపోతే విపక్షమంటే అధికార పక్షాన్ని విమర్శించడం మాత్రమే అన్న సూత్రం మీద ఎపిలో వైకాపా, తెలంగాణలో బిఆర్ఎస్ నడుచుకుంటున్నాయి. ఏ పనైనా చేయని ..అందులో విమర్శలు చేయడం, గుడ్డుమీద వెంట్రుకలు ఏరడం నేర్చుకున్నాయి. ఇంతటి బాధ్యతా రాహిత్య విపక్షాలను చూసివుండం. అధికారంలో ఉంటే ప్రజలతో సంబంధం లేకుడా ఈ రెండు పార్టీలు పాలన చేశాయి. ప్రజలను దగ్గరకు రాకుండా కంచెలు వేసుకున్నాయి. ఇనుప గడీలను కట్టుకున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అందినకాడికి దోచుకున్నాయి. రాష్ట్రలను అప్పుల కుప్పగా చేశాయి. ఇప్పుడు అధికారం పోవడంతో ఈ రెండు పార్టీల నేతలు గగ్గోలు పెడుతున్నాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే తమదే అధికారం అని తొడలు చరుస్తున్నాయి. వీరి కోసం ఇప్పుడు ఎన్నికలు పెట్టాలేమో. ఎన్నికల సంఘం కూడా వీరి గురించి ఆలోచిస్తే మంచిది. నిజానికి పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణలో బిఆర్ఎస్‌కు ఒక్కసీటు కూడా రాదని సర్వేలన్నీ తెలిపాయి. అనుకున్నట్టుగానే ఒక్కటంటే ఒక్క ఎంపి సీటు దక్కలేదు. అయినా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. చేసిన అప్పుల గురించి మాట్లాడరు. తప్పుల గురించి మాట్లాడరు. జాతీయ పార్టీగా ప్రకటించుకున్నా..కనీసం ఓ నాలుగైదు ఎంపి సీట్లు గెలిచివుంటే పార్టీ మనుగడ సాధ్యం అయ్యేది కానీ అలా జరగేలదు. బిఆర్ఎస్ పార్టీలో నిరంకుశ విధానాలు తట్టుకోలేకపోతున్నామని అనేకులు ఇప్పటికే ప్రకటించారు. అందుకేనేమో ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరారు. పలువురు ఎమ్మెల్యేలు జారుకున్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటీఆర్ రంగంలోకి దిగారు. హరీష్ రావు, కెటిఆర్ ఇద్దరూ రోజూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్వలు చేస్తూ..ప్రజల్లో ఉండడానికి పనిచేస్తున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు నానా తంటాలు పడుతున్నారు. రైతులను పరామర్శించే కార్యక్రమాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం కానరావడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టమని విమర్శలు చేస్తోంది. మాతో 20మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బీరాలు పలుకుతుంది. తనముందున్న అన్ని అస్త్రాలను ఉపయోగించాలని చూస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. రేవంత్ ప్రభుత్వం కూలుతుందని, అధికారులు జాగ్రత్త అని కెటిఆర్ హెచ్చరిస్తున్నారు. ఎపిలో కూడా జగన్ సరిగ్గా ఇంలాటి హెచ్చరికలే చేస్తున్నారు. ఇరువురి ఎజెండా ఒక్కటే కావడంతో ఒకే రకమైన లెక్కలతో ముందుకు పోతున్నారు. దీనికితోడు సిఎం రేవంత్‌రెడ్డి తీరుపై సానుకూల దృక్పథం రోజురోజుకూ బలపడుతోంది. అన్నింటికి మించి దొరల పానలకు దూరంగా ఉన్నామన్న భరోసా ప్రజల్లో వచ్చింది. అసెంబ్లీ,పారల్మెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు చెక్ పెట్టిన కాంగ్రెస్ ..మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ప్రజల్లోకి వెళ్లి అనేక కార్యక్రమాలు చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మరింతగా దిగజారింది. ఆ పార్టీ మరో నాలుగేళ్లు ఓపిక పట్టేందుకు సిద్దంగా లేదు. ఎపిలో జగన్ కూడా అధికారం మరిగిన కారణంగా అధికారం లేకుండా ఉండలేక పోతున్నారు. అవినీతిలో కూరుకుపోయిన గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ... పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు బిఆర్ఎస్ నేతలు కామెంట్స్ చేస్తున్నారు. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని కెటిఆర్ అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఆ పార్టలో గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు. రాష్ట్రంలో గందర గోళ రాజకీయాలు ఉంటాయని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని కేసీఆర్ సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడం అనే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది.

# అభివృద్ధి పేరుతో ప్రజావంచన

### పేదరిక నిర్మూలన పేరుతో ఆత్మవంచన

### పదేళ్లలో తీవ్రంగా ఆర్థిక అసమానతలు

**న్యూఢిల్లీ,నవంబర్9( వెలుతురు):**



వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. పడికట్టు పదాలు బాగా అలవాటు చేసుకున్నారు. అభివృద్ధి పేరుతో నయవంచన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించా ల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్ధాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకో వచ్చు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలి స్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నా మంటేనే.. ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్న మాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నా మంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. ఇల్లు కొనుక్కోగలిగే పరిస్థితులు లేకుండా చేశారు. స్టీల్, సిమెంట ఇతర ఇంటి నిర్మాణ ధరలు విపరీతంగా పెరిగాయి. దీనికితోడు వీటిపై 18శాతం జిఎస్టీ వాయింపు ఉండను ఉంది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజిస్ట్రేషన్‌కు ఓ పదిపదిహేను లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు.

# ఏడాదిగా మంత్రివర్గ విస్తరణకు దక్కని అనుమతి

### అసెంబ్లీ ఎన్నికలతో కాంగ్రెస్ అధిష్టానం బిజీ

### మరో నెల వరకు ఆగాల్సిందేమో

**హైదరాబాద్,నవంబర్9( వెలుతురు):**



ఏ పని సంకల్పించినా కాంగ్రెస్ ఢిల్లీ యాత్రలు చేయాల్సిందే..అక్కడి నుంచే అనుమతులు పొందాల్సిందే. కొత్తగా చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వాలకు స్వేచ్ఛ అనేది ఉండదు. తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తోంది. పలుమార్లు ఢిల్లీ దర్శన్ చేసుకున్నారు. ఒక్క పిసిసి చీఫ్‌ను మా÷–తరం నియమించుకోగలిగారు. అయితే ఇంత వరకూ ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల్ని భర్తీ చేయలేదు. ఇవాళ..రేపు అని వాయిదాలు పడుతూనే ఉంది. ఇప్పటికి పది సార్లకుపైగా కేబినెట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఇక విస్తరించడమే మిగిలి ఉందని ప్రచారం జరిగింది. కానీ ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. ఇటీవల దీపావళి తర్వాత కేబినెట్‌ను విస్తరిస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పుడు దీపావళి కూడా ముగిసింది. ఆశావహులంతా తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. తెలంగాణ మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. మంత్రివర్గంలో ఎవరెవర్ని తీసుకోవాలన్న అంశంపై ఇప్పటికే కొన్ని పేర్లను రేవంత్ రెడ్డి హైకమాండ్ కు సమర్పించారు. అయితే ఆశావహులు చాలా ఎక్కువగా ఉండటంతో ఏ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. గత డిసెంబర్‌లో ప్రభుత్వం ఏర్పడినప్పుడు పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆరు ఖాళీలను భర్తీ చేయాలని అనుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్నన్ని సీట్లు సంపాదించుకోలేకపోయారు. గతం కన్నా ఎక్కువ సీట్లే సాధించుకున్నా ఎనిమిది స్థానాలకే పరిమితమయ్యారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి ప్రాధాన్యతను పెంచవద్దని ఆయన చెప్పిన వారికి కాకుండా ఇతరులకు మంత్రి పదవులు ఇవ్వాలని పలువురు సీనియర్ నేతలు హైకమాండ్ కు ఫిర్యాదు చేశారని అందుకే గ్రీన్ సిగ్నల్ రాలేదని చెబుతున్నారు. ప్రస్తుతం పన్నెండు మంది మంత్రులు మాత్రమే ఉన్నారు. ఆరు ఖాళీలు ఉండటం వల్ల ప్రభుత్వ పనితీరుపై ప్రభావం పడుతోంది. హోంశాఖ, విద్యాశాఖ వంటి వాటికి మంత్రులు లేకపోవడంతో వస్తున్న సమస్యలను అధిగమించడానికైనా త్వరగా పదవుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని రేవంత్ కోరుతున్నారు. అయితే వివిధ రకాల సమీకరణాలు కలసి రాకపోవడం వల్ల హైకమాండ్ ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. దీపావళి తర్వాత హైకమాండ్‌ను ఒప్పించాలని అనుకుంటున్న రేవంత్.. ఈ మేరకు పండగ అయిపోయిన తర్వాత విస్తరణ ఉంటుందని చెప్పారు. ఇప్పటికే రేవంత్ ఎవరెవరికి పదవులు ఇవ్వాలో ఓ నిర్ణయానికి వచ్చారు. హైకమాండ్ సమీకరణాల్ని చూసుకుని ఓకే చేయడమే మిగిలింది. తెలంగాణ పొరుగున ఉన్న మహారాష్ట్రలో ఎన్నికలు జరుగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్నారు. హైకమాండ్ కూడా మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలతో బిజీగా ఉంటుంది. ఇలాంటి సమయంలో అనుమతి ఇవ్వకపోవచ్చని ఎన్నికలు అయిపోయే వరకూ ఉండాలని సూచించే అవకాశం ఉందని చెబుతున్నారు. అదే జరిగితే .. పాలనకు ఏడాది దాటిపోయిన తర్వాత మాత్రమే అవకాశం లభిస్తుంది. రేవంత్ కు పలుకుబడి తగ్గిపోయిందని అందుకే మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వడం లేదని విపక్ష నేతలు చేస్తున్న ప్రచారానికి మరింత బలం సమకూరినట్లవుతుంది. అయితే కాంగ్రెస్ ఏ నిర్ణయం తొందరగా తీసుకోదు. తెలంగాణలో కూడా అదే జరుగుతోంది.

# కేదార్‌నాథ్‌లో పేరుకుపోతున్న చెత్త

### ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణ విధ్వంసం

**న్యూఢిల్లీ,నవంబర్9( వెలుతురు):**

ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు మానవాళి మనుగడపై ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తూనే ఉన్నాయి. మనిషి తన స్వార్థం, సౌలభ్యం కోసం ప్రకృతి వనరులను యదేచ్ఛగా విధ్వంసం చేస్తున్నాడు. కన్నెర్ర చేస్తున్న ప్రకృతి వైపరీత్యాలతో విరుచుకుపడుతూనే ఉంది. అత్యంత సున్నితమైన పర్వత శ్రేణులుగా పేరొందిన హిమాలయాల్లో మళ్లీ అవే తప్పులు జరుగుతున్నాయి. చార్‌ధామ్ పేరుతో ప్రసిద్ధిగాంచిన 4 పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్‌లో టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోతోంది. 2013లో ప్రకృతి సృష్టించిన విళయం కేదార్‌నాథ్ ఆలయం మినహా ఆ మార్గంలో గ్రామాలకు గ్రామాలనే తుడిచిపెట్టేసింది. అంత భారీ విపత్తులోనూ ఆలయం మాత్రం చెక్కుచెదరలేదు. మనిషి చేస్తున్న దుశ్చర్యలకు ప్రకృతి పంపిన హెచ్చరికగా ఆ ఘటన గురించి అప్పట్లో చెప్పుకున్నారు. గతానుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్నారా అంటే అలాంటిదేమీ లేదని స్పష్టమవుతోంది. భక్తులు, యాత్రికుల తాకిడి కారణంగా పోగవుతున్న చెత్తను శుద్ధి చేయకుండా అక్కడ సహజసిద్ధంగా ఏర్పడ్డ గుంతల్లో నింపేస్తున్నారని వెల్లడైంది. సున్నితమైన ఈ ప్రాంతంలో గుంతలను చెత్తతో నింపేయడం పర్యావరణ ప్రేమికుల్లో ఆందోళన పెంచుతోంది. నోయిడాకు చెందిన ఓ పర్యావరణవేత్త రాబట్టిన సమాచారం ప్రకారం గత రెండేళ్ల మధ్యకాలంలో కేదార్‌నాథ్ ఆలయ సమీపంలో చెత్త పేరుకు పోయింది. వ్యర్థాలను నింపేశారు. టన్నులకొద్దీ వ్యర్థాలు ఉత్పత్తి అయ్యాయి. ఈ వ్యర్థాలను శుద్ధి చేసే వ్యవస్థ ఏదీ కేదార్‌నాథ్‌లో లేదని స్పష్టమైంది. వీటిని రీసైకిల్ చేస్తున్నామని కేదార్‌నాథ్ నగర్ పంచాయితీ అధికారులు చెబుతున్నప్పటికీ.. ఆ దాఖలాలు అక్కడ కనిపించడం లేదు. అక్కడి సిబ్బంది బాధ్యతారాహిత్యం చెత్తను గుంతల్లో పడేసి నింపేస్తున్నారని అర్థమవుతోంది.కేదార్‌నాథ్ ఆలయం సముద్ర మట్టానికి 12,000 అడుగుల ఎత్తులో ఉంది. ఇక్కడ హిమానీనదాలు ఉన్నాయి. పైగా హిమాలయాలు భూమ్మీద అతి తక్కువ వయస్సు కల్గిన పర్వత శ్రేణులు. ఇక్కడి భౌగోళిక పరిస్థితులు చాలా ప్రమాదకరంగా ఉంటాయి. అందుకే ఈ ప్రాంతాన్ని పర్యావరణ సున్నిత జోన్‌గా వ్యవహరిస్తారు. ఇలాంటి ప్రాంతాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. కేదార్‌నాథ్ వెళ్లే యాత్రికులు, భక్తులు, అధికార యంత్రాంగంలో ఏమాత్రం స్పృహ లేకుండా పోతోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే 2013 తరహా ప్రకృతి విపత్తులు పునరావృతమయ్యే ప్రమాదం పొంచి ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. కేదార్‌నాథ్ సహా హిమాలయాల్లో ఉన్న బద్రీనాథ్, యమునోత్రి, గంగోత్రి సహా అనేక ఇతర పుణ్యక్షేత్రాల్లో సైతం ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.







## సిరుసాని మహేందర్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం..



**కుత్బుల్లాపూర్ నవంబర్ 9 వెలుతురు :**
భారతీయా జనతా పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా 126 వ డివిజన్ జగద్గిరిగుట్టలో బీజేపీ నాయకులు సిరుసాని మహేందర్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ని కలిసి తదుపరి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. వారి కార్యకర్తలతో కలిసి 5000 వేయిల వరకు సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ మహిళ మోర్చా జనరల్ సెక్రటరీ అరకాల సుధా సిద్ధిరాంరెడ్డి, హనుమంతచారీ, నాగరాజు, శ్యామ్, వినయ్, భానుప్రకాష్, జగదీప్ రాయ్, శివకుమార్, ముకేశ్, భాను, చింటూ, యాదగిరి, సంతోష్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేకు సహకరించాలి

### పాపిరెడ్డి నగర్ బస్తీ మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి



**కూకట్ పల్లి నవంబర్ 9 వెలుతురు:**
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొట్టమొదటిసారి శ్రీకారం చుట్టిన కులగణన సర్వేకు ప్రజలు సహకరించాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం నుంచి ప్రారంభమైన సర్వే కార్యక్రమంలో భాగంగా పాపిరెడ్డి నగర్ లో సర్వే అధికారులు సిబ్బంది నిర్వహించిన కార్యక్రమంలో శనివారం చంద్రారెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తూ సిబ్బందికి సహకరించారు. ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరిస్తూ సిబ్బంది అడిగే ప్రశ్నలకు పూర్తిస్థాయిలో సమాధానాలు చెప్పాలన్నారు. సర్వే ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు నేరుగా లభించే ఆస్కారం ఉందన్నారు. సర్వే అధికార, సిబ్బంది ముందుగానే ప్రతి ఒక్కరిని కలిసి ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేసి కులగణన సర్వేను విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి ప్రజలంతా హర్షిస్తున్నానని, సర్వే విజయవంతంగా కొనసాగుతుందన్న ఆశాభావాన్ని చంద్రారెడ్డి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జి.బి కన్న రావు, మారెళ్ళ శ్రీనివాస్, వనం ఆంజనేయులు, ఆర్ పి లు రాణి, స్వాతి, స్వర్ణలత, సులోచన, వెంకటలక్ష్మి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు..



**కూకట్ పల్లి నవంబర్ 9 వెలుతురు:**
ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు చేయూత లభిస్తుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయములో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా ఫతే నగర్ డివిజన్ కు చెందిన ఎస్. సాయి తేజ కు సి. యం. రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా...

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...



**కూకట్ పల్లి నవంబర్ 9 వెలుతురు:**
పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో బేగంపేట డివిజన్ కార్యకర్తలతో స్థానిక కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బేగంపేట డివిజన్ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న నాల సమస్యలను వీలైనంత వరకు పరిష్కారం చేశామని తెలిపారు .అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీలు మంచినీటి సమస్యలను కేసీఆర్ ప్రభుత్వం హయాంలో చేసామన్నారు. ఈ ప్రభుత్వం అభివృద్ధి పైన దృష్టిసారించటంలేదని అన్నారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా వెన్నంటి ఉంటానని ఎవరు భయభ్రాంతులకు భయపడవద్దని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నరేష్, రాజయ్య , రఘు నాథ్, ప్రవీణ్, మాణిక్యం, సునీత, సాయి, శ్రీను, బాల్ రాజ్, జహంగీర్, జావీద్, లక్ష్మి బాయి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాతను ఘనంగా సత్కరించిన కొప్పిశెట్టి దినేష్ కుమార్...

### కాల్వ సుజాతకి చైర్మన్ పదవి ఇవ్వడం హర్షనీయం... గంధం రాజు



**కూకట్ పల్లి నవంబర్ 9 వెలుతురు:**
తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పరిచిన ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి కొప్పిశెట్టి దినేష్ కుమార్ , గంధం రాజు ఆధ్వర్యంలో వందల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , మహిళ నాయకురాలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాల్వ సుజాతని కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దినేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ను నూతనంగా ఏర్పరిచి కాల్వ సుజాతని చైర్మన్గా నియమించిన రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ సీనియర్ నాయకులు గంధం రాజు మాట్లాడుతూ ప్రజాసేవలో ఎల్లప్పుడూ తన వంతు కృషి చేసి కాంగ్రెస్ పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న కాల్వ సుజాతకి చైర్మన్ పదవి రావడం సంతోషకరమని, మహిళలను ఆదరించి గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట శ్రీనివాస్ గౌడ్ ,రాజేష్ యాదవ్, సుబ్బు నాయుడు, దార్ల వనజ, రమేష్ నాయక్ , శివ, సూరి, సరోజ వీణ, దుర్గ, సుజాత ,వాణి ,రోజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రజా సమస్యలను పరిష్కరించాలి..

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...



**కూకట్ పల్లి నవంబర్ 9 వెలుతురు:**
ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రజా సమస్యలను పరిష్కరించాలని రోడ్లు డ్రైనేజీ పనులను చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. కె.పి.హెచ్.బి కాలనీలోని శ్రీలా అపార్ట్మెంట్ వెళ్లే మార్గంలోని డ్రైనేజీ , వరద నీరు నిలవడం అదేవిధంగా మలేషియన్ టౌన్షిప్ లోని అధిక వర్షాలు వచ్చినప్పుడు వర్షం నీరు డ్రైనేజీ నీరు నిలిచిపోవడం వల్ల వాసనతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. కాలనీ అసోసియేషన్ల ఫిర్యాదుల మేరకు స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిసి శ్రీలా అపార్ట్మెంట్ మార్గాన్ని, మలేషియన్ టౌన్షిప్ ప్రాంతాన్ని శనివారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ శ్రీలా అపార్ట్మెంట్ వెళ్లే మార్గాన్ని వర్షపు నీరు డ్రైనేజీ నీరు వెళ్ళుటకు సంభందించిన సమస్యను స్థల యజమానులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని అదేవిధంగా మలేషియన్ టౌన్షిప్ లోని పలు అపార్ట్మెంట్లో డ్రైనేజీ నీళ్లు నిలిచిపోవడం వల్ల వాసనలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు కాలనీవాసులతో సమన్వయం చేసుకొని డ్రైనేజీ నీరు, వర్షపు నీరు వెళ్ళుటకు పరిష్కారం చేయాలని అధికారులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి , మలేషియన్ టౌన్షిప్ అధ్యక్షులు సాయి చౌదరి, కాకర్ల సురేష్ , ఆదినారాయణ, రాజేష్ , మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ లో ఘనంగా శ్రీ గోవిందరాజస్వామి కళ్యాణం



**వెలుతురు న్యూస్ తలకొండపల్లి నవంబర్ 09.**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామంలో గోవిందరాజస్వామి కొండపై అయ్యపరెడ్డి ఆధ్వర్యంలో" శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి కళ్యాణం" కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. వెల్జాల్ గ్రామ వాస్తవ్యులు నాగులపల్లి ముకుందరావు రేణుక దంపతులు, స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్.శ్రీనివాస్ యాదవ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి, కూన రవి,నరేందర్ గౌడ్ శివ విజయ్ కుమార్,సూరిశెట్టి భాస్కర్,శ్రీను, పోల ప్రభాకర్, గోపాలకృష్ణ,మోహన్ గుప్త,భయ్యా ఇస్త్రారి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రక్షణ చట్టం (అట్రాసిటీ) తీసుకురావాలి

### బీసీ కమీషన్ చైర్మన్‌కి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:**
ఈమధ్య కాలంలో తరచుగా బీసీలపై దాడులు జరిగి కులం పేరుతో కుల వృత్తులను,కులాలను తిడుతూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీలకు రక్షణ చట్టం తీసుకురావాలని బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని బీసీ కులాలను కించపరుస్తూ మాట్లాడుతున్నారని గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో కొన్ని కులాలను గ్రామ బహిష్కరణ చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. కొన్ని గ్రామాలలో రజకులు తప్పకుండా బట్టలు దక్కాల్సిందేనని గ్రామ అభివృద్ధి కమిటీ తీర్మానం చేసి అలా బట్టలు ఉతకని రజకులను గ్రామ బహిష్కరణ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు ప్రభుత్వం వీటిని అన్నింటిని దృష్టిలో పెట్టుకొని బీసీల కోసం ప్రత్యేక చట్టం రూపొందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సబ్ పాల్గొన్నారు

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల గురించి స్పందించని బిసి నాయకుడు బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కులగణన గురించి స్పందించడం హాస్యాస్పదం

### - లింగంగౌడ్ జాజుల



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:**
ఒక జాతీయ పార్టీకి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షునిగా ఉన్న ఎంపీ లక్ష్మణ్ ఆరు శాతం ఉన్నటువంటి అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజర్వేషన్లు ఇచ్చి బీసీల నోటి కాడి ముద్ద లాక్కుంటే నోరు మెదపని ఆయన ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామంటే కులగణను వ్యతిరేకిస్తూ మాట్లాడడం విడ్డూరంగా హాస్యాస్పదంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి అద్వానీ నుంచి నేటి ప్రధాని మోడీ వరకు అందరూ బీసీ వ్యతిరేకులేనని దుయ్యబడ్డారు. బిజెపి పార్టీ నే కులగణన వ్యతిరేక పార్టీ అని అన్నారు. లక్ష్మణ్ ఒక బీసీ బిడ్డగా కులగణన జరుగుతుంటే మద్దతు తెలపకున్నా పరవాలేదు మీ పార్టీ స్టాండ్ అదే కాబట్టి,కానీ దానికి వ్యతిరేకంగా అదొక కుట్ర అని మాట్లాడడం బీసీలను అవమానించడమే అవుతుందన్నారు. వెంటనే ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని జాజుల విజ్ఞప్తి చేశారు

## యూనివర్సల్ ఇమ్మ్యునైజేషన్ ప్రోగ్రామ్ ప్రపంచంలో అతిపెద్ద ప్రజా ఆరోగ్య కార్యక్రమం.

### - జిల్లా వైద్యాధికారి



**వెలుతురు రంగారెడ్డి జిల్లా, నవంబర్ 9:**
రంగారెడ్డి జిల్లా ప్రజా ఆరోగ్య శాఖ పరిధిలో పనిచేసే వైద్య అధికారులకు, కామినేని హస్పటల్స్, ఎల్ బి నగర్ . లో రోటిన్ ఇమ్మ్యునైజేషన్ మాన్యువల్ 224 తాజా ఎడిషన్ పరిచయ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా డీఎం మరియు హెచ్ ఓ డా. వేంకటేశ్వర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వైద్య అధికారులకు మరియు (ప్రోగ్రామ్ ఆఫీసర్లకు ఎ అవసరమైన జానం మరియు ఆచరణాత్మక మార్గదర్శకత్వంలో యునివర్సల్ ఇమ్మ్యునైజేషన్ (RI) మైక్రో ప్లాన్ మరియు లబ్దిదారులకు బకాయి జాబితాలను అభివృద్ధి చేయడానికి మరియు పట్టణ, గ్రామీణ సెట్టింగ్లు అనుగుదాంగా ఫార్మాట్ మేక్క వివరణతో మెరుగుపరచబడిందేన్నారు. డేటా రికార్డింగ్ మరియు రిపోర్టింగ్ కోసం ఇమ్మ్యునైజేషన్ (AEFI) డిజిటలైజ్డ్ మెకానిజమ్స్, టికా డిమాండ్ను పెంచడానికి సామాజిక మరియు పవర్తనా కవన్యానికేషన్ వ్యూహలను హైలైట్ చేయడం, వ్యాధి నిఘా నిర్వచనాలపై నవీకరణలు, సామర్థ్య బిల్డింగ్ మరియు అంతర్జాతీయ మార్గదర్శకాల అనుగణంగా ఈ మాన్యులల్ నవీకరించరనీ వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య Dy. DM&HOలు, ప్రోగ్రాం ఆఫీసర్లు, జిల్లా పరిధిలో మెడకల్ ఆఫీసర్స్ పాల్గున్నారు.

## మూడు చింతల పల్లిలో ఇంటింటి సర్వే ను పరిశీలించిన అదనపు కలెక్టర్

**వెలుతురు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా. నవంబర్ 9:**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మూడుచింతల పల్లీ మండలం లోని జగన్ గూడ లో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేక రణను శనివారం మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేం దర్ రెడ్డి పరిశీలించారు. అదే మండ లం లోని లక్ష్మాపూర్ గ్రామంలోని వరి కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తనిఖీ చేశారు. అనంతరం ఎంసి పల్లి లో నూ తనంగా నిర్మిస్తున్న తహశీల్దార్ కార్యాల య నూతన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పరిశీలించారు.



## ప్రతీ ఒక్కరు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

### - వజ్రేష్ యాదవ్



**మేడిపల్లి, వెలుతురు:**
సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పోచారం మున్సిపాలిటీ దివ్యాంగుల కాలనీలో దివ్యాంగులకు శ్రీ కృష్ణా యూత్ అసోసియేషన్ వారి సహకారంతో దివ్యాంగులకు విల్ చైర్లను అందచేశారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ... ప్రతీ మనిషి తమ సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలి

### - కొత్త రవిగౌడ్



**మేడిపల్లి, వెలుతురు:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ చెంగిచెర్ల లోని బీఎంఆర్ఎస్ గ్రామర్ స్కూల్ లో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెంగిచెర్ల గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎంఆర్ఎస్ గ్రామర్ స్కూల్ లో మంచి విద్యను అందిస్తు విద్యార్థులకు మెరుగైన విద్యను అందిచలానే ఉదేశ్యంతో ఈ రోజు విద్యార్థులకోసం కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉన్నదని కొనియాడారు.. ఈ మేరకు పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రశంసించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాధానో పాధ్యాయులు, ఉపాద్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థులకు రగ్గులు పంపిణీ..



**కూకట్ పల్లి నవంబర్ 9 వెలుతురు:**
మాస్టర్ రిత్విక్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకరాలు శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ లో పేద విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి చాక్లెట్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిరీష సత్తూర్ మాట్లాడుతూ మన పిల్లలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నేర్పించడం వల్ల భావితరాలకు వారు ఆదర్శంగా నిలుస్తారని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమం చేయడానికి ముందుకొచ్చిన మాస్టర్ రిత్విక్ కృష్ణ తల్లిదండ్రులైన ప్రసూన, వికాస్ లను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వరూప, ప్రసూన, గాయత్రి , సన్విత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఏ గ్రేడ్ రకం కు 2,320 ఇవ్వనున్న ప్రభుత్వం

**వెలుతురు. మేడ్చల్ మల్కాజ్ గిరి. నవంబర్ 9:**



రైతులకు ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2,320, సాధారణ రకానికి రూ.2300 చెల్లిస్తుందని జిల్లా వ్యవ సాయ అధికారి చంద్రకళ అన్నారు. శనివారం కీసర మండలంలోని వరి కొనుగొలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు తగిన సలహాలు, సూచనలు అందజేసారు. సన్నరకం వరికి ప్రభుత్వ మద్దతు ధరతో పాటు, బోనస్ గా ఐదు వందల రూపాయలు చెల్లిస్తున్నదని తెలిపారు. రైతులు వరి కోసాక తాలు, చెత్త లేకుండా చూసుకోవాలని, తేమ 17 శాతం ఉండేట్టట్లుగా చూసుకోవాలని ఆమె సూచించారు . రైతులకు ఎప్పుడు అందు బాటులోనే ఉంటామన్నారు.

## రామన్నపేటలో ఏర్పాటు చేసే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీనీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం - గడ్డం యాదగిరి

**ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్సీ 57 ఉపకులాల అధ్యక్షులు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 9:** రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, గడ్డం యాదగిరి నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎస్సీ 57 ఉప కులాలు మాట్లాడుతూ, రామన్నపేట పరిసర ప్రాంతంలో, ఏర్పాటు చేసుకున్న, అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల ఇక్కడ తీవ్రమైన వాయు కాలుష్యం ఏర్పడి ప్రజల ప్రాణాలకు నష్టం వాటిల్లి, అవకాశం ఉన్నది. రైతులు కూడా పంట పొలాలు తీవ్రంగా నష్టపోయే, అవకాశం ఉంది. చిన్నపిల్లలకు మహిళలకు వృద్ధులకు కాలయానికి, సంబంధించిన వ్యాధులు చర్మానికి సంబంధించిన వ్యాధులు గుండెకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. 57 ఎస్సీ ఉపకులాలు వారి యొక్క జీవన ఉపాధి కోల్పోయే, అవకాశాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. కావున అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఈ కార్యక్రమంలో గడ్డం యాదగిరి జిల్లా అధ్యక్షులు ఎస్సీ 57 ఉపకులాలు కళ్లెం ధర్మానందం. ఉపాధ్యక్షులు మండల నాయకులు కళ్లెం యాదగిరి. సిరిశాల నరసింహ ,స్వామి ,మచ్చ గిరి యాదగిరి ,సంతోష్,శివ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**వెలుతురు న్యూస్ నూతనకల్ నవంబర్ 9** నూతనకల్ మండలం టిక్యాతండ లో నూతన IKP సెంటర్ ను ప్రారంబించిన PACS చైర్మన్ నాగం జయసుధ– సుధాకర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర ను పొందవలెనని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, CC సరస్వతి గ్రామ శాఖ నాయకులు సజ్జన్ నాయక్, లవకుశ, నర్సింహ,దస్రు, శ్రీధర్,దేవేందర్, ikp నిర్వహకురాలు పార్వతీ,రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోఫార్మాల నమోదులో కోడింగ్ ప్రాముఖ్యత - మేడ్చల్ కలెక్టర్





**వెలుతురు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా. నవంబర్9:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లు నిర్దేశిత ప్రొఫార్మల నమోదులో కోడింగ్ ను అత్యంత జాగరుకతతో నింపాలని, ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలలో ప్రత్యేకించి కోడింగ్ ను సూపర్ వైజర్లు క్షుణ్ణంగా పరిశీలించాలని మేడ్చల్ మల్కాజిగిరి జల్లా కలెక్టర్ గౌతం పొట్రు అన్నారు. శనివారం నుండి ప్రారంభమైన ఇంటింటి సమగ్ర సర్వేలో భాగంగా శామీర్ పేట్ మండలంలోని అలియాబాదులో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఏవిధంగా ప్రొఫార్మాలను నింపుతున్నారని ఎన్యుమరేటర్లు అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమ రేటర్లు పూరించిన ప్రొఫార్మాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రొఫార్మాల లో నిర్దేశించిన చోట పుస్తకంలో ఇచ్చిన విధంగా కోడింగ్ లను నింపాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. మొదటిరోజు కాబట్టి కొంత నిదానంగా తప్పులు జరుగకుండా జాగ్రత్తగా ప్రొఫార్మాలను పూరించేలా ఎన్యుమరేటర్లకు సూచించాలని ఎంపిడిఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మమతాబాయి, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి అరెస్ట్ అప్రజాస్వామికం

**మాజీమంత్రి వేముల ప్రశాంత్ విమర్శలు**

**నిజామాబాద్,నవంబర్9( వెలుతురు):** దళితబంధు రెండో విడత డబ్బులు విడుదల చేయాలని ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలియజేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, లబ్దిదారులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రశ్నించిన వారందరిపై కేసులు పెట్టడం, దాడులు చేయడమేనా ప్రజా పరిపాలనా అని నిలదీశారు. ఇదేనా మీరు చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలన ఎమ్జ్గ÷న్సీ రోజులను తలపిస్తుందని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఒక శాసనసభ్యుడు అని చూడకుండా ఇంత రాక్షసంగా వ్యవహరిస్తారా అని మండిపడ్డారు. ప్రజల చేత ఎన్నుకోబడి.. అదే ప్రజల పక్షాన నిలబడిన ఎమ్మెల్యేపై మీ కనుసన్నల్లోనే పోలీసులు దాడులు చేస్తున్నారని అన్నారు. ఇంత కర్కశంగా వ్యవహరిస్తూ ఉంటే ఇక సామాన్య ప్రజలకు మీ పాలనలో రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఎన్ని దాడులు చేసినా, అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు వ్యవహరించిన తీరుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## నందనం లో నీరా కేంద్రం పనులు పూర్తిచేసి త్వరగా ప్రారంభించాలి కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్





**భువనగిరి వెలుతురు నవంబర్ 09:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనం లో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 8 కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగింది. బిల్డింగ్ నిర్మాణం పూర్తయింది. అందుకు సంబంధించిన మిషనరీ నిర్మాణం చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ నేడు పడావు పడి ఉంది. ప్రభుత్వము వెంటనే జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి ఈ కేంద్రాన్ని ప్రారంభించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ, ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, వి. వెంకట నరసయ్య డిమాండ్ చేశారు. శనివారం రోజున నందనములోని ఈ ప్రాజెక్టును స్థానిక సొసైటీ అధ్యక్షులు బాలరాజు గౌడ్ తో కలిసి పరిశీలించడం జరిగింది. ఇక్కడ ఐదు ఎకరాలు టాడి కార్పొరేషన్ కు సంబంధించిన భూమి ఉన్నది. విస్తారంగా తాటి ఈత చెట్లు ఉన్నాయి. దీని మిగతా పనుల కోసం తగిన బడ్జెట్ కేటాయించి టాడి కార్పొరేషన్ కు అప్పగించాలి. నీరా మరియు తాటి ఈత అనుబంధ ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి. హైదరాబాదు నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ కు మరియు వివిధ ప్రాంతాలకు సమృద్ధిగా నీరా ను బాటిలింగ్ చేసి పంపిణీ చేయవచ్చు. బుట్టలు, బ్యాగులు, దండలు తదితర ఫ్యాన్సీ వస్తువులను తయారుచేసి మార్కెటింగ్ చేయవచ్చు. ఫలితంగా గీత కార్మికులకి ఉపాధి కలుగుతుంది. అందుకని బిసి సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ తక్షణమే జోక్యం చేసుకొని పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభించాల్సిందిగా కోరుతున్నాము. కేజీకేఎస్

## రామన్నపేట సిపిఎం మండల కార్యదర్శిగా బొడ్డుపల్లి వెంకటేశం ఎన్నిక

**21 మందితో మండల కమిటీ ఏర్పాటు**

**మహాసభలో మండలంలో ఉన్న పలు ప్రజా సమస్యలపై తీర్మానం**



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 9:** సిపిఎం రామన్నపేట మండల కార్యదర్శిగా రెండవ సారి, బొడ్డుపల్లి వెంకటేశం ఎన్నిక కావడం జరిగింది. మండల కేంద్రంలో జరిగిన, సిపిఎం మండల మహాసభలో హాజరైన మండల ప్రతినిధులు మరోసారి వెంకటేశంను నూతన మండల కార్యదర్శిగా, ఎన్నిక చేయడం జరిగింది. మునిపంపుల గ్రామానికి చెందిన వెంకటేశం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా, మండల కార్యదర్శిగా, నకిరేకల్ డివిజన్ కార్యదర్శిగా, భువనగిరి ప్రథమ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా విద్యార్థి ఉద్యమంలో, పనిచేసి గత మహాసభలో, సిపిఎం మండల కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు జల్లెల పెంటయ్య తెలిపారు.

**సీపీఎం నూతన మండల కమిటీ**

21 మందితో రామన్నపేట మండలం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శిగా బొడ్డుపల్లి వేంకటేశం,మండల కార్యదర్శి వర్గ సభ్యులుగా జల్లెల్ల పెంటయ్య ,కూరేళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్ ,బల్గూరి అంజయ్య, కల్లూరి నాగేష్ ,కందుల హనుమంతు, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులుగా, మీర్ ఖాజా అలీ ,గాదె నరేందర్, గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు,నాగటి ఉపేందర్ ,ఎండి రషీద్, వేముల సైదులు, మేడి గణేష్ ,గొరిగే సోములు, బొడిగె రజిత, ఎర్రోళ్ల లక్ష్మమ్మ ను మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

**మండల సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదం**

సీపీఎం మండల మహాసభ సందర్భంగా పలు ప్రజా సమస్యల బలమైన పోరాటాలు నిర్వహించాలని మహాసభలో తీర్మానం చేయడం జరిగింది. రామన్నపేటలో ఏర్పాటు చేయ తలపెట్టిన ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయవద్దని, రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని, వంద పడకలుగా మార్చి ఖాళీ డాక్టర్ పోస్టులను, భర్తీ చేయాలని, చిట్యాల నుండి భువనగిరికి నాలుగు లైన్ల రోడ్డును వేయాలని, ధర్మారెడ్డి పిలాయిపల్లి కాలువలను, పూర్తి చేసి రైతాంగానికి నీరు ఇవ్వాలని, రామన్నపేట నియోజకవర్గం పునర్ ఏర్పాటు చేయాలని, మూసి కాలుష్యాన్ని, ప్రక్షాళన చేసి మూసి నీటికి బదులుగా, గోదావరి జలాలను ధర్మారెడ్డి ,పిల్లాయిపల్లి, ఆసిఫ్ నహర్ కాలువల ద్వారా అందించాలని ,పలు సమస్యలను పరిష్కరించాలని, సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించాలని, తీర్మానం చేయడం జరిగింది.

## డ్రైనేజీ అవుట్ లెట్ కోసం సాహెబ్ నగర్ రైతులతో ఏమ్మెల్యే సమావేశం



**వెలుతురు,వనస్థలి పురం, నవంబర్ 9:** బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ శివారు కాలనీల డ్రైనేజీ అవుట్ లెట్ కోసం సాహెబ్ నగర్ గ్రామరైతులతో ఏ మ్మెల్యే కార్యాలయంలో కాలనీ వాసులు తో సమావేశం ను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సాగర్ కాంప్లెక్స్ నుండి వచ్చే వరద నీటిని కాప్రాయ్ చెరువులోకి రాకుండా గుర్రంగూడ ఫారెస్ట్ నుండి విపస్సనా ధ్యాన కేంద్రం మీదుగా దిగువన ఉన్న శ్రీ గాయత్రినగర్, పాపిరెడ్డి కాలనీ మరియు క్రిస్టల్ విల్లాస్ మీదుగా తీసుకెళ్లి మునగనూర్ మీదుగా అంబర్ పెట్ శివారులో కలపాలని ప్రణాళిక చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఇట్టి ట్రంక్ లైన్ పనులు క్రిస్టల్ విల్లాస్ ఎదురుగా ఉన్న రైతుల పొలాల వరకు వచ్చి ట్రంక్ లైన్ పనులు ఆగిపోవడం జరిగింది. దీంతో శని వారం సాహెబ్ నగర్ గ్రామ రైతులతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు, ప్రజా అవసరాలు గుర్తించి 21కాలనీల డ్రైనేజీ సమస్య ట్రంక్ లైన్ కోసం తమ పొలాల నుంచి కొంత స్థలం ఇవ్వాలని సుధీర్ రెడ్డి కోరారు. అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సదుపాయాలు మీకు అందిస్తామని హామీ ఇచ్చారు. మీరు అట్టి స్థలం ఇస్తే దాదాపు శివారు ప్రాంతాల్లో ఉన్న 21 కాలనీవాసులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భారస పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,అధికారులు శ్రీనివాస్ రెడ్డి,దామోదర్ రెడ్డి, రైతులు జక్కిడి మోహన్ రెడ్డి,జక్కిడి శేఖర్ రెడ్డి,జక్కిడి సంజీవ రెడ్డి,జక్కిడి లక్ష్మరెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టులో తప్పులను గుర్తించాలి

**బూత్ లెవెల్ అధికారులకు సూచించిన రంగారెడ్డి కలెక్టర్**



**వెలుతురు , రంగారెడ్డిజిల్లా, నవంబర్ 9:** ఓటరు జాబితాలోని తప్పులను గుర్తించి సవరించే ప్రక్రియ క్షుణ్ణంగా పరిశీలించాలని, చనిపోయిన వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని, డూప్లికేషన్ లేకుండా ఓటరు నమోదు చేపట్టాలని కలెక్టర్ నారాయణ రెడ్డి బూతు లెవెల్ అధికారులకు సూచించారు. శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 9,10 తేదీలలో యువతీ యువకులు ఓటర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవడానికి నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపు ను జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరించడం, ఓటరు జాబితాలో డూప్లికేషన్, చనిపోయిన వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని అన్నారు. నమోదు ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు జరగకుండ చేపట్టాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియ నిర్వహణ పై మాట్లాడుతూ 75 కాలములలో చేపట్టే సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను ఎన్యూమరేటర్లకు శిక్షణ సందర్భంగా ఇచ్చిన గైడెన్స్ ఆధారంగా అర్థం చేసుకొని జాగ్రత్తగా సమగ్ర కుటుంబ సర్వే 75 కాలముల ఫామ్ ను పూర్తి చేయాలని తెలిపారు. కంగారుగా, ఆందోళన చెందకుండా జాగ్రత్తగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సర్వే నిర్వహిస్తున్న సమయంలో ఎన్యూమరేటర్లకు ఏమైన సందేహాలు ఉంటే మీపై అధికారులను అడిగి సందేహాలను నివృత్తి చేసుకున్న తరువాత సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ నారాయణ రెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తయారు చేస్తున్న మధ్యాహ్న భోజనమును పరిశీలించారు. ప్రతి రోజు ఎంత మంది విద్యార్థులకు భోజనం తయారు చేస్తారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధాన ఉపాధ్యాయునికి సూచించారు. పదవ తరగతిని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణ, మంచి అలవాట్లు అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. మీరంత క్రమశిక్షణ, పరిశుభ్రతను, మంచి అలవాట్లను పాటించి, మీతోటి విద్యార్థులను కూడా పాటించేలా చూడాలన్నారు. జీవితంలో ఎదగడానికి పదవ తరగతి తొలిమెట్టు అని అన్నారు. గడిచిన కాలాన్ని తిరిగి పొందలేమని, ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతస్థితికి చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు గొప్ప గొప్ప స్థానాల్లో ఉన్నారన్నారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. ప్రతి రోజు స్కూల్ కు యునిఫాం ధరించి రావాలని, తరగతిలో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని, కసితో, క్రమశిక్షణతో చదవాలని, ఉన్నత స్థితికి మీరంత చేరుకోవాలని అన్నారు. మీ కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చే విధంగా చదువును ఇష్టపడి చదవాలని, మన చదువుకు ఆటంకంగా మరే వస్తువులను, పరిస్థితులను అధిగమించి చదువును కొనసాగించినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటామన్నారు. పదవ తరగతి పరీక్షలలో మీరంత పదికి పది గ్రేడ్ పాయింట్లు సాధించాలని తెలిపారు. విద్యార్థులకు టీం వర్క్ అలవాటు చేయాలని ప్రధానోపాధ్యాయునికి సూచించారు. నేను మరొకసారి మీ పాఠశాలకు వస్తాను. నేను వచ్చినప్పుడు మీ అందరిలో నేను సూచించిన మార్పును చూడాలని తెలిపారు. కలెక్టర్ వెంట శంషాబాద్ తహశీల్దార్ రవీందర్ దత్తా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు,

## పోచారంలో సమగ్ర సర్వే ను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



**వెలుతురు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా. నవంబర్ 9:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా దమ్మాయిగూడ, పోచారం మండలాలలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణ ప్రక్రియను శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధకా గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు రాధిక గుప్తా మాట్లాడుతూ సర్వే ను జాగ్రత్తగా ఎలాంటి లోపాలు జరుగకుండా నిర్వహించాలని సూచించారు. వివరాలను సేకరించేటప్పుడు కుటుంబ యజమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను చూసి నివేదికలను నింపాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రొఫార్మాలు పూరించేందుకు కోడింగ్ ను ఉపయోగించాలని రాధికా గుప్తా ఎన్యుమరేటర్ లకు సూచించారు.



*నూతన గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉడుతల బాలకృష్ణ గౌడ్, వరలక్ష్మి దంపతులు శక్రవారం మా గృహంబున సత్యనారాయణ స్వామి వ్రతం పూజకు హాజరై దేవుని ఆశీర్వాదం తీసుకొని మా కుటుంభ సభ్యులను దీవించేను, వారికీ కృతజ్ఞతలు నూతన గౌడ సంఘం రాష్ట్ర సోషల్ మీడియ కన్వీనర్ గుండెల్లి అంజగౌడ్, జై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్*

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:

## భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**- సిఎం ను కలిసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఏమ్మెల్యే సాంబశివరావు**



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, నవంబర్ 9:** పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి. కొత్త గూడెం ఏమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో సిఎం ను కలిశారు. ఈ సందర్భంగా పేద ప్రజలు భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసి విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఏమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో పాటు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పారమాకుల జంగన్న, సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లుపై తమ్ముళ్లు దారెటు




**న్యూఢిల్లీ, నవంబర్ 9 ( వెలుతురు) :**
పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రెండు కీలకమైన బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఈనెల 25 నుంచి ఈ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సుదీర్ఘంగా కొనసాగనున్నాయి. అధికార విపక్షం మధ్య వాడి వేడిగా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. కీలకమైన బిల్లులను పార్లమెంట్ ఉభయ సభల్లో పెట్టి ఆమోదించుకోవాలని బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించింది.అందులో ప్రధానమైనది వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు. ఈ బిల్లు లోక్సభ ముందుకు వస్తోంది. దీనిని ఎలాగైనా నెగ్గించుకో వాలని బిజెపి పట్టుదలగా ఉంది. అయితే రాష్ట్రాల్లో రాజకీయ ప్రయో జనాలు ముఖ్యం. ఈ తరుణంలో ఈ బిల్లుకు ఎన్డీఏ మిత్రులతో పాటు ఇండియా భాగస్వామ్య పక్షాలు, తటస్థ పార్టీల అవసరం ఏర్పడింది. కానీ దేశవ్యాప్తంగా ముస్లిం వర్గాలు ఈ బిల్లును వ్యతిరేకి స్తున్నాయి. ఈ బిల్లును ఆమోదిస్తే ముస్లింల హక్కులకు, విధులకు విఘాతం కలుగుతుందని ఆ వర్గాల్లో ఆందోళన ఉంది. జాతీయస్థా యిలో అన్ని రాజకీయ పక్షాలకు ముస్లిం సంఘాల ప్రతినిధులు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ బిల్లుకు మద్దతు తెలపవద్దని కోరుతున్నారు. దీంతో ముస్లిం మైనారిటీలను దూరం చేసుకునేందుకు ఇష్టపడని పార్టీలు.. బిల్లుకు మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదని తేల్చి చెబుతున్నాయి. అయితే ఏపీ విషయంలో మాత్రం భిన్న పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఒక విధంగా చెప్పాలంటే టిడిపికి చెందిన 16 మంది ఎంపీల మద్దతు తోనే మోదీ సర్కార్ మూడోసారి అధికారంలోకి రాగలిగింది. అదే సమయంలో బిజెపికి సానుకూలంగా వైసీపీ ఉండేది. దీంతో ఈ రెండు పార్టీల మద్దతు ఈ బిల్లు విషయంలో ఎవరికి అన్నది చర్చకు దారి తీసింది.తాజాగా ఈ బిల్లు విషయంలో పూర్తి స్పష్టత ఇచ్చింది వైసిపి. ముస్లింల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న ఈ చట్టానికి మద్దతు తెలిపే ప్రసక్తి లేదని వైసీపీ స్పష్టం చేసింది. ఆ పార్టీ సీనియర్ నేత విజయసాయిరెడ్డి స్పష్టమైన ప్రకటన చేశారు. తాము మద్దతు ఇవ్వడం లేదని తేల్చి చెప్పారు. తెలుగుదేశం పార్టీకి సైతం మద్దతు ఇవ్వద్దని కోరారు. వైసీపీ ఆవిర్భావం నుంచి ముస్లింలు ఆ పార్టీకి అండగా నిలుస్తూ వచ్చారు. 2014, 2019 ఎన్నికల్లో ఏకపక్షంగా మద్దతు తెలిపారు. ఈ ఎన్నికల్లో మాత్రం యూటర్న్ తీసుకున్నారు. ఇప్పుడు కానీ వారికి వ్యతిరేకంగా వెళ్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని వైసీపీకి తెలుసు. అందుకే ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేసింది వైసిపి.అయితే ఇప్పుడు ఈ బిల్లు విషయంలో టిడిపి ఎలా వ్యవహరిస్తుందన్నది హాట్ టాపిక్. అందరి చూపు ఆ పార్టీ పైనే ఉంది. ఇప్పటికే ముస్లిం సంఘాల ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిశారు. బిల్లుకు మద్దతు ఇవ్వద్దని కోరారు. ఇటువంటి తరుణంలో చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. ఎప్పటికీ బలమైన మిత్రుడిగా బిజెపి చంద్రబాబును నమ్ముతోంది. అదే సమయంలో ఈ ఎన్నికల్లో ముస్లింలు చంద్రబాబుకు మద్దతు పలికారు. అందుకే చంద్రబాబు డిఫెన్స్ లో పడిపోయారు. జగన్ ఇప్పటికే నిర్ణయం తీసుకోవడంతో చంద్రబాబుపై ఒత్తిడి పెరుగుతోం ది. మరి ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

## మూసీ అభివృద్ధి పేరుతో జీవన విధ్వంసం

### మూసీ ప్రాజెక్టును అదానీ, మెగా కృష్ణారెడ్డికి అప్పగించే కుట్ర

### బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్

**హైదరాబాద్, నవంబర్ 9 ( వెలుతురు) :**



సీఎం రేవంత్ తీరుతో రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, మూసీ అభివృద్ధి పేరుతో జీవన విధ్వంసం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ ఆరోపించారు. శనివారం తెలంగాణ భవన్లో దాసోజు శ్రవణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ 40 ఏళ్లకు పైగా ప్రజా జీవితంలో ఉన్నారని ఉద్ఘాటించారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి పాచి కల్లు తాగిన వారి లెక్క మాట్లాడారని మండిపడ్డారు. పదవులను త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని తెలిపారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి మాదిరి గల్లీ రౌడీలు కూడా మాట్లాడరని చెప్పారు. కేసీఆర్ వయసుకు గౌరవం ఇవ్వకుండా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ బర్త్ డే విషెస్ చెప్పలేదని బాధతో మాట్లాడినట్లు ఉన్నారని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదని అన్నారు. సీఎం పదవి పోతుందని ఫ్రస్టేషన్లో రేవంత్ రెడ్డి ఉన్నారని దెప్పిపొడిచారు. మూసీ అభివృద్ధి చేయొద్దని కేటీఆర్, హరీష్ రావు ఎప్పుడైనా వద్దన్నారా అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టును అదానీ, మెగా కృష్ణారెడ్డికి అప్పగించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏమైనా గంజాయి తాగి మాట్లాడుతున్నారా అని విమర్శించారు. మూసీ అభివృద్ధికి డీపీఆర్ అడిగితే తప్పా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిట్టడానికే రేవంత్ రెడ్డి పాదయాత్ర పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఆంధ్రాకు అనుకూలంగా ఉన్నారని విమర్శలు చేశారు. కొరియాలో చింగే చాంగ్ నది విషయంలో అక్కడి ప్రధాని జైలుకు వెళ్లారని అన్నారు. మూసీ నది విషయంలో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్తారని చెప్పారు. రేవంత్ రెడ్డిపై సుమోటోగా కేసు పెట్టి జైల్లో పెట్టాలని అన్నారు. కోమటిరెడ్డికి బుద్ధి,జ్ఞానం లేదని మండిపడ్డారు. ఇరవైఏళ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నకోమటిరెడ్డి ఎన్నడైనా ఫ్లోరైడ్ బాధితులను ఆదుకున్నారా అని ప్రశ్నించారు. జలసాధన సమితి ధర్నాలో కోమటిరెడ్డి ఎప్పుడైనా పాల్గొన్నారా...? అని నిలదీశారు. కోమటిరెడ్డి తెలంగాణ కోసం దొంగ దీక్ష చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి సంకర జాతి భాష మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ భాష ఇది కాదని.. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి తెలుసుకుని మాట్లాడాలని అన్నారు. ఇలాగే మాట్లాడితే తాము చూస్తు ఊరుకోమని దాసోజు శ్రవణ్ హెచ్చరించారు.

# మద్యంపై 140 శాతం పన్ను..



**హైదరాబాద్, నవంబర్ 9 ( వెలుతురు ) :**
దేశవ్యాప్తంగా మద్యం సేల్స్ ఎలా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందుకే మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు విపరీతమైన పోటీ ఉంటుంది. కాసుల పంట ఉంటుంది కాబట్టే.. మద్యంను క్యాష్ చేసుకోవాలని ప్రతి రాష్ట్రం కూడా చూస్తుంది. ఇందుకోసం రాష్ట్రాలు తమకు నచ్చిన విధంగా పాలసీలను తయారుచేసుకుంటూ ఉంటాయి. అయితే ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ మద్యం ట్యాక్స్ టాప్ అని తెలుస్తోంది లెక్కలను బట్టి. అవును? తెలంగాణలో మద్యం ట్యాక్స్ దేశంలోనే అత్యధికం.. రాష్ట్రంలోని నాన్-డ్యూటీ పెయిడ్ లిక్కర్.. కేసులు గత రెండు సంవత్సరాల్లో 300% పెరిగాయి. ఈ పెరుగుదలకు ప్రధాన కారణం, రాష్ట్రంలో 140% నుండి 250% వరకు ఉండే అధిక పన్నులు. తెలంగాణలో లిక్కర్‌పై 70% వ్యాట్ స్థిరంగా ఉండగా, ఎక్సైజ్ డ్యూటీ 70% నుండి 120% వరకు ఉంటుంది. విదేశీ మద్యం విషయంలో, ఈ ఎక్సైజ్ సుంకం 150% వరకు పెరగవచ్చు. ఇది మొత్తం పన్నును 220% నుండి 250% వరకు పెంచుతుంది. దీంతో తెలంగాణలో రేట్లు అధికంగా ఉండటం చేత.. పక్క రాష్ట్రాల నుంచి మద్యం తరలిస్తూ.. పట్టుబడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం మద్యం విక్రయాల ద్వారా అధిక ఆదాయం సాధించాలనే ఉద్దేశంతో, ఇతర రాష్ట్రాల కంటే పన్ను రేట్లను భారీగా పెంచింది. ఇప్పుడున్న రేట్ల ప్రకారం, ప్రతి మద్యం బాటిల్‌పై పన్ను 140% నుండి 250% మధ్య పన్ను ఉంటుంది. ఈ విధమైన పన్నులు రాష్ట్రం అంతటా అమలులో ఉన్నాయి. దాంతో ప్రతి బాటిల్ ఖరీదు పెరుగుతోంది.మహారాష్ట్ర వంటి పక్క రాష్ట్రాల్లో అయితే 83% వరకే పన్ను ఉంది. కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాల్లో పన్ను రేట్లు 70% నుండి 80% మధ్య ఉంటాయి. ఆయా రాష్ట్రలతో పోల్చితే మన స్టేట్‌లో పన్ను బాగా ఎక్కువ. మహారాష్ట్రలో ఎక్సైజ్ డ్యూటీ మాత్రమే కాకుండా, పన్ను రేట్లు కూడా నియంత్రణలో ఉంటాయి. అంతేకాదు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో కూడా పన్ను రేట్లు తక్కువగా ఉండటం వల్ల, మద్యం కొనుగోలు ఆ రాష్ట్రాల్లో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటుంది.తెలంగాణలో మద్యం ధరలు అధికంగా ఉండడంతో, పక్క రాష్ట్రాల నుండి అక్రమ రవాణా జరగటం ప్రారంభమైంది. ఎక్కువ రేట్లు ఉండటం వల్ల మద్యం వినియోగదారులు కర్ణాటక లేదా ఆంధ్రప్రదేశ్ వంటి సరిహద్దు ప్రాంతాలకు వెళ్లి తక్కువ ధరలకు మద్యం కొనుగోలు చేస్తున్నారు. అలా మద్యం తరలిస్తూ దొరుకుతుండటంతో? రాష్ట్రంలో ఔఆఖఠ కేసులు పెరుగుతున్నాయి.పక్క రాష్ట్రాల నుంచి లిక్కర్ అక్రమ రవాణా.. తెలంగాణ ప్రభుత్వ ఆదాయంపై ప్రభావం చూపుతోంది. ప్రజలు ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తీసుకురావటం వల్ల, రాష్ట్రానికి తగినంత ఆదాయం అందడం లేదు. ఈ పరిస్థితులను చక్కదిద్దడానికి ప్రభుత్వం మద్యం ధరలపై సమీక్ష చేయడం అవసరం. లేని పరిస్థితుల్లో రాష్ట్ర ఆదాయ వనరులను ప్రభావం పడుతుంది.

## లక్నోకు వెళ్తున్న రైలుపై రాళ్ల దాడి


**లక్నో,నవంబర్ 9 ( వెలుతురు) :**
కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సెమీహైస్పీడ్ వందే భారత్ రైళ్లపై దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ నుంచి ఉత్తరప్రదేశ్ లక్నోకు వెళ్తున్న రైలుపై రాళ్ల దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ యువకుడిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. 22546 నంబర్ గల వందే భారత్ రైలు గురువారం లక్నోకు వెళ్తోంది.
ఈ క్రమంలో లక్సర్ మొరదాబాద్ రైల్వే సెక్షన్‌లోని ఖరంజా కుతుబ్‌పూర్ గ్రామ సమీపంలోకి రాగానే రైలుపై కొందరు రాళ్లు రువ్వారు. ఈ దాడిలో-6 కోచ్ కిటికీ అద్దానికి పగుళ్లు ఏర్పడ్డాయి. ఈ ఘటనతో రైల్లోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై లోకో పైలట్ మొరదాబాద్‌లోని కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. ఆర్‌పీఎఫ్‌కు చెందిన బృందం కుతుబ్‌పూర్ గ్రామానికి చేరుకొని ఘటనపై విచారణ చేపట్టింది. ఈ మేరకు 22 ఏళ్ల సల్మాన్ అనే యువకుడిని అరెస్ట్ చేసినట్లు అధికారులు శనివారం తెలిపారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో రాజకీయం

**సిమ్లా,, నవంబర్ 9 ( వెలుతురు) :**
హిమాచల్ ప్రదేశ్‌లో ప్రస్తుతం సమోసాలపై రాజకీయం జరుగుతున్నది. సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖ్ పాల్గొన్న సీఐడీ కార్యక్రమంలో ఆయన కోసం ఉంచిన సమోసాలు మాయమయ్యాయి. అవి ఆయన భద్రతా సిబ్బందికి చేరాయి. దీంతో సీఎం కేవలం టీతో సరిపెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో సమోసాల మాయం గందరగోళంపై సీఐడీ అంతర్గత దర్యాప్తు చేపట్టింది. కాగా, ఆ రాష్ట్రంలో ప్రతిపక్షమైన బీజేపీ ఈ సమోసా వివాదంపై మండిపడింది. సీఎం కోసం ఉంచిన సమోసాలు కాపాడలేని వారు ప్రజలను ఎలా కాపాడతారని విమర్శించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ సీఎం జైరాం ఠాకూర్ శుక్రవారం బీజేపీ నేతలు, కార్యకర్తలకు సమోసా పార్టీ ఇచ్చారు. సీఎం సుఖ్‌విందర్ సుఖ్‌ను ఎగతాళి చేసేందుకు ఈ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. బీజేపీ నేతలు సమోసాలను తింటూ వాటిని ఆస్వాదిస్తూ కబుర్లు చెప్పుకున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# కంచెలతో ఈశాన్యం శాంతించేనా

**న్యూఢిల్లీ, నవంబర్ 9 ( వెలుతురు) :**
భారత్, మయన్మార్ మధ్య స్వేచ్ఛా రవాణా వ్యవస్థ (ఎఫ్ఎంఆర్)ను రద్దు చేయాలని, మెరుగైన నిఘాకు వీలుగా 1640 కిలోమీటర్ల నిడివి గల సరిహద్దులో కంచె వేయాలని, గస్తీ మార్గం నిర్మించాలని కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ తీసుకున్న నిర్ణయం పట్ల తిరుగుబాటు సంస్థ నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ (ఐజాక్ ముయివా గ్రూప్) (ఎన్ఎస్‌సిఎన్ ఐఎం) సహా నాగా సంస్థలు, మిజో సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. అరుణాచల్‌ప్రదేశ్, అసోం, మణిపూర్ ముఖ్యమంత్రులు ఆ నిర్ణయాన్ని స్వాగతించారు. మిజోరామ్, నాగాలాండ్ ముఖ్యమంత్రులు రెండు దేశాల మధ్య సరిహద్దు పొడుగునా ముళ్ల కంచె వేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఆ రాష్ట్రాల్లో ఒక్క అసోం మాత్రమే మయన్మార్‌తో సరిహద్దును పంచుకోవడం లేదు. ఎటువంటి వీసా లేకుండా పరస్పర భూభాగంలోకి 16 కిమీ వరకు వెళ్లడానికి సరిహద్దువాసులను అనుమతిస్తున్న ఎఫ్ఎంఆర్ ఒప్పందాన్ని రద్దు చేయాలని మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ 2023 సెప్టెంబర్‌లో కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. 2023 మే 3 నుంచి మణిపూర్‌లో జాతుల మధ్య హింసాకాండ రెచ్చగొట్టడానికి తీవ్రవాదులు ఎఫ్ఎంఆర్‌ను దుర్వినియోగం చేస్తున్నారని మణిపూర్ సిఎం బీరేన్ సింగ్ వాదించారు. భారత్, మయన్మార్ మధ్య 1640 కిలోమీటర్ల నిడివి గల అంతర్జాతీయ సరిహద్దు పొడుగునా కంచె వేయడానికి, రోడ్లు నిర్మించడానికి కేంద్రం రూ. 31 వేల కోట్లు ఖర్చును ఆమోదించినట్లు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు.బీరేన్ సింగ్ వాదనతో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఏకీభవిస్తూ, భారత్‌మయన్మార్ సరిహద్దులో కంచె నిర్మాణం మణిపూర్‌లో హింసాకాండ కట్టడికి కేంద్రం అనుసరిస్తున్న వ్యూహాల్లో ఒకటి అని చెప్పారు. మణిపూర్‌లో జాతుల మధ్య హింసాకాండకు ప్రధాన కారణమైన సరిహద్దులో 30 కిలోమీటర్ల మేర కంచె పని పూర్తి అయిందని అమిత్ షా తెలియజేశారు. మణిపూర్, కేంద్ర హోమ్ శాఖ మంత్రి వాదనను సహేతుకమైన వ్యక్తులు అంగీకరించడం లేదు. స్వాతంత్ర్యం ముందు కాలం నుంచే ఎఫ్ఎంఆర్ అమలులో ఉన్నదని, ఈ ప్రాంతంలో వివిధ జాతి, వర్గాల మధ్య ఆ విధంగా భారీ స్థాయిలో హింసాకాండ చోటు చేసుకోలేదని వారు వాదిస్తున్నారు. మైతైలు కుకీల జాతుల ఘర్షణలు 2023 మేలో మాత్రమే మొదలై ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అందువల్ల మణిపూర్ సిఎం, కేంద్ర హోమ్ శాఖ మంత్రి ఆందోళనలు సరికాదన్నారు. ఎఫ్ఎంఆర్ రద్దుకు రెండు దేశాల మధ్య సరిహద్దుల పొడుగునా కంచె వేయడానికి తీసుకున్న నిర్ణయం మయన్మార్, ఆగ్నేయాసియాతో సన్నిహిత వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాల పెంపునకు 'పొరుగు దేశాలు



ముందు' విధానం, 'తూర్పు వైపు కార్యాచరణ' అన్న కేంద్ర ప్రభుత్వ ప్రకటిత సిద్ధాంతాలకు భిన్నమైనది.వలస పాలకుల సమయం నుంచి కూడా ఉనికిలో ఉన్న మయన్మార్‌తో మన సరిహద్దు రవాణా వ్యవస్థను కూడా కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తిరగతోడుతున్నట్లు అయింది. అది మన సన్నిహిత పొరుగు దేశంతో సరిహద్దును సీల్ చేసినట్లు అయింది. ఇప్పుడు మణిపూర్ మయన్మార్‌తో పంచుకుంటున్న 390 కిమీ సరిహద్దులో దాదాపు పది కిమీ మేర కంచె వేయడమైంది. మిజోరామ్ ప్రధాన విద్యార్థుల సంస్థ మిజో జిర్లాయ్ పావల్ (ఎంజ డ్‌పి) భారత్ మయన్మార్ సరిహద్దులో కంచె వేయాలన్న, స్వేచ్ఛా రవాణా వ్యవస్థను రద్దు చేయాలన్న కేంద్రం నిర్ణయం పట్ల ఐజాల్ నిరసన తెలియజేసింది. భారత్, మయన్మార్, బంగ్లాదేశ్ మధ్య బ్రిటిష్ వారు రూపొందించిన అంతర్జాతీయ సరిహద్దులు మిజో ప్రజలను, వారిని సంప్రదించకుండానే వేరు చేశాయని ఎంజడ్‌పి నాయకులు వాదించారు.ఎఫ్ఎంఆర్‌ని వినియోగించుకుంటూ భారత్‌లోకి అక్రమంగా వలస వచ్చేందుకు మయన్మార్‌లోని తమ బంధువులకు సాయం చేస్తున్నారని మణిపూర్ కుకీలపై ఆరోపణలు ఉన్నాయి. 'మయన్మార్‌కు చెందిన చిన్ కుకీ నార్కో ఉగ్రవాదులు' మణిపూర్‌లో హింసాకాండకు బాధ్యులని మైతైలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ మణిపూర్ సమైక్యత సమన్వయ కమిటీ (సిఒసిఒఎంఐ కొకొమి) ఆరోపించింది. మయన్మార్ నుంచి 'అక్రమ వలస' మైతైల సంస్కృతి, అస్తిత్వానికి ముప్పుగా పరిణమించిందని కొకొమి నేత ఒకరు ఆరోపించారు. కుకీలు మయన్మార్‌లోని 'డ్రగ్ లార్డ్' ప్రేరేపణతో మణిపూర్ కొండల్లో గంజాయి అక్రమంగా సాగు చేస్తున్నారని, ఆ డ్రగ్స్‌ను తక్కిన భారతానికి, ఇతర ఆగ్నేయాసియా దేశాలకు పంపుతున్నారని మైతైల సంస్థలు ఆరోపిస్తున్నాయి. కుకీ సమాజ సంస్థలు ఆ ఆరోపణలను గట్టిగా తిరస్కరించాయి. మణిపూర్‌లో అసోం తరహా ఎన్‌పిఆర్‌ను కోరడం ద్వారాను, భారత్‌లో కుకీల చరిత్రను చెరిపివేయడం ద్వారాను కుకీలు అందరినీ అక్రమ వలసదారులుగా చిత్రించేందుకు మైతైలు ప్రయత్నిస్తున్నారని కుకీలు ఆరోపించారు. భారత్‌లో, మయన్మార్‌లో నివసిస్తున్న గ్రేటర్ జో సమాజాలకు చెందిన ప్రజలను ఒకే సంస్థ కింద 'ఏకీకరణ చేయాలన్న' డిమాండ్‌ను జాతి భావనలను పంచుకునే మిజోలు, కుకీలు, హమర్‌లు తీవ్రతరం చేశారు. భారత్, మయన్మార్ రెండింటిలోనూ ఉన్న కుకీలు, మిజోలు, హమర్‌లు, మయన్మార్, బంగ్లాదేశ్‌కు చెందిన చిన్‌లు గ్రేటర్ జో సమాజంలో ఉన్నారు. బంగ్లాదేశ్ నుంచి సుమారు వెయ్యి మంది చిన్ కాందిశీకులకు మిజోరామ్ కూడా ఆశ్రయం కల్పించింది. 'తిరుగుబాటువాదులు', బంగ్లాదేశ్ భద్రత బలగాల మధ్య సంఘర్షణ అనంతరం వారు చిట్టగాంగ్ పర్వత శ్రేణులకు పారిపోయారు.శతాబ్దాల తరబడి సీమాంతర గిరిజన సమాజాల మధ్య సన్నిహిత సాంప్రదాయక, ఆచారగత, బంధుత్వ సంబంధాలు, వలస పాలన నాటి సరిహద్దుల కృత్రిమ, నిరంకుశ స్వభావాన్ని గుర్తిస్తూ ఎఫ్ఎంఆర్ రూపొందింది. బ్రిటిష్ వారు అసోం, మణిపూర్‌లను (మొదటి బర్మా యుద్ధం తరువాత బర్మీస్ కాన్‌బాంగ్ రాజవంశం నుంచి స్వాధీనం చేసుకున్న ఇతర ప్రాంతాలతో పాటు) తమ అధీనంలో తీసుకున్నప్పుడు 1826లో యండబో సంధి దరిమిలా భారత్, అప్పటి బర్మా మధ్య సరిహద్దులను బ్రిటన్ గీసినప్పటికీ సీమాంతర సంబంధాలను, విభజిత జాతివర్గాల మధ్య కదలికలను పరిమితం చేసే ఏ ప్రయత్నమైనా ఇబ్బందులు సృష్టిస్తుందని వారు భయపడ్డారు. మణిపూర్, నాగాలాండ్‌లో ఉండే ఎన్ఎస్‌సిఎన్ ఇజాక్‌ముయివా వర్గం సరిహద్దుకు రెండు వైపుల నివసించే నాగాలతో సంబంధం తెంచుతుందనే భావనతో కంచె ప్లాన్‌ను వ్యతిరేకించింది. అదే విధంగా మయన్మార్‌లో ఉండే ఖప్లాంగ్ యుంగ్ ఆంగ్ వర్గం కూడా కంచె నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నది. భారత్ మయన్మార్ సరిహద్దులో ముళ్ల కంచె ఏర్పాటును మిజోరామ్ ముఖ్యమంత్రి లాల్దుహోమా, నాగాలాండ్ ముఖ్యమంత్రి నైఫియు రియో కూడా వ్యతిరేకిస్తున్నారు. ఆ ప్లాన్ 'ఆమోదయోగ్యం కాదు' అని లాల్దుహోమా అన్నారు.మిజోరామ్, మయన్మార్‌లో నివసిస్తున్న జో సమాజం ప్రజలకు తమ మధ్య ఎటువంటి అడ్డంకీ లేకుండా నివసించే హక్కు ఉందని ఆయన ఉద్ఘాటించారు. భారత్ మయన్మార్ సరిహద్దులో కంచె వేయాలన్న, పొరుగు దేశంతో స్వేచ్ఛా రవాణా వ్యవస్థ (ఎఫ్ఎంఆర్) రద్దు చేయాలన్న కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మిజోరామ్ అసెంబ్లీ ఇటీవల ఒక తీర్మానం ఆమోదించింది.కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఆచరణాత్మకంగా ఆ సమస్యను పరిశీలించాలి. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా అది సంబంధితులు అందరినీ సంప్రదించి, విస్తృత స్థాయిలో ఏకాభిప్రాయంతో జరగాలి. నిరంకుశంగా నిర్ణయాన్ని రుద్దడం సంక్షోభాన్ని తీవ్రం చేస్తుంది. భౌగోళిక ప్రాంతాలను విభజించవచ్చు కానీ చారిత్రక జాతి అనుబంధం, వారి సంస్కృతి, సంప్రదాయాలను విభజించరాదన్నది దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం భారత్‌లో ఈ భాగంలోగల, మయన్మార్‌లో వారి పాలనలో నివసించే అన్ని జాతి వర్గాలను చర్చల్లో భాగస్వాములను చేయాలి.

# ట్రబుల్స్ షూట్స్ చేయలేక... ఒంటరిగా..

**కడప, నవంబర్ 9 ( వెలుతురు) :**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ పక్కా బిజినెస్ మ్యాన్. అంత వరకే. ఆయన రాజకీయాలు డీల్ చేయడంలో ఎంత వీక్ అనేది మొన్నటి ఎన్నికల్లోనే అర్థమయింది. ఇక ఫ్యామిలీని డీల్ చేయడంలోనూ అదే బలహీనత ఉందని కూడా నిన్నటితో పూర్తిగా స్పష్టమయింది. కన్న తల్లి జగన్ కు అడ్డం తిరగడంతోనే అర్థమ యింది. ఇటు రాజకీయంగా సరైన నిర్ణయాలు తీసుకోలేక అధికారా న్ని మళ్లీ చేజిక్కించుకోలేదు. అలాగే ఆయన కుటుంబాన్ని కూడా సరిగా డీల్ చేయలేక నలుగురిలో నవ్వుల పాలవుతున్నారు. ఆస్తుల వివాదం ఆయన ఇమేజ్ ను చాలా వరకూ డ్యామేజీ చేసిందనే చెప్పాలి. దానిని ఇంత వరకూ ఏ రాజకీయ నేత అయినా.. అం దులోనూ ముఖ్యమంత్రిగా మరోసారి బాధ్యతలను తీసుకోవాలని అనుకుంటున్న వారు చేయడం ఎంత వరకూ సబబన్న ప్రశ్నలు సహజంగానే తలెత్తుతున్నాయి. తల్లి విజయమ్మ కూడా జగన్ పక్షాన నిలవలేదంటే తప్పు జగన్ వైపు ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును చూసైనా రాజకీయాల్లో, కుటుంబ పరంగా ఎలా డీల్ చేయాలో తెలుసుకోలేకపోతే ఎలా? అని వైసీపీ సీనియర్ నేతలే ప్రశ్నిస్తున్నా రు. మన కళ్ల ఎదుటే చంద్రబాబు కుటుంబంలో ఉన్న ఎన్ని సమస్యలు తలెత్తినా ఎంత జాగ్రత్తగా డీల్ చేయగలిగారో ప్రతి ఒక్కరికీ తెలుసు. ఎన్టీఆర్ నుంచి ముఖ్యమంత్రి పదవిని తీసుకున్నట పుడు కూడా నందమూరి కుటుంబాన్ని మొత్తాన్ని ఒక తాటిపైకి తీసుకురాగలిగారు. పార్టీని తన చేతుల్లోకి తీసుకోవడంలో చంద్రబా బుకు దగ్గరుండి సహకరించింది నందమూరి, దగ్గుబాటి



కుటుంబాలే. ఇక ఆ తర్వాత ఆయనకు రాజకీయంగా తిరుగులేదు. మరోవైపు తన వారసుడు లోకేష్ తో నందమూరి బాలకృష్ణ కుమార్తెతో వివాహం చేసి మరీ గట్టి పర్చేశారు. ఇక ధోకా లేకుండా తనకు, రాజకీయాల్లో, ఆస్తుల విషయంలో తిరుగులేకుండా చేసుకోగలిగారు.కానీ జగన్ విషయంలో ఏమైంది. అన్నింటికీ పూర్తి విరుద్ధం. ఒకసారి ముఖ్యమం త్రి అయిన తర్వాత తాడేపల్లి క్యాంప్ కార్యాలయం గడప దాటకుండా గడిపేశారు. కార్యకర్తలను దూరం చేసుకున్నారు. వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలకు పూర్తి స్థాయి అధికారాలు ఇవ్వకుండా నియంతలా వ్యవహరించారు. కేవలం సంక్షేమ పథకాలను నమ్ముకుని నట్టేట మునిగారు. ఎమ్మెల్యేలను, మంత్రులను నియోజకవర్గాలను మార్చి భంగపడ్డారు. ఎన్నికల్లో హామీలు ఇవ్వకుండా అధికారాన్ని చేజేతులా కోల్పోయారు. పింఛను కూడా పెంచనని చెప్పి ఓట్లను తనకు కాకుండా చేసుకున్నారు. ఎలాంటి హామీలు ఇవ్వకుండా కేవలం తన బటన్ నొక్కడమే తనకు మరోసారి విజయం తెచ్చిపెడుతుందని గుడ్డిగా నమ్మారు. అదే చివరకు కొంపముంచింది. ఇప్పటికీ మద్యం, ఇసుక విషయాల్లో తన స్టాండ్ మార్చుకోలేదంటే మూర్ఖత్వమని భావించాలా? డీల్ చేయడం తెలియదని అనుకోవాలా? అనేది వైసీపీ నేతలకే తెలియడం లేదు.ఇక కుటుంబంలో సమస్యను సీరియస్ గా తీసుకోవాల్సిన జగన్ లైట్ గా తీసుకున్నారు. తన చెల్లెలు వైఎస్ షర్మిలను దూరం చేసుకున్నారు. రాహుల్ గాంధీని చూశారుగా.. తన సోదరి ప్రియాంకకు వాయనాడ్ స్థానంలో అభ్యర్థి గా ప్రకటించారు. చంద్రబాబు బాలకృష్ణను ఎమ్మెల్యేగా చేశారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా తన సోదరుడు నాడు వైఎస్ వివేకానందరెడ్డిని ఎంపీగా, ఎమ్మెల్యేగా చేశారు. ఇన్నీ తెలిసినా షర్మిలను దూరం పెట్టారు. చివరకు ఆస్తుల వివాదాన్ని కూడా కొని తెచ్చుకున్నారు. కనీసం ఆస్తుల వివాదాన్ని అయినా పట్టుకుని లాగకుండా.. పట్టు విడుపులు ప్రదర్శించి ఉంటే కొంత వరకూ రాజకీయంగా ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడు తనంతట తానే ప్రత్యర్థులకు అవకాశం ఇచ్చినట్లయింది. అంటే ఎంతమందిని చూసైనా జగన్ నేర్చుకోరా? జగన్ కు తెలియదని కాదు. తెలిసీ తప్పటడుగులు వేస్తున్నారంటే.. డీల్ చేయడం రాదని అనుకోవా లా? లేక నేనింతేనంటూ మొండితనంతో ముందుకు వెళ్లాలనుకుం టున్నారా? అన్నది మాత్రం ఆయనకే తెలియాలి. జగన్ ను ఆ దేవుడే రాజకీయంగా కాపాడాలి అంటున్నారు వైసీపీ నేతలు. జగన్ ఇప్పుడు కుటుంబంలోనూ ఒంటరి వాడయ్యాడు.

## మాజీ మంత్రి హరీష్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన మొగడం పల్లి పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి...



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 09:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా ఇటీవలే నియమితులైన సంజీవ రెడ్డి, జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ పెంటా రెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు లతో కలిసి శనివారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్బంగా వారు సంజీవ్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా మండలంలో పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు రాజశేఖర్, పర్వేజ్ ,చిన్న రెడ్డి, కరణ్ రాజ్, జహీరాబాద్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరూ రాథోడ్, ఓంకార్ రెడ్డి, నయీం, రాథోడ్ భీమ్ రావు నాయక్, సంజు పవార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 09:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని పస్తాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ ప్రతప్ రెడ్డి కుమారుడు పట్టణ కాంగ్రెస్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎస్వి కల్యాణ మండపం ఆవరణలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా పస్తాపూర్ వార్డుకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున శాలువలు కప్పి సత్కరిస్తూ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణ మాజీ కౌన్సిలర్ స్వర్గీయ ఖాజా లష్కర్ కుమారుడు మొహమ్మద్ మొయిజుద్దీన్ తన తరగతి సహచర మిత్రుడు శుక్లవర్ధన్ రెడ్డికి శాలువ కప్పి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు ఆయుష్షు ఆరోగ్యాలతో ఉంటూ రాజకీయంగా ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. భవిషత్తులో అందరి సహకారంతో మరిన్ని సేవ కార్యక్రమలు చేస్తానని పట్టణ కాంగ్రెస్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మొయిజుద్దీన్ లష్కర్, సీనియర్ పాత్రికేయులు తయ్యబ్ అలీ, నాయకులు యోహాన్, రాజేష్, మోహన్, జర్నలిస్ట్ అబ్దుల్లా సిద్దిఖీ, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధి కృషిస్తాం ఎమ్మెల్యే సంజీవరెడ్డి





**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 09 :**
నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని వర్గాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ సాయి కుమార్ లు అన్నారు. ఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం సుల్తానాబాద్ లోని నల్లవాగు ప్రాజెక్టులో, శంకరంపేట మండలంలోని చౌదరి చెరువులో శనివారం చేప పిల్లలను విడుదల చేసి అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేసిన ప్రెస్మెంట్ లో పాల్గొని మాట్లాడారు. మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని బోచ్చ, రౌట,కట్ల,రోహు,బంగారు తీగ అనే రకాల చేప పిల్లలను వివిధ చెరువులలో వదిలినట్లు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఏ ఒక వర్గాన్ని ఆర్థికంగా ఆదుకోలేదని, చెరువుల పండుగల పేరట, మత్స్యకారులను అభివృద్ధి చేస్తామని చెప్పి కాలయాపన చేసిందని అన్నారు.మత్స్యకారుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను సరఫరా చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం సభ్యులు, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల ధర్నాకు మద్దతు తెలిపిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు..




**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 09:**
పెండింగ్ లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిర్వహిస్తున్న ధర్నాకు శనివారం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ధర్నా శిబిరానికి వెళ్లి వారికి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు నామ రవి కిరణ్, బండి మోహన్ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికుల 11 నెలల పిఎఫ్ డబ్బులు, 6 నెలల ఈఎస్ఐ డబ్బులను మున్సిపల్ అధికారులు వారి అకౌంట్లో జమ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కొన్ని రోజులుగా మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ధర్నా నిర్వహిస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించకుండా దున్నపోతు మీద వర్షం పడ్డట్లు వ్యవహరిస్తున్నారు అని అన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కార్మికుల సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్య పరిష్కారమయ్యేంతవరకు బి.ఆర్.ఎస్ పార్టీ కార్మికులకు అండగా ఉంటుందని తెలియజేశారు. గతంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులకు జీతాలు పెంచి కంటికి రెప్పలా కాపాడుకొన్నారని అన్నారు. ప్రజా పాలన అని చెప్పి అధికారం చేపట్టి కాంగ్రెస్ పార్టీ కనీసం కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సంయుక్త కార్యదర్శి మహిపాల్, బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగం ఇన్చార్జ్ రాకేష్, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ అలీ, బి.ఆర్.ఎస్ నాయకులు శివప్ప, గణేష్, అలీ , వహీద్, కనుకుంట్ల శ్రీకాంత్, వడ్డే నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనపై మీ వైఖరేంటి

### మీరు దేశంలో దీనిని చేపడతారా లేదా

### ఎంపి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం సవాల్

**హైదరాబాద్,నవంబర్9 వెలుతురు:**
కులగణనపై మీ అభిప్రాయం ఏమిటో స్పష్టంగా చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బిజెపిని డిమాండ్ చేసింది. బిసిల పట్ల మీ వైఖరేంటో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కుల గణనకు బీజేపీ అనుకూలమా కాదా అన్నది ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తారా లేదా అని నిలదీశారు. తెలంగాణలో కులగణన సర్వేపై లక్ష్మణ్ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించారు. శనివారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల కోసం కులగణన జరుపుతున్నామని బీజేపీ నేతలు అంటున్నారని అన్నారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును పూసిందని ఆరోపించారు. లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 'బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే హేమంత్ సోరేన్‌ను అరెస్ట్ చేశారు. వీపీ సింగ్ రిజర్వేషన్లు తెస్తే కమండలం పేరు మీద పదవి నుంచి తప్పించారు. బలహీన వర్గాలకు చెందిన మోదీ బీసీల కోసం పదేళ్లలో ఏమైనా చేశారా చెప్పాలి. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీ అధ్యక్షుడిని తీసేశారు. సివిల్ సొసైటీలో అందరి అభిప్రాయం తీసుకుని కులగణన చేస్తున్నాం. కులగణనకు అడ్డం పడటానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వం ఏ డాక్యుమెంట్ అడగట్లేదు. సమాచారాన్ని ప్రభుత్వం



గోప్యంగా ఉంచుతుంది. బీఆర్ఎస్ సర్వే చేపట్టలేకపోయింది. మేము చేస్తున్నాం సహకరించండి. మూసీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేస్తున్నారు. మీరు చేయలేని ప్రక్షాళన మేము చేస్తున్నాం సహకరించాలి.. వీలయితే సపోర్ట్ చేయాలి' అని మంత్రి పొన్నం ప్రబాకర్ అన్నారు. 'మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ అన్నట్లు కులగొట్టిన ప్రాంతాలకు వస్తాం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు, వారిచ్చిన గ్యారంటీలు ఏమయ్యాయి. ముందుగా చెప్పాలి. కిషన్ రెడ్డి ఏవిధంగా హైదరాబాద్‌కు ఉపయోగపడుతున్నారో టవర్ సర్కిల్ దగ్గర చర్చకు సిద్ధమా అంటే సప్పుడు చేయలేదు. జైలు కట్టినం కేసీఆర్ కుటుంబం అంతా జైలుకే అని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్‌ని పామ్‌హౌస్ కేసులో ఎందుకు అరెస్ట్ చేయట్లేదని బండి సంజయ్ అంటున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని మేము అరెస్ట్ చేయం. కేటీఆర్ , కేసీఆర్, హరీష్ రావులను అరెస్ట్ చేస్తామని మేము అనలేదు. పదేళ్లు అధికారంలో ఉండి ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ పట్టింది మీరు కాదా. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాబోయే పార్లమెంట్ సెషన్‌లో ఢిల్లీకి వెళ్లి కోట్లాడతాం. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండక పోతే మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

## ధాన్యం కేంద్రాల్లోనే మొలకలొస్తుంటే సీఎంకు సిగ్గులేదా..?

### రైతులపై రేవంత్‌ది బస్మాసుర హస్తం

### రైతులంటే ఎందుకంతా చులకన..?

### వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**భువనగిరి, నవంబర్ 9 వెలుతురు:**
25 రోజులుగా వరి కొనుగోలు కేంద్రాల వద్దనే ఉండటంతో అక్కడే వాటికి మొలకలొస్తున్నాయని, వాటిని చూసైనా సీఎం రేవంత్‌కు సిగ్గు అనిపించడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ౦తులపై కాంగ్రెస్ బస్మాసుర హస్తంగా మారిందన్నారు. యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంతోపాటు రేవన్నపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 20 రోజులైనా కాంగ్రెస్ సర్కారు ధాన్యం కొంటలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేశారు. అయితే స్విచ్ ఆఫ్ రావడంతో అడిషనల్ కలెక్టర్‌తో మాట్లాడారు.



కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ట్రాన్స్?పోర్టు, బస్తాలు, బస్తా సుతిల్?, హమాలీ చార్జీలు ఇలా మొత్తం కేంద్రమే రాష్ట్రానికి చెల్లిస్తుందన్నారు. సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ సహా ఐకేపీ వారికి కూడా కేంద్రమే కమిషన్ ఇస్తున్నదని, రాష్ట్ర సర్కారు కొనుగోళ్ల కోసం ఒకవేళ బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటే దాని వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తుందని తెలిపారు. రైతుల ధాన్యం కొనడంలో రాష్ట్ర సర్కారుకు వచ్చిన ఇబ్బంది ఏంటి?' అని నిలదీశారు. స్థానిక అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులంటే అంత చులకనా.. అంత నిర్లక్ష్యమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వస్తే అందరు పరిగెత్తుతారు.. ఇదేనా రైతంటే ఈ ప్రభుత్వానికి గౌరవం అంటూ ఫైరయ్యారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. ప్రభుత్వం ధాన్యం కాంటా చేయకపోవడంతో దళారులు తక్కువ ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారని విమర్శించారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఏంటని అధికారులను నిలదీశారు. ధాన్యం దళారుల పాల్జేసుకుని నష్టపోవడమే రైతులకు దిక్కా అంటూ మండలించారు.

### మాజీ సిఎం కెసిఆర్‌పై

## అనుచిత విమర్శలు తగవు

### సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్9 వెలుతురు:**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్‌ను దుర్భాషలాడటమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఒక సీఎం ప్రతిరోజూ బజారు భాష మాట్లాడటం సిగ్గు చేటు అని విమర్శించారు. ముఖ్యమంత్రి స్థాయిని రేవంత్ రెడ్డి దిగజారుస్తున్నాడని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్‌చేశారు. కాంగ్రెస్ నేతల మాదిరిగా బూతులు మాట్లాడి తమ స్థాయిని దిగజార్చుకోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి చల్లగుండాలని బీజేపీ కేంద్ర సహాయమంత్రి రోజూ సహకరిస్తూ తాపత్రయ పడుతున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఒకరిద్దరు బీజేపీ నేతలు మినహా అందరూ ఊడిగం చేస్తున్న విషయం రోజూ కళ్ల ముందు కనిపిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీల అమలుపై నిలదీయకుండా, కాంగ్రెస్ పార్టీకి కష్టం రాకుండా బీజేపీ కాపాడుతున్నదని విమర్శించారు. పత్తికి మద్దతు ధర కోసం, వరి ధాన్యానికి రూ.500




బోనస్ కోసం బీజేపీ నేతలు, 8 మంది ఎంపీలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. ప్రతిపక్షంగా ప్రజల తరఫున నిలదీస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడతామంటే నోరు మూసుకుని కూర్చునేది లేదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. నిందలు మీరే వేసి, కేసులు మీరే పెట్టి, శిక్షలు మీరే వేస్తారా అని మండిపడ్డారు. ఈ దేశంలో రాజ్యాంగం, న్యాయవ్యవస్థ చనిపోయిందా అని ప్రశ్నించారు. తమకు అధికారాన్ని శాశ్వతంగా ఇచ్చినట్లు, బీఆర్ఎస్‌ను శాశ్వతంగా ఓడించినట్లు కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ కట్టించిన ఆలయాన్నే రేవంత్ రెడ్డి దర్శించుకున్నారని అన్నారు. ఇంకా వెయ్యి ఏండ్లయినా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం కేసీఆర్‌ను గుర్తుచేస్తూనే ఉంటుందని తెలిపారు. ప్రజల కోసం నిత్యం పాటుపడే వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. అలాంటి కేసీఆర్‌ను దుర్భాషలాడటమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.ఒక ముఖ్యమంత్రి అయ్యి ఉండి ప్రతిరోజూ బజారు భాష మాట్లాడటం సిగ్గు చేటు అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థాయిని రేవంత్ రెడ్డి దిగజారుస్తున్నాడని విమర్శించారు.పాలమూరు బిడ్డవై ఉండి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను 11 నెలలుగా పడావుగా పెట్టావని రేవంత్ రెడ్డిపై నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ఒక్క రోజు కూడా దానిని సందర్శించడం, సమీక్ష చేయడం చేయలేదని విమర్శించారు. నిజంగా చర్యలు తీసుకొని ఉంటే ఈ పాటికి జలాశయాలలో నీళ్లు నింపుకునే అవకాశం ఉండేదన్నారు. 90 శాతం పూర్తయిన ప్రాజెక్టు పనులను కొనసాగించకపోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కృష్ణా జలాలను తరలించుకు పోవడానికి రాయలసీమ ఎత్తిపోతలతో ఏపీ వేసిన ఎత్తుగడలను అడ్డుకున్నామని తెలిపారు. జగన్ మొదలు పెట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడానికి చంద్రబాబు రాత్రింబవళ్లు పనిచేయిస్తున్నారని నిరంజన్ రెడ్డి తెలిపారు. జగన్ మొదలు పెట్టాడని దానిని ఆపలేదని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ మోసాలను తెలంగాణ సమాజం గ్రహిస్తున్నదని నిరంజన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి చూపాలని అన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి అందజేసిన రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి...



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 09:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం బిలాల్ పూర్ గ్రామానికి చెందిన అక్కం బీరప్ప తండ్రి అక్కం మానయ్య లీవర్ సమస్య రావడంతో నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. చికిత్స నిమిత్తం (2 లక్షల)రూపాయలు ఖర్చు వస్తుందని వైద్యులు తెలుపడంతో బాధితుడికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డిని సంప్రదించగా తక్షణమే వారు స్పందించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహా, రోడ్లు & భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిల సహకారంతో బాధితుడు అక్కం.బీరప్ప తండ్రి మానయ్యకి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2 లక్షల రూపాయల ఎల్ ఓ సి ని బాధితుని కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ & ఎన్ ఎస్ యూ ఐ నాయకులు మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైతుల మహాధర్నా లో పాల్గొన ఎమ్మెల్యే మాణిక్ రావు..



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 08:**
ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, నర్సాపూర్ నియోజకవర్గం శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి అధ్వర్యంలో శనివారం కొల్చారంలో రైతుల మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే పకడ్బందీగా జరగాలి

### - జడ్పి సిఈఓ జానకి రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 09:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సామాజిక సర్వేపై నిర్లక్ష్యం చేయకుండా సర్వే పక్కగా చేపట్టాలని సంగారెడ్డి సీఈఓ జానకి రెడ్డి సూచించారు. శనివారం నాడు నియోజకవర్గ ప్రత్యేక అధికారి జానకి రెడ్డి, జహీరాబాద్ మండల ప్రత్యేక అధికారి భిక్షపతి, మండల ఎంపీడీఓ మహేందర్ రెడ్డితో కలిసి మండలంలోని ఉగ్గేల్లి గ్రామంలో సమగ్ర బీసీ కులగణన సర్వేను ప్రారంభించారు. అనంతరం ఆర్థిక, సామాజిక సర్వేను పరిశీలించారు. సర్వే గురించి మండల అధికారులతో మాట్లాడి పలు వివరాలు తెలుసుకొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జహీరాబాద్ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి, జహీరాబాద్ మండల ఎంపీడీవో మహేందర్ రెడ్డి, సర్వే సూపర్‌వైజర్‌లు, రెవెన్యూ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హోంమంత్రిగా ఉన్నా ఆగని దారుణాలు

### మండిపడ్డ మాజీమంత్రి రోజా

**చిత్తూరు,నవంబర్9( వెలుతురు):**
చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఆడవారిని వేధించడం అలవాటని, వ్యక్తిత్వ హననంలో చంద్రబాబు సిద్ధహస్తుడని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా ఆరోపించారు. శనివారం ఆమె నగరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏపీలో వైఎస్ జగన్, వైసీపీ నాయకులపై దారుణంగా పోస్టులు పెడుతున్న టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. వైసీపీ నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెడుతున్నారని విమర్శించారు. ఆడపిల్లలకు, మహిళలకు కూటమి ప్రభుత్వం లో రక్షణ లేకుండా పోయిందని దుయ్యబట్టారు. మహిళ హోంమంత్రిగా ఉన్నప్పటికీ రక్షణ లేకుండా పోయిందని, అత్యాచారాలు, దాడులు జరుగుతుంటే ఆమె ఏం చేస్తున్నారని నిలదీశారు. ఆమెకు మహిళలంటే ప్రేమ, గౌరవం లేదని పేర్కొన్నారు. విశాఖలో మంత్రి అనిత నివాసానికి సమీపంలో గంజాయి సాగు చేయడం సిగ్గు చేటని అన్నారు. మంత్రుల మాటలు కోటలు దాటుతున్నాయి. చేతలు గడప దాటడం లేదని అన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**సర్వే షెడ్యూల్ పై ముందస్తు ప్రచారం చేయాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిప్యూటీ సీఎం**






**పెద్దపల్లి, వెలుతురు,నవంబర్ -09:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభోత్సవం సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర సిఎస్ శాంతి కుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే నిర్వహణకు హౌస్ లిస్టింగ్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్లు విజయవంతంగా పూర్తి చేసినందుకు అధికార యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. హౌస్ లిస్టింగ్ కార్యక్రమంలో వచ్చిన ఇండ్ల సంఖ్య ఆధారంగా ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్, 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్ వైజర్ లను నియమించుకొని సర్వే చేపడుతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. 15 రోజుల పాటు నిరాటంకంగా సర్వే చేయాలని, ఒక కుటుంబాన్ని కూడా వదలకుండా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. సర్వే షెడ్యూల్ సంబంధించి ముందస్తుగా గ్రామాలలో వార్డులలో సమాచారం అందించాలని, ఏ సమయంలో సర్వే బృందాలు ఇండ్లకు వస్తాయో విస్తృతంగా ప్రచారం చేయాలని, సర్వే సమయంలో కుటుంబ సభ్యులు ఇంటి వద్ద అందుబాటులో ఉండే విధంగా ముందస్తు సమాచారం అందించాలని డిప్యూటీ సీఎం సూచించారు. సర్వే సమయంలో ఇంటి వద్ద కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు వివరాలు రేషన్ కార్డ్ పట్టా పాస్ పుస్తకాల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని డిప్యూటీ సీఎం ప్రజలను కోరారు. రాష్ట్రంలోని వివిధ వర్గాల ఆర్థిక సామాజిక స్థితిగతులను తెలుసుకొని వారిని వృద్ధిలోకి తీసుకువచ్చేందుకు సరైన పథకాల రూపకల్పన కోసం సమాచార సేకరణకు మాత్రమే ఈ సర్వే నిర్వహిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. సర్వే నిర్వహణ సమయంలో ప్రజలు ఎక్కడైనా ఎందుకు సమాచారం సేకరిస్తున్నారని అడిగితే అధికారులు వివరించాలని, ఈ సర్వే కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలకు కోత విధించడం ఉండదని తెలియజేయాలని, ప్రజల అపోహలను దూరం చేసి సంపూర్ణ వివరాలు సేకరించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హౌస్ లిస్టింగ్ పూర్తయినందున నేటి నుంచి ఇంటింటికి తిరుగుతూ సర్వే ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ చేసిన సర్వేలో కనీసం 10 శాతం మేర ఇండ్లను సూపర్ వైజర్ క్రాస్ చెక్ చేసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. సర్వే వివరాలను ప్రతిరోజు ఎన్యుమరేటర్ల మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల వద్ద అప్పగించాలని తెలిపారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని , ఎప్పటికప్పుడు ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు విజయవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య ,సురేష్ , జిల్లా పరిషత్ సీఈఓ, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాశ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వశ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ ను సన్మానించిన చిన్ననాటి మిత్రులు.



**కాల్వ శ్రీరాంపూర్, వెలుతురు, నవంబర్ 9:** ఈ పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపెట్ గ్రామంలో నూతనంగా కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన చిన్ననాటి మిత్రులు రామిడి తిరుపతి రెడ్డి ని వారి స్వగృహంలో సన్మానించిన మిత్రులు సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ వావిలాల ఖాదీ ప్రతిస్టాన్ సూపరెండేంట్ నాగమల్ల శ్రీనివాస్ బోయిని నర్సయ్య పాల్గొని ఘనాంగా సన్మానించారు. ఈ సందర్భముగా మిత్రులు మాట్లాడుతు గ్రామ సర్పంచ్ గా ప్రజా సేవచేసి పదోన్నతు పోంది మార్కెట్ చైర్మన్ గా రైతుల పక్షాన సేవచేసే అవకాశం రావటం సంతోషకరమైన విషయమని మిత్రులు అభినదించారు అలాగే భవిష్యత్ లో మరింత సేవలు అందించటానికి ముందుకు పోవాలని మిత్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజేశ్వరరావు చేతుల్లో నలిగిపోతున్న మొఘల్ పాండ్

**భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాని వేడుకున్న భూనిర్వాసులు.**




**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 9:** పోలంపల్లి రాజేశ్వర్ రావుదొర చేతుల్లో నలిగిపోతున్న మొఘల్ పాడ్, భూనిర్వసితులకు న్యాయం చేయండని ప్రభుత్వాన్ని బాధితులు వేడుకుంటున్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లోశనివారం,ఏర్పాటు చేసినవిలేఖరుల సమావేశంలో,ఎన్టీపీసీ యాష్,ప్లాంట్,కింద భూములను కోల్పోయిన,మొఘల్ పాడుభూనిర్వాసిత భాదితులు మాట్లాడుతూ 1982 లోఎన్టీపీసీయాష్, ప్లాంట్ కింద మొఘల్ పాడుగ్రామంలోని73 మంది రైతులు 600 వందల ఎకరాల భూమినికోల్పోవడం జరిగిందని,మరో600 వందలఎకరాల మిగులుభూమిని కూడా పోలంపల్లి రాజేశ్వర్,రావుతన అధీనంలో ఉంచుకొని కోర్టుకువెళ్లితమకు ఒక్కరూపాయి నష్టపరిహారం ఇవ్వకుండా అడ్డుపుతున్నారని ఆరోపించారు. ధన భలంతో న్యాయవాదులను అడ్డుపెట్టుకొని కేసును బెంచిమీదకు కూడా రాకుండా రాజేశ్వర్ రావు మొఘల్ పాడు,రైతుల భతుకులతో ఆడుకుంటున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి,ఎన్టీపీసీ యాష్ ప్లాంట్, కింద కోల్పోయిన600 ఎకరాల నష్టపరిహారం తో పాటు మిగిలిన 600ఎకరాల భూమిని 73 మంది రైతులకు చెందేలా చూడాలని కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో మొఘల్ పాడు గ్రామ భూనిర్వసిత రైతులు చిలుకశ్రీనివాస్,పెంచికల రవీందర్,దువ్వాసి నారాయణ,నామల శ్రీనివాస్,నామల మల్లేష్,పొరండ్ల చిన్నయ్య,నామల రాజయ్య, పాల్గొన్నారు.

# సిమెంట్ కర్మాగారం కార్మికులకు మెరుగైన బోనస్ చెల్లించాలి

**డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష,**

**గోదావరిఖని ,వెలుతురు ,నవంబర్ ,9:** బసంతనగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం కార్మికులకు మెరుగైన బోనస్, చెల్లించాలని డిమాండ్ చేస్తూ సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి, ఆధ్వర్యంలోఫ్యాక్టరీఎదుట కార్మికులురిలే నిరాహారదీక్ష చేపట్టారు. గతేడాది పర్మినెంట్ కార్మికులకు దీపావళిబోనస్ రూ.46,800 చెల్లించిన యాజమాన్యం ఇప్పుడి వరకు కార్మికులకు ఎలాంటి హామీ ఇవ్వలేదన్నారు. ఇదేవిషయంపై యాజమాన్యంతో రెండు రోజులుగా చర్చలు జరుగుతున్నా ఎలాంటిప్రయోజనం లేకుండాపోయిందని నాయకులు అన్నారు. గతంలో కర్ణాటకలోని వాసవి దత్తాసిమెంట్ కంపెనీ కార్మికులతో సమానంగాబోనస్ చెల్లించేవారని తెలిపారు. కర్ణాటకలో ఇప్పటికేబోనస్ చెల్లించారన్నారు. యాజమాన్యం ఇచ్చిన రెండురోజుల గడువు లోపుబోనస్ చెల్లించకపోతే, పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని నాయకులు హెచ్చరించారు.

# మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో చోరీ

**అపహరణకు గురైన సెల్‌ఫోన్**

**హైదరాబాద్,నవంబర్9( వెలుతురు):** మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో దొంగలు బీభత్సం సృష్టించారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిశ్రీధర్ బాబు ఉంటున్నారు. దీపావళి రోజున సెల్‌ఫోన్ చోరీకి గురైనట్లు గుర్తించారు. కాగా ఈ సంఘటనపై వెంటనే శ్రీధర్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన సెల్‌ఫోన్ వెతికి పెట్టాలని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. మంత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి దగ్గరలో ఉండే సీసీ కెమెరాలను పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు. అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ చోరీ విషయం బయటకు రావడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. మంత్రికే రక్షణ లేకపోతే తమ పరిస్థితి ఏంటని పోలీసులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే నెల రోజుల క్రితం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. తాజాగా మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో చోరీ జరగడంతో చర్చనీయాంశంగా మారింది.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ కలకలం రేపింది. ఇంటి వాచ్‌మన్ తన స్నేహితుడితో కలసి దొంగతనానికి పాల్పడి పారిపోగా.. పశ్చిమ బెంగాల్‌లో వారిని పట్టుకున్నారు.

# నాలను కబ్జా చేసి నిర్మించిన సిరి ఫంక్షన్ హాల్

**మూలంగా నీట మునిగిన ప్రజల ఇండ్లు**

**నాలను కూల్చిన మున్సిపల్ అధికారులు**

**46వ డివిజన్, కాంగ్రెస్ నాయకుడు ఎల్లయ్య**



**గోదావరిఖని,వెలుతురు, నవంబర్ 9:** నాలనుకబ్జాచేసి నిర్మించిన సిరిఫంక్షన్, హాల్ మూలంగా 46వ డివిజన్ ప్రజల ఇండ్లు నీటిలో మునుగు తున్నందునే మున్సిపల్ అధికారులు నాలను ఆక్రమించిన నిర్మాణాలను కూల్చడం జరిగిందని, కాంగ్రెస్ నాయకుడు, ఆ డివిజన్ కార్పొరేటర్ భర్తపాతిపెల్లి ఎల్లయ్య, తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలోకాంగ్రెస్ నాయకులుగట్ల రమేష్‌తో కలిసి మాట్లాడుతూ నాలను కబ్జాచేసిన సిరిఫంక్షన్ హాల్,కు3సార్లు మున్సిపల్ అధికారులు నోటీసులు పంపడం జరిగిందని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కబ్జాకు గురైన నాలపై సిరి ఫంక్షన్ హాల్ యజమాని పెంట రాజేష్‌కు, వర్షపు నీటితో నీటమునిగిన ఇళ్ళ ప్రజలు పంచాయితీ నడుస్తూనే ఉందని అన్నారు. పెంటరాజేష్, తన బామ్మర్ది ఎమ్మెల్యేగా ఉన్నాడని దురుసుగా ప్రవర్తించడం మూలంగానే కబ్జాకు గురైన నాలతో పాటు పర్మిషన్, లేని కారణంగా ఫంక్షన్ హాల్ షెడ్డుకూడా కూల్చివేతలకు గురైందని తెలిపారు. తనడివిజన్, ప్రజల కోసంనాలను పూర్తి స్థాయిలో వినియోగంలో కితీసుకు రావడం కోసం తన పోరాటం అని వెల్లడించారు. కబ్జా కోరులైన పెంటరాజేష్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌లు సింగరేణి స్థలంలో ఉన్న జాగృతి లైబ్రరీని విశ్వంఫంక్షన్ హాల్‌గా ఒకరు, స్కూల్ స్థలాన్ని గణేష్ ఫంక్షన్ హాల్, మరొకరు, మార్చుకున్నారని ఆరోపించారు. కోరుకంటి చందర్‌ను ఎమ్మెల్యే చేయాలని తనడబ్బులు ఖర్చు పెట్టుకొని, గెలుపును భుజాలపై వేసుకుని పనిచేసి ఎమ్మెల్యేను చేస్తేగెలిచిన తర్వాత తనకు50లక్షల పనుల కాంట్రాక్టు బిల్లులురాకుండా చేశారని, తన డివిజన్‌ను ముక్కలుగాచేసి, మహిళా రిజర్వేషన్ చేయడమే కాకుండా తనకు రాజకీయ జీవితం లేకుండా చేయాలని చూసారని ఆరోపించారు. తనకు రుచైర్మన్, ఇస్తామని కేసీఆర్, కేటిఆర్ సభా వేదికగా ప్రకటిస్తే చందర్, వారికాళ్లపై పడి అది కూడా రాకుండా అడ్డుపడ్డారని ఆవేశంతో ఊగి పోయారు. రామగుండంనుఒక వ్యాపారకేంద్రంగా, మెడికల్, హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రస్తుత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, చేస్తున్న ప్రయత్నాలకు మాజీ ఎమ్మెల్యే అడ్డుపడాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలు పట్టను మాజీ ఎమ్మెల్యే తన భావకళ్ళలో ఆనందం కోసం మాత్రం మున్సిపల్ కార్యాలయంలో ధర్నాకు పూనుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్, ముస్తఫా, కౌటం సతీష్, ఆడేపు శంకర్, నాయిని ఓదెలు,అల్లిశంకర్, పంజ శ్రీనివాస్, దూలికట్ట సతీష్, నజిమోద్దీన్, హరికృష్ణ, ప్రశాంత్, ప్రదీప్, రాజు, శ్రీకాంత్,పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారులకు ప్రత్యామ్యం చూపాలి

**బిఆర్ఎస్,నిరాహార దీక్ష**

**దీక్షను జయప్రదం**

**చేయండి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్, జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 9:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని చిరు వ్యాపారస్తుల దుకణాలు తొలిగించే ముందుగావారికి ప్రత్యామ్నాయాన్ని చూపించిన తరువాత నేతొలగించాలని రామగుండంమాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్, పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్, డిమాండ్ చేసారు.రామగుండం కార్పొరేషన్,పరిధి లో గత5నెలలుగా అభివృద్ధి పేరిటరోడ్ల విస్తరణ పేరిటచిరు వ్యాపారస్తుల దుకణాలను తొలగిస్తు వారిక రోడ్డుపై పడవేస్తున్నారని పేర్కొన్నారు.చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించాలని, ఎన్టీపీసీ, గోదావరిఖని లోతొలగించిన చిరు వ్యాపరస్థులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, బి,ఆర్,ఎస్, పార్టీఆధ్వర్యం లో 11 వతేది సోమవారం రోజున ఉదయం10 గంటలకు నిరసన దీక్ష చేపడుతున్నని బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొని చిరు వ్యాపరస్తులకు అండగా నిలుద్దామని తెలిపారు. బి.ఆర్.ఎస పార్టీ చేపట్టే నిరసన దీక్ష నువిజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,కోరారు.

# తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ

**ప్రపంచంలో10 కోట్ల సభ్యులు కలిగిన ఏకైక పార్టీ బిజెపి...**

**సభ్యత్వ నమోదు, యాక్టివ్ మెంబర్షిప్, సంస్థాగత ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలి..**

**మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు...**





**కరీంనగర్ వెలుతురు నవంబర్ 09:** ప్రపంచంలోనే భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా , దాదాపు 10 కోట్ల 50 లక్షల సభ్యులు కలిగిన ఏకైక పార్టీగా నేడు అవతరించిందని మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం రోజున కరీంనగర్ లోని ఎల్ఐసి భవన్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్ ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బిజెపి సుపరిపాలనను ప్రజలంతా అర్థం చేసుకొని , పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు 30 లక్షల పైచిలుకు సభ్యత్వ నమోదు జరిగిందని, ఇందులో కరీంనగర్ జిల్లా టాప్ ప్లేస్ లో ఉందన్నారు. నాయకులు కార్యకర్తల , పోలింగ్ బూత్ స్థాయి బాధ్యుల సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. మళ్లీ 2030 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉండదని, అందుకే సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో కంప్లీట్ చేయాలన్నారు. అలాగే యాక్టివ్ మెంబర్షిప్, సంస్థగత ఎన్నికల ప్రక్రియ నిర్వహణను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలన్నారు. పార్టీ మెంబర్షిప్ కోసం కృషి చేసిన వారికే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇట్టి సమావేశంలో మాజీ శాసనసభ్యురాలు బోడిగే శోభ, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ డి.శంకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తులవెంకన్న, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, జానపట్ల స్వామి జిల్లా, మండల బాధ్యులు , సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్లు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అమరవీరుల ఆశయ సాధన లక్ష్యంగా పనిచేయాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ ల్యాండ్ ప్రజాపంథ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్,,




**గోదావరిఖని,వెలుతురు, నవంబర్.9:** అమరవీరుల ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలని సిపిఐ, ఎం ఎల్,మాస్,లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడిజిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్,పిలుపునిచ్చారు.నాడు భూమికోసం,భుక్తి కోసం, ఈదేశ విముక్తికోసం 1969నుండి ప్రతిఘటన పోరాటపంథా మార్గంలో పోరాడి అమరులైన అమరవీరులను, స్మరిస్తూ సిపిఐ,ఎం,ఎల్,మాస్,లైన్,ప్రజాపంథా రాష్ట్ర,కమిటీ పిలుపులోభాగంగా ఈనెల1నుండి 9వరకు జరుగుతున్న అమరవీరుల వారోత్సవాలలో భాగంగా శనివారం. ఎన్టీపీసీ,ఆఫీసులో అమరవీరుల సంస్మరణ నిర్వహించారు.ఈ సభలో జూపాక శ్రీనివాస్,పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో వర్గాలు లేనిఒక నూతన సమాజాన్ని ఆవిష్కరించడం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా పనిచేస్తూ,అర్ధవలస అర్ధ భూస్వామ్య వ్యవస్థను కూకటి వేళ్ళతో కూల్చి వేయాలనేల క్ష్యంతో అనేకమంది ఈ దేశంలోపని చేశారన్నారు. ప్రధానంగాఈ ప్రాంతంలో యు రాములు, కె కుమార స్వామి, మొండన్న, పెండ్యాల నారాయణ, శ్రీధర్,రాజమల్లు, కొమరయ్య,కంది రాజారత్నం,మేకల రాజన్న, బుషిపాక దేవన్న,కోల నరసయ్య,కత్తెరమల్ల పోచన్న ఇలా అనేక మంది సిపిఐ,ఎం,ఎల్,మాస్,లైన్,ప్రజాపంథా పార్టీలో కొనసాగుతూ విప్లవోద్యమంలో పనిచేస్తూ అమరులైనారన్నారు. వారి ఆశయాలను సాధించడమే మన లక్ష్యంఅన్నారు. ప్రస్తుతందేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సనాతనధర్మాల పేరుతో,మతోన్మాద భావజాలంతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి తమరాజకీయ ప్రాబల్యం కోసం ప్రజా వ్యతిరేకమైన దుర్మార్గమైన చట్టాలను తీసుకువచ్చి దేశ సంపదను కొల్లగొడుతున్నారన్నారు. కార్పొరేట్ వ్యవస్థను,ప్రైవేటు కంపెనీలను ప్రోత్సహిస్తూవిదేశీ పెట్టుబడులకు రెడ్ కార్పెట్,పరుస్తున్నారు. దేశంలోప్రజలు కూడు,గుడ్డ,నీడ లేక దున్నేవానికి భూమిలేక అనేకఅవస్థలు పడుతున్నారన్నారు. దోపిడీలేని ఒక నూతన వ్యవస్థను ఏర్పాటుచేయడమే అమరవీరుల ఆశయాలను కొనసాగించడం అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ,ఎం,ఎల్,మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయకులు జిందం రాంప్రసాద్,తోకల రమేష్,గుమ్మడి వెంకన్న,గొల్లపల్లి చంద్రయ్య,ఆడెపుశంకర్,గూడూరు వైకుంఠం,వేముల లక్ష్మణ్,కలువల రాయమల్లు,మహిపాల్ పాల్గొన్నారు..

## నామినేటెడ్ రెండో జాబితా విడుదల
### బీసీలకు అగ్ర తాంబూలం



**అమరావతి, నవంబర్ 9 ( వెలుతురు) :**
నామినేటెడ్ పదవుల రెండో జాబితా విడుదలైంది. శనివారం ఉదయం నామినేటెడ్ పదవుల సెకెండ్ జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 59 మందితో నామినేటెడ్ పోస్టులను విడుదల చేస్తూ కూటమి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. నామినేటెడ్ పదవుల జాబితాలో బీసీలకు అగ్రతాంబూలం అందింది. అలాగే పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు లభించింది. గత ఎన్నికలలో సీట్లను త్యాగం చేసిన వారికీ ఈ జాబితాలో ప్రాధాన్యత లభించింది. టీడీపీ నుంచి పట్టాభి , ఉండవల్లి శ్రీదేవి, జనసేన నుంచి చిల్లపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి సుబ్బారాయుడులకు కార్పొరేషన్ చైర్మన్ పదవులు వరించాయి. డూండీ రాకేష్ ఆర్యవైశ్య కార్పొరేషన్‌గా నియమితులయ్యారు. అలాగే బీజేపీ నుంచి మట్టా ప్రసాద్‌కు మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌ను కేటాయించింది. అలాగే గండి బాబ్జి, గొట్టిముక్కల రఘురామరాజు, ఆనం వెంకటరమణారెడ్డి, విజయకృష్ణ రంగారావు, కిడారి శ్రావణ్, చాగంటి కోటేశ్వరరావులకు కూడా కార్పొరేషన్ పదవులు వరించాయి.

## నాలుగు నెలల్లోనే సీ ప్లేన్ సేవలు
### కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు



**అమరావతి, నవంబర్ 9 ( వెలుతురు) :**
మరో 3-4నెలల్లో ఏపీలో సీ ప్లేన్ సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. సీ ప్లేన్ కార్యక్రమం షో ఆఫ్ ప్రోగ్రామ్ లా కాకుండా అందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు. సామాన్యులకు అందుబాటు ధరల్లో సీ ప్లేన్ ప్రయాణం తీసుకురావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను ఓ సవాల్ గా తీసుకున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారూ సీ ప్లేన్ ప్రయాణం వినియోగించేలా ధరలు ఉంటాయని తెలిపారు. ఇందుకనుగుణంగా నిర్వాహకలకు తగు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. ఏపీలో 4 రూట్లలో సీ ప్లేన్ ప్రయాణం ప్రతిపాదనలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వైబులిటీ గ్యాప్ ని ఫిల్ చేసేందుకు ఉడన్, టూరిజం శాఖలతో సమన్వయ పరుచుకుంటున్నామన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా సీ ప్లేన్ ధరలు ఉంటాయని స్పష్టం చేశారు. పర్యాటక రంగం కూడా గణనీయంగా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సీ ప్లేన్ పట్ల సానుకూలంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. సీ ప్లెయిన్స్ ఆపరేటింగ్‌కి కేవలం రెండు కిలోమీటర్లు వాటర్ ఉంటే సరిపోతుందన్నారు. ఎయిర్ పోర్ట్స్ లేని ప్రాంతంలో సీ ప్లేన్స్ బాగా ఉపయోగపడతాయని కామెంట్స్ చేశారు.

## 11,13 తేదీల్లో కుండపోత వర్షాలు

**చెన్నై, నవంబర్ 9 ( వెలుతురు) :**
బంగాళాఖాతంలో రెండు రోజుల్లో అల్ప పీడనం ఏర్పడనుందని వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. ఈ అల్ప పీడనం వాయుగుండంగా మారే అవకాశాలుండటంతో రాష్ట్రంలో పలు చోట్ల చెదురుమదురుగా వర్షాలు కురుస్తాయన్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 11, 13 తేదీల్లో రాజధాని నగరం చెన్నైలో పలు చోట్ల కుండపోత వర్షం కురిసే అవకాశముందని తెలిపారు. ఇక ఈశాన్య బంగళాఖాతంలో ఏర్పడనున్న అల్ప పీడనం రెండరోజుల్లో పడమటి దిశగా శ్రీలంక తీరం వైపు నెమ్మదిగా కదులుతుందని తెలిపారు. ఈశాన్య అరేబియా సముద్రం పరిసర ప్రాంతాల్లో లక్షద్వీపాల్లో ఉపరితల ఆవర్తనం నెలకొనడటంతో కన్నియాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ నెల 10న కడలూరు, మైలాడుదురై, నాగపట్టినం, తంజావూరు, తిరువారూరు, పుదుకోట జిల్లాల్లో భారీగా వర్షాలు కురుస్తాయన్నారు. ఈ నెల 11, 13 తేదీల్లో చెన్నై, చెంగల్పట్టు కాంచీపురం, తిరువళ్లూరు, రామనాథపురం, పుదుకోట, తంజావూరు, తిరువారూరు, నాగపట్టినం, మైలాడుదురై, కడలూరు, విల్లుపురం జిల్లాల్లో, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాలలోనూ పలుచోట్ల కుండపోతగా వర్షాలు కురుస్తాయన్నారు. ఈ నెల 12న కన్నియాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి, తెన్‌కాశి, విరుదునగర్, మదురై, శివగంగ, రామనాథపురం, తంజావూరు, తిరువారూరు, నాగపట్టినం, కడలూరు, మైలాడుదురై తదితర జిల్లాల్లో చెదురుముదురుగా వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పారు.



# డిసెంబర్ నాటికి రైతు భరోసా

**నిజామాబాద్, నవంబర్ 9 ( వెలుతురు) :**
రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా పథకం అమలుపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరు నుంచి రైతు భరోసా డబ్బులు అన్నదాతల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటుంది. ఈ పథకానికి నిధులు సర్దుబాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖను ఆదేశించారు. రైతు భరోసాపై తెలంగాణ సర్కార్ బిగ్ అప్డేట్ ఇచ్చింది. ఈ నెలాఖరు నుంచి రైతు భరోసా కింద ఎకరాకు రూ.7500 పెట్టుబడి సాయం అందించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. ఇందుకోసం ప్రభుత్వం నిధులు సమీకరిస్తుంది. రైతు భరోసా పథకానికి నిధులు సర్దుబాటు చేయా లని సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖను ఆదేశించినట్లు తెలుస్తోంది. ఒక ఎకరా మొదలుపెట్టి...డిసెంబర్ చివరి నాటికి రైతు భరోసా నిధులు పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. అయితే ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా అందిస్తారో తెలియాల్సి ఉంది. 7.5 లేదా 10 ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఒక్కొక్కటి అమల్లోకి తెస్తుంది. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే రైతు రుణ మాఫీ పథకం అమలు చేయగా... తాజాగా రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రైతు భరోసా డబ్బులను ఈ నెలాఖరు నుంచి అన్నదాతల ఖాతాల్లో జమ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను



ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ పథకం కింద ఎకరాకు రూ.7500 చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. దసరా నుంచే రైతు భరోసా పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించింది. అయితే నిధుల కొరతతో ఆలస్యం అయినట్లు సమాచారం.తాజాగా రైతు భరోసా నిధులను సర్దుబాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆర్థికశాఖను ఆదేశించినట్లు తెలుస్తోంది. ఆరు గ్యారంటీల అమలుపై ప్రతిపక్షాల నుంచి ఒత్తిడి పెరుగుతుండడతో ఆ దిశగా ప్రభుత్వం కార్యాచరణ వేగవంతం చేసింది. ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతో రైతు భరోసా అమలుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలు విషయంపై కొంత గందరగోళం నెలకొంది. ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తారనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. నవంబర్ చివరిలో ప్రారంభించి డిసెంబర్ లోగా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమచేయాలని ప్రభుత్వం యోచిస్తుంది. 45 రోజుల వ్యవధిలో....పది రోజులకు రూ.1,500 కోట్ల నుంచి రూ.2 వేల కోట్ల చొప్పున జమ చేసి, మొత్తంగా రూ.7 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేయాలని రేవంత్ సర్కార్ ఆలోచన చేస్తుంది. ఈ మేరకు ఆర్థిక శాఖ నిధుల సమీకరణపై దృష్టి పెట్టింది.బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయేతర భూములకు కూడా రైతు భరోసా ఇచ్చారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పంట భూములకు మాత్రమే రైతు భరోసా అందించాలని నిర్ణయించింది. రాళ్లు, గుట్టలు, హైవేలు, రోడ్లు, వెంచర్ల భూములకు పెట్టుబడి సాయం ఇచ్చేది లేదని స్పష్టం చేసింది. ఇప్పటికే దీనిపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని రైతులు, రైతు సంఘాలు, ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకుంది. దీనిపై కేబినేట్ సబ్ కమిటీని సైతం నియమించిందిఎక్కువ మంది రైతులకు పది ఏకరాల వరకు రైతు భరోసా ఇస్తే సరిపోతుందని గ్రామ సభల్లో అభిప్రాయం వ్యక్తం చేశారు. మరికొంతమంది 7.5 ఎకరాల వరకు ఇవ్వాలని సూచించారు. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అయితే ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీ ఈ పథకంపై మార్గదర్శకాల డ్రాఫ్ట్ నోట్ సిద్ధం చేసింది. ఈ గైడ్ లైన్స్ పై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చర్చించనున్నట్లు తెలుస్తోంది. స్థానిక ఎన్నికలకు ముందే రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో జమ చేయనున్నట్లు తెలుస్తోంది.

## కలిసొచ్చే పార్టీలతో దోస్తీకి సిద్ధం



**చెన్నై, నవంబర్ 9 ( వెలుతురు) :**
రాష్ట్ర అసెంబ్లీకి 2026లో జరుగనున్న ఎన్నికల్లో భావసారూప్యత కలిగిన పార్టీలతో చేతులు కలిపేందుకు తమిళగ వెట్రి కళగం (టీవీకే) సిద్ధమైంది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత విజయ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అగ్రనటుడిగా రాణిస్తున్న విజయ్ ప్రారంభించిన టీవీకే తొలి మహానాడు ఇటీవల విల్లుపురం జిల్లా విక్రవాండిలో విజయవంతంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ మహానాడులో రాష్ట్రంలో అధికారంలో ఉన్న డీఎంకే, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి లను విజయ్ తీవ్రంగా విమర్శించారు. దానికి ఈ రెండు పార్టీల నేతలు ఖండించారు. ఈ నేపథ్యంలో 2026లో రాష్ట్ర అసెంబ్లీకి జరుగబోయే ఎన్నికలకు అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకే సహా అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఎన్నికలకు 15 నెలల గడువున్నప్పటికీ, కూటమిపై దృష్టి సారించిన పార్టీలు ప్రజాదరణ పొందిన పార్టీలతో పొత్తు కుదుర్చుకొనే ప్రయత్నాల్లో దిగాయి. పార్టీ తొలి మహానాడులో ప్రసంగించిన విజయ్.. అసెంబ్లీ ఎన్నికల్లో తమ నాయకత్వాన్ని అంగీకరించే పార్టీలతో దోస్తీ కడతానని వెల్లడించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా అధికారంలో కూడా మిత్రపక్షాలకు భాగస్వామ్యం కల్పిస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో విజయ్‌తో పొత్తు కుదుర్చుకొనేందుకు కొన్ని పార్టీలు నిర్ణయం తీసుకున్నప్పటికీ, దీనిపై బహిరంగ ప్రకటన చేయలేదు. ఇదిలా ఉండగా, టీవీకే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర పార్టీల నాయకత్వం కింద పనిచేసేందుకు ఇష్టపడదని, తమ సిద్ధాంతాలకు కట్టుబడి తమ నాయకత్వాన్ని అంగీకరించే పార్టీలతోనే విజయ్ పొత్తు కుదుర్చుకుంటారని టీవీకే సీనియర్లు చెబుతున్నారు.

# ఐదు నెలల్లోనే ప్రజలకు చుక్కలు

### విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా మూడు రోజులు నిరసనలు

**అమరావతి, నవంబర్ 9 ( వెలుతురు) :**
కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదు నెలల్లోనే ప్రజలకు చుక్కలు చూపిస్తుందని కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ బుధవారం విజయవాడలో ధర్నాకు దిగి లాంతర్లు చేతపట్టి వినూత్న రీతిలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతున్నందుకు నిరసనగా మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. ఐదు నెలల పాలనలోనే ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు చంద్రబాబు అంటూ మండిపడ్డారు. ఇది హై ఓల్టేజీ షాక్ కాకపోతే ఏమిటి అని ప్రశ్నించారు. ఈనెల నుంచి ఆరు వేల కోట్ల భారం ప్రజలపై మోపుతున్నారన్నారు. మరో 11 వేల కోట్ల రూపాయల భారం కూడా త్వరలోనే ప్రజలపై మోపేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మొత్తం 17 వేల కోట్ల రూపాయలను ప్రజల నుంచి విద్యుత్ ఛార్జీల పేరుతో వసూలు చేయబోతున్నారన్నారు. "ప్రజలు ఏం పాపం చేశారు.. మీకు ఓట్లు వేసి గెలిపించడమే పాపమా" అంటూ



నిలదీశారు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారని... 35వేల కోట్ల భారం మోపారని చంద్రబాబు ఏడ్చినంత పని చేశారన్నారు. టీడీపీ అధికారంలో ఉంటే ఈ భారాలు ఉండేవి కాదని, 30 శాతం ఛార్జీలు తగ్గించే వాళ్లమని నాడు చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వంపై ఇన్ని మాటలు మాట్లాడిన చంద్రబాబు.. నాలుగు నెలల్లోనే 17వేల కోట్ల భారం ప్రజలపై ఎలా మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం "నాలుగు రూపాయలకు కొనాల్సిన కరెంటును 9 రూపాయలకు జగన్ కొన్నారని మీరే చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఇన్ని తప్పులు చేస్తే.. ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. ఆ ప్రభుత్వం తప్పులు చేస్తే.. విచారించి వారిని శిక్షించాలే గానీ, ప్రజలపై భారాలు మోపడం ఏమిటి. నిత్యావసర వస్తువులు పెరిగాయి. వరదలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ఈ పరిస్థితులలో ప్రజలపై ఇన్ని వేల కోట్లు భారం మోపడం తగునా. పదేళ్లుగా మన ఎంపీలు అందరూ బీజేపీకే ఊడిగం చేస్తున్నారు. మరి ఏపీ ప్రజలకు కష్టం వస్తే.. బీజేపీ ఎందుకు ఆదుకోవడం లేదు. సెంట్రల్ ఈ.ఆర్.సీ మీ చేతుల్లోనే ఉంది కదా.. విద్యుత్ భారాలు లేకుండా చేయలేరా. ప్రత్యేక హోదా నుంచి అన్ని వెన్నుపోట్లే... అన్నీ మోసాలే బీజేపీ చేసింది. ఇప్పుడు 17 వేల కోట్ల భారం ప్రజలపై పడుతుంటే.. బీజేపీ ఏం చేస్తోంది. ఇంత అన్యాయం జరుగుతున్నా చంద్రబాబు ఎందుకు కేంద్రాన్ని నిలదీయరు. ఇప్పుడు తీసుకున్న నిర్ణయాలను రోల్ బ్యాక్ చేయాలని చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం. ఆరు వేల కోట్ల రూపాయల విద్యుత్ వసూళ్లకు ఈ.ఆర్.సి కి చంద్రబాబు అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. ఈ నిర్ణయాలను మొత్తం చంద్రబాబు ఉపసంహరించుకోవాలి" అని డిమాండ్ చేశారు.

# నేతిబీర చందంగా...టిటిడి పాలకమండలి !

**అమరావతి, నవంబర్ 9 ( వెలుతురు) :**
క్విడ్‌ప్రోకో...ఈ పదం వైఎస్ హయాంలో జగన్ గురించి బాగా ప్రాచుర్యం పొందింది. నీకు మేలు చేసినందుకు...నాకు ఆర్థికంగా మేలు చేయడం అన్న పరిభాషలో వాడారు. తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం అడ్డం పెట్టుకుని వైఎస్ జగన్ కంపెనీలకు మేళ్లు చేస్తే...అందుకు ప్రతిఫలంగా ఆదాయం పొందారని జగన్‌పై ఆరోపణలు ఉన్నాయి. జగన్ పాలనా కాలంలో కూడా ఇదే వ్యాప్తి చెందింది. చివరకు ఓట్లను రాబట్టు కోవడం కోసం బటన్ నొక్కి..డబ్బుల పందేరం చేశారు. అయితే ప్రజలు ఈ తాయిలాలకు లొంగలేదు. ఇక్కడ క్విడ్‌ప్రోకో పనిచేయలేదు. దీంతో మరోమారు జగన్‌కు అధికారం దక్కలేదు. స్థూలంగా ఇదీ జగన్ క్విడ్‌ప్రోకో.. వ్యవహారం. ఇప్పుడు అచ్చం అలాంటి వ్యవహారమే టిటిడి విషయంలో జరిగింది. చంద్రబాబు కూడా క్విడ్‌ప్రోకోను ఆశ్రయించారు. విపక్షంలో ఉన్న సమయంలో వార్తల పరంగా తనకు అండగా ఉన్న ఓ ఛానల్ ప్రతినిధిని ఏకంగా టిటిడి ఛైర్మన్‌ను చేసేసారు. అనూహ్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపించినా..దీనివెనక క్విడ్‌ప్రోకో దాగి వుందని మెల్లగా జనాలకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. కొండంత రాగం తీసి..ఇప్పుడు చంద్రబాబు తన సహజ రాజకీయన్యాయం పాటించారు. ఒకటి సొంత కులానికి చెందిన కమ్మవారిని నియమించుకున్నారు. జగన్ హయాంలో సొంతకులానికి చెందిన క్రిష్టియన్‌ను నియమించారు. జగన్ నిర్ణయానికి,చంద్రబాబు నిర్ణయానికి పెద్దగా తేడాలేదని గుర్తించాలి. తిరుమలను ప్రక్షాళనచేస్తా... తిరుమలను పరమ పవిత్రంగా మారుస్తానని చంద్రబాబు నాయుడు అధికారం లోకి రాగాను ప్రకటించారు. కొత్త ఇవోగా శ్యామలరావును పంపించారు. జెఇవోగా వెంకయ్య చౌదరిని పంపారు. ఆ తరవాత జగన్ హయాం లో లడ్డూ కల్తీ జరిగిందని గగ్గోలు మొదలయ్యింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన మొదలయ్యింది. ఆందోళనలు, ధర్నాలు, సనాతన ధర్మం ఇలా..పోరాటాలు సాగాయి. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మాన్ని భుజానికి ఎత్తుకున్నాయి. అయితే ఇదంతా మంచికే అనుకునే సమయంలో కుండెడు తేనులో నీటిబొట్టు వదిలినట్లుగా తిరుమల పవిత్ర వ్యవహారం సాగింది. టిటిడి బోర్డులో ఆధ్యాత్మికతకు చోటిస్తారని అంతా భావించారు. తిరుమల వ్యవహారాలను చక్కిదిద్దుతానన్న చంద్రబాబు ప్రకటనను నమ్మారు. కానీ చంద్రబాబు తన చాణక్యాన్ని ప్రదర్శించి, తన రాజకీయపోరాటానికి మద్దతుగా నిలిచిన ఓ టీవీ ఛానల్ యజమాని బిఆర్ నాయుడును టిటిడి ఛైర్మన్



పదవికి ఎంపికచేశారు. నిజానికి ఇంత ఉదాత్తమైన పదవిని ఆధ్యాత్మిక ప్రయాణం సాగిస్తున్న ఎందరో మహానుభావుల్లో ఒకరిని ఎంపికచేస్తారి అంతా అనుకున్నారు. ఎందుకంటే చంద్రబాబు అలాంటి వాగ్దానాలు చేశారు. అలాంటి వారిని ఎవరినైనా ఎంపిక చేస్తారని భావించారు. రాజకీయంగా నిస్వార్థంగా ఉన్నవారిని ఎంపిక చేసి, తిరుమల శ్రీవారిని భక్తులకు చేరువ చేస్తారని నమ్మారు. నేను మారానని చెప్పిన చంద్రబాబు మారలేదని రుజువు చేసుకున్నారు. మొత్తంగా టీటీడీ పాలకమండలి నియామకంలో గందరగోళం నెలకొంది. టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు, కొందరు సభ్యులపై విమర్శలు వచ్చినా ...నిర్ణయం మారలేదు. మిడ్ నైట్ మసాలా షో నడిపిన వాళ్లకి టీటీడీ బాధ్యతలా..? అంటూ సోషల్ మీడియాలో దుమారం రేగుతోంది. కొందరు ఇతర రాష్ట్రాల సభ్యులపై కూడా ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఆధ్యాత్మికత కోసం పాటుపడుతున్న ఏ ఒక్కరూ ప్రస్తుత పాలకమండలిలో చోటు దక్కించుకోలేదు. నిజంగానే తిరుమల పవిత్రతను కాపాడాలన్నా, పటిష్టంగా మార్చాలన్నా అనేకమంది అకింత భావంతో పనిచేస్తున్నవారు ఉన్నారు. మాజీ డిజిపి అరవిందరావు ఉన్నారు. ఆయన ఎపికి చెందిన వారే. గతంలో సిఎస్‌గా, టిటిడి ఇవోగా పనిచేసిన ఎల్వీ సుబ్రమణ్యం ఉన్నారు. ఐవైఆర్ కృష్ణారావు లాంటి వారు ఉన్నారు. వీరంతా ఇవోలుగా బాగా పనిచేసిన అనుభవం కలిగిన వారు. వీరు కాకుండా రాజకీయంగా నిస్వార్థంతో ఉన్నవారు కూడా ఉన్నారు. కానీ వీరెవ్వరూ ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లకు ఆనలేదు. కారణం ఏమంటే ఇలాంటి వారితో ..తనకు పెద్దగా రాజకీయంగా ఒరిగేదేమీ ఉండదు కనుక. ఇకపోతే ఆధ్యాత్మిక రంగంలో ఉన్న వారికి కూడా పాలకమండలిలో చోటు దక్కలేదు. టీటీడీ పాలక మండలిలో బ్రాహ్మణులకు మొండి చెయ్యి ఇచ్చారు. ఏపీ నుంచి ఒక్క బ్రాహ్మణ వ్యక్తికి కూడా టీటీడీలో చోటు దక్కలేదు. సీఎం చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీని గాలికి వదిలేశారు. టీడీపీ మేనిఫెస్టోలో టీటీడీ పాలకమండలిలో ఒక బ్రాహ్మణ వ్యక్తికి సభ్యులుగా అవకాశం ఇస్తామని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారు. బీఆర్ నాయుడుకు టీటీడీ చైర్మన్ పదవి ఇస్తారని ఎవరు కూడా ఊహించి ఉండరు. అందుకే ఇప్పుడు టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు నియామకం చర్చనీయాంశంగా మారింది. బిఆర్ నాయుడుతో ఎన్నికల కంటే చాలా ముందే టీడీపీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. దానిలో భాగంగానే టిడిపికి ఆయన సారథ్యంలోని ఛానల్ బహుళ ప్రచారం నిర్వహించింది. ఇదంతా ఒక ఎత్తయితే రాష్ట్ర విభజన జరిగిన తరవాత తెలంగాణ ఎమ్మెల్యలేను అవమానాలకు గురిచేస్తున్నారు. వారి సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. మనమంతా ఒక్కటే.. అన్నదమ్ముల్లా కలసి ఉందామని చెబుతున్న వారు తెలంగాణ పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో(టీటీడీ) తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు రద్దు చెయ్యడం చాలా బాధాకరమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఇప్పటికే పేర్కొన్నారు. టీటీడీలో తెలంగాణ భక్తులకు దర్శనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. టీటీడీ ఇప్పటికైనా తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలు తీసుకొని దర్శనాలు కేటాయించాలని చేసిన డిమాండ్‌పై చంద్రబాబు స్పందించక పోవడం దారుణం కాక మరోటి కాదు. డిసెంబర్‌లో జరిగే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలందరూ కలిసి ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుదని కూడా హెచ్చరిం చారు. కాగా శ్రీవారి దర్శనా నికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవడం లేదనే విషయాన్ని డయల్ యువర్ ఈఓలో శ్యామలా రావు స్వయంగా చెప్పిన విషయాన్ని అనిరుధ్ రెడ్డి ప్రస్తావించారు. శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తున్నామని చెప్పారని తెలిపారు. అందుకే 'తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు టీటీడీ రద్దు చేసింది. తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సమన్యాయం, గౌరవం కల్పించాలి. తెలంగాణలో భద్రాచలంతో పాటు ముఖ్య పుణ్యక్షేత్రాలలో ఏపీ ప్రజాప్రతినిధులకు ప్రాముఖ్యత ఇచ్చి గౌరవిస్తున్నారు. తిరుమలలో కూడా తెలంగాణ సిఫారసు లేఖలు దర్శనాలు కేటాయించి గౌరవించాల్సి ఉంది.

cinema

# అందుకే అలాంటి సినిమాలకు దూరంగా ఉంటా : సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత తాజాగా హిందీ వెబ్‌సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ ఈ నెల 7 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం సామ్.. ఈ సిరీస్ ప్రొమోషన్స్‌లో పాల్గొంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న సమంత.. సినిమాల్లో మహిళల పాత్ర గురించి మాట్లాడారు. మహిళా పాత్రలకు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని, మహిళలకు గుర్తింపు వచ్చేలా చేయడం నటిగా తన బాధ్యత అని అన్నారు. ఆడియన్స్‌ను తక్కువ అంచనా వేయకూడదని.. వారు అన్ని విషయాలను గమనిస్తుంటారని సమంత అన్నారు. అందుకే ఏం చేసినా బాధ్యతగా చేయాల్సి ఉంటుందన్నారు. తాను ఓ విషయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు.. దానికి సంబంధించి పూర్తి బాధ్యత తనపై ఉంటుందన్నారు. అందుకే సినిమాల్లో పాత్రను ఎంచుకునే సమయంలో ఆచితూచి అడుగు వేస్తానని తెలిపారు. ఎన్నో విషయాలు గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అందుకే సినిమాల్లో రెండు, మూడు సన్నివేశాలకే పరిమితమయ్యే పాత్రలకు తాను దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. యాడ్స్ విషయంలోనూ ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని సామ్ చెప్పుకొచ్చారు. ఇక ఇదే కార్యక్రమంలో 'సిటాడెల్: హనీ బన్నీ'లో తన పాత్ర గురించి కూడా సామ్ మాట్లాడారు. ఈ సిరీస్‌లో నటించడం తనకు సవాల్‌గా అనిపించిందన్నారు. ఇందులో తన పాత్ర హీరోకు సమానమైనదని.. యాక్షన్ సన్నివేశాల్లోనూ హీరోతో సమానంగా చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఇలాంటి అవకాశాలు అరుదుగా వస్తుంటాయన్నారు. అందుకోసం నటీనటులు చాలా మంది ఎదురుచూస్తుంటారని చెప్పారు. కానీ తనకు ఇలాంటి అవకాశాలు ఎన్నో వచ్చినప్పటికీ అందులో సెలక్టివ్‌గానే వెళ్తున్నట్లు సామ్ తెలిపారు. సమంత ప్రధాన పాత్రలో నటించిన స్పై యాక్షన్ సిరీస్ ' 'సిటాడెల్: హనీ బన్నీ'. ఇందులో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించారు. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' లాంటి విజయవంతమైన సిరీస్‌లను అందించిన రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించారు. ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ 'సిటాడెల్'కు రీమేక్‌గా ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. ఈ సిరీస్‌లో కే కే మీనన్, సిమ్రాన్, సాకిబ్ సలీమ్, సికందర్ ఖేర్, సోహమ్ మజుందార్, శివన్‌కిత్ పరిహార్ మరియు కష్వీ మజ్ముందర్ తదితరులు ఇందులో కీలక పాత్రల్లో నటించారు.



# మళ్లీ డాక్టర్‌నే పెళ్లిచేసుకోనున్న క్రిష్



టాలీవుడ్ దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. గమ్యం సినిమాతో టాలీవుడ్‌లో మెగాఫోన్ పట్టిన క్రిష్ ఆ తర్వాత వేదం, కంచె, కొండపోలం, వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం అనుష్క శెట్టితో ఘాటి అనే సినిమా తెరకెక్కిస్తున్నాడు. ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో అనుష్క ట్రైబల్ మహిళగా కనిపించబోతుంది. 'వేదం' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబో మరోసారి రిపీట్ కావడం ప్రేక్షకులలో ఆసక్తిని పెంచుతోంది. అయితే రీసెంట్‌గా ఘాటి సినిమా షూటింగ్‌ను కంప్లీట్ చేసిన క్రిష్ రెండోసారి పెళ్లి బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తుంది. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ ప్రీతి చల్లాను క్రిష్ రెండో వివాహం చేసుకోబోతున్నారట. ఈ నెలలో ఎంగేజ్‌మెంట్ వచ్చే నెలలో పెళ్లి ఉండబోతున్నట్లు సమాచారం. అయితే క్రిష్ మొదట చేసుకున్న అమ్మాయి కూడా డాక్టర్ కావడం విశేషం. రమ్య వెలగతో క్రిష్‌కి 2016లో పెళ్లి అవ్వగా.. వీళ్లిద్దరు వ్యక్తిగత విభేదాలతో విడిపోయినట్లు తెలుస్తుంది. దీంతో చాలా రోజుల తర్వాత మళ్లీ రెండో పెళ్లి చేసుకోబోతున్నాడు క్రిష్.

# జైలర్ దర్శకుడితో ఎన్టీఆర్ మూవీ..?





దేవరతో హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలకు ఒకే చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వార్ 2 సినిమాలో నటిస్తున్న తారక్ ఈ చిత్రం అనంతరం కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో మూవీ చేయబోతున్నాడు. ఈ చిత్రం డిసెంబర్‌లో షూటింగ్ ప్రారంభించనుంది. దీని తర్వాత మళ్లీ దేవర పార్ట్ 2 మొదలు పెట్టబోతున్నాడు తారక్. అయితే ఈ సినిమాలు లైన్‌లో ఉండగానే మరో క్రేజీ దర్శకుడితో తారక్ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. హిట్లు లేక సతమవుతున్నా తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌కు జైలర్ వంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు నెల్సన్ దిలిప్‌కుమార్‌తో తారక్ నెక్ట్ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు సౌత్ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. జైలర్ వంటి సూపర్ హిట్ తర్వాత నెల్సన్ ఏ ప్రాజెక్ట్ పట్టాలెక్కించలేదు. రీసెంట్‌గా ఆయన నిర్మాతగా కవిన్ హీరోగా బ్లడీ బెగ్గర్ అనే సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా అనంతరం జైలర్ 2 సీక్వెల్ తెరకెక్కించేపనిలో ఉన్నాడు నెల్సన్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం నెల్సన్ తారక్ కోసం ఒక కథను రెడీ చేసినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# కన్నప్ప నుంచి ప్రభాస్ ఫొటో లీక్

మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే ఈ సినిమా నుంచి రెబల్ స్టార్ ప్రభాస్ ఫొటో లీక్ అయిన విషయం తెలిసిందే. శివుడి భక్తుడిగా ఈ ఫొటోలో ప్రభాస్ కనిపిస్తున్నాడు. అయితే ఈ ఫొటో లీక్ చేసిన వారిపై సీరియస్ అయ్యింది కన్నప్ప టీం. ఎవరు లీక్ చేశారో తెలుసుకునేందుకు పోలీస్ కేసు పెట్టబోతున్నట్లు ప్రెస్ నోట్‌ని విడుదల చేసింది. కన్నప్ప టీమ్ నుంచి అత్యవసర, హృదయపూర్వక విజ్ఞప్తి. ప్రియమైన ప్రభాస్ అభిమానులు మరియు అందరి కథానాయకుల అభిమానులను కోరుతున్నది ఏమనగా కన్నప్ప కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా మేము మా హృదయాలను, ప్రాణాలను అర్పించాము. రెండు సంవత్సరాల నిబద్ధతతో ఈ ప్రాజెక్ట్ను పూర్తి చేయడానికి మా టీమ్ నిరంతరం కృషి చేస్తోంది. ఇలాంటి క్షణంలో కన్నప్ప సినిమా నుంచి ఒక వర్క్ ఇన్ ప్రోగ్రెస్ ఇమేజ్ అనధికారంగా లీక్ అయినందుకు చాలా బాధ పడుతున్నాము, చింతిస్తున్నాము. ఈ లీక్ మా కష్టాన్ని మాత్రమే కాకుండా, ఈ ప్రాజెక్టపై నిరంతరం కృషి చేస్తున్న 2,000 మందికి పైగా %ఎఖీశ% కళాకారుల జీవితాలను కూడా ప్రభావితం చేస్తోంది. ఈ లీక్ ఎలా జరిగింది అనేది కనుగొనేందుకు మేము పోలీస్ కేసు పెట్టడం జరుగుతోంది. ఈ లీక్ అయిన ఇమేజ్ ఫుటేజ్‌ను ఎవరైనా షేర్ చేస్తూ ఉంటే, ఆ దొంగల్ని పట్టుకోమని అభిమానులందర్నీ మనస్ఫూర్తిగా కోరుతున్నాము. దీనిని షేర్ చేయడం ద్వారా, చట్టపరమైన చర్యలకు గురి కావాల్సి ఉంటుంది. ఈ లీక్ చేసిన వారిని ఎవరైనా కనుగొంటే, వారికి 5,00,000 రూపాయలు బహుమానంగా ఇస్తున్నాం. ఈ విషయం తెలుసుకున్న వెంటనే 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ట్విట్టర్ అకౌంట్‌కి డైరెక్ట్ మెసేజ్ పంపండి అని ప్రార్థిస్తున్నాము. ప్రేమ మరియు నిబద్ధతతో పుట్టిన ఈ ప్రాజెక్ట్ INTEGRITYని




కాపాడటానికి మీ సహాయాన్ని మనస్ఫూర్తిగా కోరుతున్నాము. ఈ సినిమా స్ఫూర్తిని కాపాడటంలో మాతో చేతులు కలపండి. హృదయపూర్వక కృతజ్ఞతలతో, కన్నప్ప టీమ్ అంటూ పోస్ట్ చేసింది.

# శ్రీవారిని దర్శించకున్న హీరో నిఖిల్

కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని టాలీవుడ్ యాక్టర్ నిఖిల్ సిద్ధార్థ దర్శించుకున్నారు. తన భార్య, మామ, చీరాల ఎమ్మెల్యే కొండయ్యతో కలిసి శనివారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం వీరికి రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా, నిఖిల్ నటించిన తాజా చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' . స్వామిరారా ఫేం సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం నవంబర్ 8న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మించారు.



# ప్రభాస్‌కు మాత్రమే ఇది సాధ్యం

దేశంలోనే అత్యంత డిమాండ్ ఉన్న సూపర్‌స్టార్లలో ఒకరిగా అవతరించారు ప్రభాస్. 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి నిన్నమొన్నటి 'కల్కి 2898ఏడీ' వరకూ ఆయన నటించిన ప్రతి సినిమా, వందలకోట్ల వసూళ్లను రాబడుతూ ప్రభాస్ స్టామినాను తెలియజేస్తూనే ఉంది. దేశవ్యాప్తంగా విమర్శలను ఎదుర్కొన్న 'ఆదిపురుష్' సైతం దాదాపు 450కోట్ల వసూళ్లను రాబట్టిందంటే ప్రభాస్ స్టామినా ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఆయన 'బాహుబలి 2' 1800కోట్ల వసూళ్లతో దేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పటికీ ఆ రికార్డును అందుకునే సినిమా రాలేదు. ప్రస్తుతం ఆయన జెట్ వేగంతో సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్', హను రాఘపూడి దర్శకత్వంలో 'ఫౌజీ', మరోవైపు సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్', ఇంకోవైపు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2'. ఇక నాగ్ అశ్విన్ 'కల్కి 2' ఇలాగూ ఉంది. వీటిలో కొన్ని షూటింగ్ దశలో ఉంటే.. కొన్ని ప్రీప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఈ వేగాన్ని మరింత ఉధృతం చేసే దిశగా ప్రభాస్ అడుగులేస్తున్నారు. కన్నడ సినీరంగంలో పేరెన్నికగన్న ప్రతిష్టాత్మక చిత్ర నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్. ఇప్పటికే వారు నిర్మిస్తున్న 'సలార్ 2'లో నటిస్తున్నారు ప్రభాస్. ఈ సినిమా తర్వాత 'హొంబలే' నుంచి వచ్చే మరో రెండు సినిమాల్లో ఆయన నటించేందుకు ఒప్పందం కుదిరింది. ఆ సినిమాలేంటి? దర్శకులెవరు? తదితర అంశాలపై త్వరలోనే క్లారిటీ రానుంది. అయిదు సినిమాలు ప్రస్తుతం నిర్మాణంలో ఉండగా, మరో రెండు సినిమాలకు ప్రభాస్ సైన్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.





# సినిమా షెడ్యూల్స్‌కు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలి : రష్మిక మందన్న

ఒకప్పుడు అగ్ర కథానాయికలు రెండు, మూడు షిఫ్ట్‌ల్లో పనిచేసేవారు. తమ వల్ల సినిమా షెడ్యూల్స్‌కు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకునేవారు. ఇప్పుడు అలాంటి అంకితభావం ఉన్న నాయికలు చాలా అరుదనే చెప్పాలి. ప్రస్తుతం కన్నడ భామ రష్మిక మందన్న సైతం అదే తరహాలో రెండు షిఫ్ట్‌ల్లో పనిచేస్తూ బిజీగా ఉంది. ఆమె కథానాయికగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పుష్ప-2' డిసెంబర్ 5న విడుదలకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. షూటింగ్ చివరి దశకు చేరుకోవడంతో రష్మిక మందన్న ఈ సినిమా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. అదే సమయంలో ఆమె సల్మాన్‌ఖాన్ సరసన నటిస్తున్న 'సికందర్' సినిమా షూటింగ్ సైతం ప్రస్తుతం హైదరాబాద్‌లోనే జరుగుతున్నది. ఈ సినిమాల కోసం రెండు షిఫ్ట్‌ల్లో పనిచేస్తున్నదట రష్మిక మందన్న. 'పుష్ప' చిత్రంలో ఆమె పోషించిన శ్రీవల్లి పాత్రకు యువతరంలో మంచి క్రేజ్ దక్కింది. ఈ నేపథ్యంలో సీక్వెల్‌లో ది బెస్ట్ పర్‌ఫార్మెన్స్ ఇవ్వాలనే తపనతో పనిచేస్తున్నదట రష్మిక. వర్క్ విషయంలో ఆమె అంకితభావాన్ని చూసిన యూనిట్ సభ్యులు ఫిదా అవుతున్నారట. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో కుబేర, రెయిన్‌బో, ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రాలతో బిజీగా ఉంది.

# ఓరుగల్లు కాంగ్రెస్‌లో లుకలుకలు

**వరంగల్, నవంబర్ 9 ( వెలుతురు) :**

ఓరుగల్లు కాంగ్రెస్ నాయకుల వర్గపోరు మరోసారి హాట్ టాపిక్ అయిపోయింది. తలోదారి..ఎడమొఖం, పెడముఖం వ్యవహారంతో సీఎం జిల్లాకు వచ్చినా జోషే కనిపించిలేదట. వచ్చిన జిల్లా ఎమ్మెల్యేలు కూడా వచ్చామా అంటే వచ్చాం వెళ్లామా అంటే వెళ్లాం అన్నట్లుగా నడుచుకున్నారట. మంత్రి కొండా సురేఖపై తిరుగుబాటు చేసిన వారంతా ఆమెతో పలకరించేందుకు కూడా పెద్ద ఆసక్తిచూపలేదు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అయితే మంత్రి కొండా సురేఖ ముఖం చూసేందుకు కూడా ఇష్టపడలేదువరంగల్ వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకే సీఎం రేవంత్ వరంగల్ వెళ్లారు. ఏ ప్రొగ్రామ్‌లో పాల్గొనేందుకు వచ్చినా సొంత పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు స్వాగతం పలకడం కామన్. కానీ ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రం తమ వ్యక్తిగత కారణాలు, గొడవలు, ఇగోలతో..ఏకంగా సీఎంనే లైట్ తీసుకున్నట్లు కనిపించింది. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సీఎం ఓరుగల్లు పర్యటనలో ఎక్కడా కనిపించలేదు.వరంగల్ వెస్ట్ సీటు విషయంలో ప్రస్తుత ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జంగా రాఘవరెడ్డి మధ్య గ్యాప్ ఉంది. అప్పటి నుండి వీరిద్దరూ ఎడాముఖం పెడముఖంగా ఉంటున్నారు. ఆ కారణంతో ఆయన సీఎంకు స్వాగతం పలికేందుకు కూడా రాలేదట. మరోవైపు మంత్రి సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. తన నియోజకవర్గంలో మంత్రి అనవసర జోక్యం చేసుకుంటున్నారని ఎమ్మెల్యే.. తన అనుచరులను ఎమ్మెల్యే వర్గం ఇబ్బంది పెడుతోందని మంత్రి ఆ మధ్య గొడవ పడ్డారు. ఆ ఇష్యూ



ఏఐసీసీ వరకు వెళ్లింది. ఆ గ్యాప్‌తో ఆయన సీఎంకు స్వాగతం పలికేందుకు వచ్చినా మంత్రి కొండా సురేఖకు మాత్రం ఎదురెదురు పడలేదు.ఇక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి అయితే ఏకంగా సీఎం రేవంత్ అంటేనే గిట్టడం లేదట. ఈ పది నెలల కాలంలో ఆయన ఎప్పుడూ సీఎంను కలవలేదు. పార్టీ యాక్టివిటీలో కనిపించడం లేదు. అందుకే ఆయన సీఎం టూర్‌కు డుమ్మా కొట్టినట్లు తెలుస్తోంది. ఇలా ఒక్కొక్కరి ఒక్కో రీజన్ కావొచ్చు. గ్యాప్ ఉండొచ్చు.కానీ సీఎంనే లైట్ తీసుకోవడం ఏంటన్న చర్చ కాంగ్రెస్‌లో హాట్ టాపిక్ మారింది. వ్యక్తిగతంగా నేతల మధ్య గ్యాప్ ఉన్నప్పటికీ..సీఎం వస్తే స్వాగతం పలికేందుకు రాకపోవడం ఏంటని కొందరు గుసగుసలు పెట్టుకున్నారట. అక్కడికి వచ్చిన మంత్రులు కూడా ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు రాకపోవడంపై ఆరా తీసినట్లు టాక్. ఇలా ఎమ్మెల్యేలు సీఎం పర్యటనలో కనిపించకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయని చర్చించుకుంటున్నారు కాంగ్రెస్ నేతలు.సీఎంతో పడక దొంతి మాధవరెడ్డి కార్యక్రమంలో కనిపించకపోవడం సరే. కొండా సురేఖ అంటే గిట్టక రేవూరి ప్రకాశ్‌రెడ్డి గ్యాప్ మెయింటెయిన్ చేస్తున్నారనే విషయం అయితే మరోసారి స్పష్టం అయింది. ఇక జంగారాఘవరెడ్డి, నాయినిరెడ్డి రాజేందర్‌రెడ్డి మధ్య పంచాయితీ అందరికీ తెలిసిందే.అయితే సీఎంతో కూడా కొంత గ్యాప్ ఉండటం వల్లే నాయిని రాజేందర్‌రెడ్డి స్వాగతం పలికేందుకు రాలేదన్న టాక్ ఓరుగల్లు కాంగ్రెస్ వర్గాల్లో వినిపిస్తోంది. మామూలుగానే కాంగ్రెస్ నేతలంటేనే ఎవరికి వారే యమునా తీరే అన్న టాక్ ఉంటుంది. అది మరోసారి ప్రూవ్ అయిందంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు. ఇప్పటికే ఎమ్మెల్యేల వర్గ విబేధాలతో పార్టీ అధిష్టానం తలలు పట్టుకుంటుంటే..ఇప్పుడు ఏకంగా సీఎంకే స్వాగతం పలికేందుకు కూడా రాకపోవడంపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

# బీసీ కులగణన.. కాంగ్రెస్ వ్యూహం ఏమిటీ

**హైదరాబాద్, నవంబర్ 9 ( వెలుతురు) :**

తెలంగాణలో. బీసీ కులగణన వెనక వ్యూహం అదేనా.. ఈ కార్యక్రమం కాంగ్రెస్ కు మైలేజ్ తీసుకురాబోతోందా.. బీసీ నేతలకు సీఎం రేవంత్ ఇచ్చిన ఆదేశాలు ఏంటి.. కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఫలిస్తుందా లేదా.. అంటే ఔననే సమాధానమే వస్తోం ది. తెలంగాణలో హస్తం పార్టీ బీసీ జపం చేస్తుంది. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని? ఇప్పటినుంచే టార్గెట్ ఫిక్స్ చేసుకొని పనిచేస్తోం ది. తెలంగాణలో 50శాతానికి పైగా బీసీ జనాభా ఉంది. మెజారిటీ వర్గమైన బీసీలను పూర్తిస్థాయిలో తమవైపు తిప్పుకోవాలని? హస్తం పార్టీ వ్యూహ, ప్రతివ్యూహాలకు పదును పెడుతోంది. బీసీ కులగణన పేరుతో? భారీ ఆపరేషన్ స్టార్ట్ చేసింది.. కాంగ్రెస్‌కు బీసీల్లో బలం తక్కువఅనే చర్చ మొదటి నుంచిఉంది.ఉమ్మడి ఏపీలో టీడీపీ వైపు కాస్త మొగ్గుచూపిన బీసీలు.. తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్‌కే ఎక్కువ మద్దతుగా ఉన్నారు. గత పదేళ్లలో రకరకాల సంక్షేమ పథకాలతో.. బీసీ ఓటు బ్యాంకును బీఆర్ఎస్ పదిలంగా ఉంచుకుం ది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ వర్గాన్ని తమ వైపు తిప్పుకునేందుకు.. బీసీ జనగణనను యూజ్ చేసుకోవాలని హస్తం పార్టీ భావిస్తుందనే ప్రచారం జరుగుతోంది.బీసీ జనగణనతో.. రాజకీయంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు లబ్ధి చేకూరనుంది. గత ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ పదేపదే.. ఇదే అంశాన్ని ప్రస్తావించారు. జనాభాలో ఎక్కువ శాతం ఉన్న బీసీలకు? ఆ స్థాయిలో లబ్ధి చేకూరే లా చేస్తామని హామీ ఇచ్చారు. జనాభా లెక్కల ప్రకారం బీసీల రిజర్వేషన్లు పెంచుతామని.. నిధులు కూడా జనాభా ప్రకారం ఆ వర్గాలకు ఖర్చు పెడతామని అన్నారు. అందుకే రాష్ట్రంలో బీసీ కుల గణన చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. నవంబర్ 6నుంచి



కులగణన ప్రారంభం కాబోతోంది. ఇప్పటికే పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేస్తోంది. గతంలో ఏ సర్కార్ చేయని సాయాన్ని.. తమ ప్రభుత్వం చేస్తుందనే అంశాన్ని బీసీల్లోకి బలంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం తీసుకుంది.జనగణన ద్వారా బీసీలకు జరిగే లబ్ధిని.. ప్రతీ గ్రామంలో తెలియజేయాలని.. కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తోంది. గ్రామ కమిటీల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చాలని.. నేతలను పార్టీ పెద్దలు ఆదేశించారు. బీసీల్లో మెజారిటీ జనాలను పార్టీ వైపు తిప్పుకుంటే.. వచ్చే ఎన్నికల్లో అధికారానికి ఢోకా ఉండదని.. హస్తం పార్టీ నేతలు అంచనా వేస్తున్నారని టాక్. దీనికోసం బీసీల్లో ఆయా కులా సంఘాల పెద్ద మనుషులను రంగంలోకి దింపబోతున్నారని సమాచారం. ఆయా కులాల మీటింగ్‌లు పెట్టి.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న బీసీ జనగణన, దాని ద్వారా బీసీలకు జరిగే మేలును వివరిస్తారని తెలుస్తోంది. దీని కోసం కాంగ్రెస్‌లో ఉన్న బీసీ ముఖ్యనేతలంతా? ఈ మధ్యే కీలక సమావేశం కూడా నిర్వహించుకున్నారట. బీసీ కులగణనపై ప్రభుత్వం కూడా త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని చూస్తోంది.మొత్తం బీసీల్లో 60శాతం ఓటు బ్యాంకును.. పార్టీ వైపు మళ్లించగలిగితే.. కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి కొలువు దీరడం ఖాయం అని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారట. తెలంగాణలో బీసీల?లో కీలకమైన యాదవ, గౌడ, ముదిరాజ్, పద్మశాలిలాంటి కులాలను పూర్తి స్థాయిలో కాంగ్రెస్‌కు మద్దతు తెలిపేలా వ్యూహాలు రచిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత.. వివిధ హోదాల్లో బీసీల్లో ఎంతమందికి అవకాశం ఇచ్చామనే అంశాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వివరించబోతుందని తెలుస్తోం ది. బీసీ కులగణన ద్వారా దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని.. నవంబర్ 31 లోగా కులగణన పూర్తి చేసి.. భవిష్యత్ యుద్ధానికి సిద్ధం కావాలని చూస్తోంది. కులగణన ఒక ఎక్స్ రే అని.. మెగా హెల్త్ చెకప్‌కు శ్రీకారం చుట్టామని కాంగ్రెస్ నేతలు పదేపదే చెప్తోంది కూడా ఇందుకేనట.బీసీ కులగణన పూర్తి చేసి.. తెలంగాణ నుంచి సరికొత్త పొలిటికల్ వార్‌కు శ్రీకారం చుట్టాలని కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. బీసీ జపం.. కులగణన.. కాంగ్రెస్‌కు మరోసారి అధికారానికి దారి చూపిస్తుందా.. హస్తం పార్టీ నేతల అంచనాలు నిజం అవుతాయో లేదో చూడాలి మరి.

# మెట్రో పనులు ప్రారంభం

**హైదరాబాద్, నవంబర్ 9 ( వెలుతురు) :**

రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు విస్తరణ పనుల్లో కీలక పురోగతి చోటుచేసుకుంది. భాగ్య నగరం నలుమూలలకు మెట్రో సేవల్ని అందించేలా ప్రణాళికలు రూపొందించగా.. తాజాగా పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటి వరకు హైదరాబాద్ మహా నగరంలో కొన్ని ప్రాంతాలకే మెట్రో పరిమితమైన వేళ.. నూతన ప్రణాళికతో ఐదు నూతన కారిడార్లకు ప్రతిపాదనలు చేశారు. మొత్తంగా రెండో దశ పనులకు రూ. 24,269 కోట్లు అవసరమని అధికారులు అంచనాలు రూపొందించగా.. అందులో 30 శాతం నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వ వాటాగా సమకూర్చాల్సి ఉంటుంది. అంటే.. రూ.7313 కోట్లు. కేంద్రం సైతం ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం అందించనుండగా? కేంద్రం వాటాగా 18 శాతం అంటే రూ. 4,230 కోట్లు ఖర్చు చేయనుంది.ప్రాజెక్టులో మిగతా 52 శాతం నిధులను రుణాలతో పాటు పీపీపీ విధానంలో సమకూర్చుకునేలా ప్రభుత్వం డీపీఆర్ రూపొందించింది. నగర శివారు ప్రాంతాల నుంచి రోజు లక్షల మంది నగరంలోకి ప్రవేశిస్తుంటారు. వారికి ప్రస్తుతం మెట్రో అనుకున్న మేర సేవలు అందిచలేకపోతోంది. ఈ అంశాన్ని ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని.. నగరం నలుమూలలకు మెట్రో విస్తరణ జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధానాలతో ప్రణాళికలు రూపొందించింది.ఇప్పటి వరకు మూడు కారిడార్ల పనులు పూర్తవగా.. నాలుగో కారిడార్ గా నాగోల్ టూ శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో పరుగులు తీయనుంది. 35.8 కి.మీ మేరు చేపట్టనున్న నిర్మాణాలు.. ఆ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ జోరు మరింత పెంచే అవకాశాలున్నాయని అంచనాలున్నా యి. ఐదో కారిడార్ లో భాగంగా.. ఐటీ ప్రాంతాలైన రాయదుర్గ్ నుంచి కోకాపేట్ నియోపొలిస్ వరకు 11.6 కి.మీ మెట్రో నిర్మిం చేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. ఇక..ఆరోకారిడార్లోఆరో కారిడా ర్లో.. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయన్ గుట్ట వరకు 7.5 కి.మీ, ఏడో కారిడార్ మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు (13.4 .మీ), ఎనిమిదో కారిడార్ ఎల్‌బీనగర్ టూ హయత్ నగర్ వరకు 7.1 కి.మీ. మేర నూతన కారిడార్ అందుబాటులోకి రానుంది.

హైదరాబాద్ కు సిటీ చుట్టు పక్కల నుంచి భారీగా రోజు వారీ కార్మికులు, ఉద్యోగాలు వస్తుంటారు. వారు నేరుగా గమ్య స్థానాలకు చేరుకునే వెసులుబాటు లేకపోవడంతో.. ఆటోలు, బస్సులో మెట్రో స్టేషన్ వరకు రావడం అక్కడి నుంచి మెట్రోలో ప్రయాణించాల్సి వచ్చేంది. మెట్రో దిగిన తర్వాత.. మళ్లీ ఆటోలు, బస్సుల్లో గమ్య



స్థానాలకు వెళ్లాల్సిన పరిస్థితి. అందుకే.. నగరంలో అవసరమైన అన్ని మార్గాల్లో నూతన మెట్రోను పరుగులు తీయించాలని భావించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఐదు నూతన కారిడార్ల డీపీఆర్ లను సిద్ధం చేసి.. పరిపాలన అనుమతులు ఇచ్చింది.

కేంద్రానికి ముడిపెట్టిన రేవంత్: హైదరాబాద్ ప్రజలు ఎప్పుడెప్పుడా అని చూస్తున్న మెట్రో రెండో దశ పనులకు ముహూర్తం వచ్చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రెండో దశ పనులకు రేవంత్ సర్కార్ శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ప్రభుత్వం పరిపాలనా అనుమతులు జారీ చేసింది. ఇప్పుడు రెండో దశలో భాగంగా 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణం చేపట్టనుంది. ఇందుకోసం ప్రభుత్వం జీవో 196ని జారీ చేసింది. రెండో విడత మెట్రో రైలు ప్రాజెక్టు వ్యయం రూ.24,269 కోట్లు కాగా.. రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ.7,313 కోట్లను వెచ్చిస్తోంది. ఇప్పటికే నగరంలో కొత్తగా 5 మార్గాల్లో మెట్రో రెండో దశ పనులు చేపట్టనున్నారు.కారిడార్ 4లో నాగోలు-శంషాబాద్ విమానాశ్రయం వరకు 36.8 కిలోమీటర్లు, కారిడార్ 5లో రాయదుర్గ-కోకాపేట వరకు 11.6 కిలోమీటర్లు, కారిడార్ 6లో ఎంజీబీఎస్ నుంచి చాంద్రయాణగుట్ట వరకు 7.5 కిలోమీటర్లు, కారిడార్ 7లో మియాపూర్ నుంచి పటాన్ చెరువు వరకు 13.4కిలోమీటర్లు, కారిడార్ 8లో ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు 7.1 కిలోమీటర్లు నిర్మించనున్నారు. మొత్తంగా రెండో దశలో 116.4 కిలోమీటర్లు ఈ రైలు మార్గాన్ని నిర్మించేందుకు ప్రతిపాదించారు. మొదటగా పార్ట్ ఏ కింద 76.4 కిలోమీటర్ల మార్గానికి పరిపాలన అనుమతులు మంజూరైనట్లు, పార్ట్ బిలో నిర్మించనున్న శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు 40 కిలోమీటర్ల మార్గానికి సర్వే జరుగుతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇక హైదరాబాద్‌లో మెట్రో ఏర్పాటైనప్పటి నుంచి రోజుకు 5 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ రెండో దశ కూడా అందుబాటులోకి వస్తే మరో 8 లక్షల మంది ప్రయాణించే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.మెట్రో మొదటి దశ పూర్తయి చాలా కాలం కాగా.. ఇప్పటివరకూ రెండో దశ అడుగు ముందుకు పడలేదు. హైదరాబాద్ నగరంలో చాలా పరిమిత ప్రాంతాలవరకే మెట్రో విస్తరించిఉంది. దీంతో ట్రాఫిక్ కొంత వరకు మాత్రమే తగ్గింది. ప్రజావసరాలను తీర్చేందుకు పూర్తిస్థాయిలో ఉపయోగపడలేదు. అందుకే.. రేవంత్ సర్కార్ రెండో విడతకు శ్రీకారం చుట్టింది. దీంతో శివారు ప్రాంతాలకూ మెట్రో విస్తరించ నుంది. దీంతో మహానగరానికి మరింత గుర్తింపువచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే.. రెండో విడత కోసం తెలంగాణ ప్రభుత్వం 30 శాతం నిధులు సమకూరుస్తోంది. 18 శాతం నిధులను కేంద్రం ఇస్తోంది. మిగిలిన నిధులను రుణాలు, పీపీపీ పద్ధతిలో సేకరించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. రెండో దశ మీద ఎంతో కాలంగా ఆశలు పెట్టుకున్నప్పటికీ పరిపాలన అనుమతులు రాలేదు. కానీ.. తాజాగా ప్రభుత్వం అన్ని అనుమతులు జారీ చేసింది. ఎలాగూ కేంద్రం కూడా సహకరిస్తుండడంతో రెండో దశ పనులు వెంటనే ప్రారంభం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి కేంద్రంతోనూ సఖ్యతగానే ఉంటుండడంతో.. కేంద్రం కూడా సహకరించేందుకు ముందుకు వస్తున్నది. మొత్తంగా రెండో దశ మెట్రో కూడా పనులు పూర్తయితే ఇటు ప్రయాణికులకు మరింత ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. అటు విశ్వనగరం ఖ్యాతి కూడా మరింత పెరగనుంది

## సమగ్ర సర్వేలో సిబ్బందికి చెదు అనుభవాలు

### ఎన్యూమరేటర్లపైకి కుక్కలు వదిలిన యజమాని



**హైదరాబాద్, నవంబర్ 9 ( వెలుతురు):**

కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా ఇంటింటికి వెళ్తున్న సిబ్బందిలో కొందరికి చెదు అనుభవాలు ఎదురవుతున్నాయి. కొందరు ఎన్యూమరేటర్లను ఇండ్లలోకి రాకుండా పలువురు దుర్భాషలా డుతున్నారు. ఐడీ కార్డులు లాక్కొని ఫొటోలు తీసుకుంటున్నారని వాపోతున్నారు. పలు ప్రాంతాల్లో సెక్యూరిటీ సిబ్బంది లోపలికి అనుమతించడం లేదంటున్నారు. ఇక హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఓ ఇంట్లో సర్వేకి వెళ్లిన మహిళా ఎన్యూమరేటర్లపై కుక్కలను వదిలారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అపురూప, రమ్యశ్రీ.. అరోరా కాలనీలో కుటుంబ వివరాలు నమోదుచేయడానికి ఓ ఇంట్లోకి వెళ్లారు. అయితే వారిని దుర్భాషలాడిన ఇంటి యజమాని, వారిపైకి కుక్కలను వదిలాడు. దీంతో భయాందోళనకు గురైనవారు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీనిపై విచారణ జరిపి సదరు యజమానిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

ఇక్కడ మీకేం పని..?

## తెలంగాణ అధికారులను నిలదీసిన ఏపీ అధికారులు




**నల్లగొండ,నవంబర్ 9 ( వెలుతురు):**

నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద రీడింగ్ విషయంలో ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య వివాదం చెలరేగింది. శనివారం ఉదయం సాగర్ కుడి కాలువ వాటర్ లెవల్స్ తీసుకోవడానికి తెలంగాణ అధికారులు వెళ్లారు. దీంతో ఆంధ్ర అధికారులు వారిని అడ్డుకుని.. ఇక్కడ మీకేం పని అంటూ నిలదీశారు. నీటి విడుదలకు సంబంధించిన లెక్కలు చేప్పేది లేదని, రీడింగ్ తీయొద్దంటూ అడ్డుకున్నారు. మీరు ఎవరికైనా చెప్పుకోండని బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో విషయాన్ని తెలంగాణ ఇరిగేషన్ అధికారులకు, కేఆర్ఎంబీ సమాచార గ్రూపులతో పాటు అధికారులకు నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణ ఇరిగేషన్ సిబ్బంది సమాచారం అందించారు. దీంతో ఇరు రాష్ట్రాల అధికారులను కేఆర్ఎంబీ అధికారులు సర్ధిచెప్పారు. గతేడాది నవంబర్‌లో నాగార్జున సాగర్ డ్యామ్‌పై తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడిన విషయం తెలిసిందే. ఇరు రాష్ట్రాల మధ్య జలవివాదం తలెత్తడంతో ఏపీ, తెలంగాణ పోలీసులు డ్యామ్‌పై పెద్దఎత్తున మోహరించారు. డ్యాప్‌పై కంచెలు వేసి ఇరువైపులా భారీగా బలగాలను దించడంతో యుద్ధవాతావరణం నెలకొన్నది. సరిగ్గా ఏడాది తర్వాత మళ్లీ నవంబర్‌లోనే ఇరు రాష్ట్రాల మధ్య వివాదం చెలరేగడం విశేషం.

## ఆడవారిలాగా ఎడ్చేవారికి ఎవరూ నమ్మరు

### కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలకృష్ణ వివాదాస్పద వ్యాఖ్యలు



**బెంగళూరు, నవంబర్ 9 ( వెలుతురు) :**

ఆడవారిలాగా ఏడ్చేవారిని ఎవరు నమ్ముతారని జేడీఎస్ నేత దేవెగౌడ కుటుంబీకులపై కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలకృష్ణ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నపట్టణ నియోజకవర్గం చక్కెర గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఏడ్చేవారిని ఎవరైనా నమ్ముతారా..? అన్నారు. ఆడవారిలాగా ఏడుస్తారని, ఏడ్చేవారిని లీడర్‌లు అంటారా..? అన్నారు. అభ్యర్థి సీపీ యోగేశ్వర్‌కు సినిమాలలో కళ్లకు ఏదో పెట్టుకుని ఏడుస్తారు కదా... అలా నీవు ప్రయత్నించు అని సూచించానని అందుకు యోగేశ్వర్ తనకు అటువంటి ఏడుపులు రావని చెప్పారన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ వారు ఏడ్చారని ప్రస్తుతం అభ్యర్థి నిఖిల్ అదే వరుసలో ముందుకు పోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేశామని, మేం పురుషులను నమ్ముకోలేదని నోరు జారారు. మేం తల్లులను, ఆడబిడ్డలను నమ్ముకున్నామన్నారు. అంతలోనే సర్దుకుని పురుషులంటే మాకెటువంటి ద్వేషం లేదని, మీరు అసంతృప్తికి లోను కారాదని, మీరు ఓట్లు వేయకపోతే మాకు కష్టమే అన్నారు. అయితే మాకు ఆడబిడ్డల ఆశీర్వాదం ఎక్కువని సర్దిచెప్పారు. ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలపై జేడీఎస్ నేత దేవెగౌడ తీవ్రంగా స్పందించారు. కొత్వాల్ శిష్యులకు ఎప్పుడైనా కన్నీరు వస్తుందా..? అంటూ మండిపడ్డారు. డీసీఎం డీకే శివకుమార్‌ను ఉద్దేశించి దేవెగౌడ వ్యాఖ్యానించారు. ఇదే విషయమై గురువారం చన్నపట్టణ ప్రచారసభలో సీఎం సిద్దరామయ్య మాట్లాడుతూ దేవెగౌడ మనవడు నిఖిల్‌కు ఏడ్చేది నేర్పించారని, అందుకే ప్రతిసభలోనూ నిఖిల్ ఏడుస్తుంటారని అన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com